# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము , మార్చి 24, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --1

శక సంవత్సరము - 1925, చైత్రం - 3

**MONDAY, THE 24th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- V No. - 1**

3 - Chaitra , 1925 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**సోమవారము, మార్చి 24, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
3. సభా కార్యక్రమము

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. ప్రకటన

శాసన సభ్యుడు శ్రీ ఆర్. సాయినాథ్ గౌడ్ అరెస్టు మరియు విడుదల గురించి

6. సభా కార్యక్రమము

7. ప్రభుత్వ బిల్లు

2003, కాంట్రాక్ట్ శ్రామికుల (క్రమబద్ధము మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

8. సభా కార్యక్రమము

9. 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

డిమాండ్లపై చర్చ

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXX (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXXVIII (38) | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXVIII (28) | – | పశుసంవర్ధన, మత్స్యాగారములు |

------------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): మేడమ్ స్పీకర్, హైదరాబాద్ సిటీకి మంచినీళ్లు లేవు. చాల ఇబ్బంది పడుతున్నారు. మూడు రోజులకు ఒకసారి ఇచ్చే నీళ్లు కూడ ఇప్పుడు ఇవ్వడం లేదు. కృష్ణా వాటర్‌ను తీసుకొని వస్తామంటున్నారు. దాని గురించి ఎటువంటి ప్రోగ్రెస్ లేదు. మంచి నీటి సమస్య చాల తీవ్రంగా ఉంది. దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం ...

(కాంగ్రెస్, సిపిఎం మరియు బిజెపి సభ్యులు లేచి నిలబడి ఉన్నారు )

శ్రీ ఎ .ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్): రాష్ట్రం మొత్తం కరవుతో అల్లాడుతున్నది మేడమ్ .రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): ఆకలి చావులు మేడమ్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : హైదరాబాద్ సిటీలో మంచినీటి సమస్య చాల తీవ్రంగా ఉంది. అక్కంపల్లి రిజర్వాయర్ నుండి నీటిని హైదరాబాద్‌కు తీసుకొని రావడానికి నల్గొండ జిల్లా వాళ్లు ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తున్నారు. కాబట్టి దానికి సంబంధించిన జి.ఓ.ను సవరించవలసిన అవసరం ఉంది. కాబట్టి దాని విషయంలో చర్చ చేయాలి. మనం ఏమో పనులు చేసుకొంటూ పోతున్నాం . కాని అక్కడ జిల్లా వాళ్లు ఇబ్బందులు పెడుతున్నారు. ఏ విధంగా అయినా సరే హైదరాబాద్‌కు మంచినీరు కావాలి. ఆల్టర్‌నేటివ్ డే లో ఇచ్చే నీరు కూడ సక్రమంగా సరఫరా చేయకపోవడం వల్ల నీరు సరిపోవడం లేదు.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇంకా అలాగే తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు )

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి : ఒక్క హైదరాబాద్‌కే కావాలా, రాష్ట్రమంతటా మంచి నీళ్లు వద్దా ?

శ్రీ నోముల నర్సింహయ్య : సుంకిశాల నుండి తీసుకొంటే 365 రోజులూ నీళ్లు వస్తాయి.

MADAM SPEAKER : Let me read out the Adjournment Motions first. Today, I have received the following Adjournment Motions.

1. First Adjournment Motion was given notice of by Dr. Y.S. Rakasekhar Reddy and others regarding " Payment of Ex-gratia of Rs.1.00 lakh to the families of the farmers who committed suicides on the pattern of Karnataka and also manhandling of Legislators and Press media by the marshals and police on 22-3-2003."

2. Second Adjournment Motion was given notice of by Sri N. Indrasena Reddy and others regarding " Scarcity of Drinking Water in twin cities and proposal of bringing water from Krishna River."

3. Third Adjournment Motion was given notice of by Sri Asaduddin Owaisi and others regarding " Ex-gratia of Rs.1.00 lakh to the farmers who are committing suicides should be given on par with the Karnataka State."

4. Fourth Adjournment Motion was given notice of by Sri Nomula Narasimhaiah and others regarding " Payment of Ex-gratia to the 70% of farmers who committed suicides during the year 2002-2003 and the treatment towards the public representatives who raised the issue."

All the Adjournment Motions have been Disallowed.

(కాంగ్రెస్, బిజెపి, సిపిఎం పార్టీల సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : హైదరాబాద్ సిటీకి చాల వాటర్ ప్రాబ్లమ్ అవుతున్నది. ఆల్టర్‌నేటివ్ డేస్ కూడ ఇవ్వడం లేదు చాల ప్రాంతాల్లో . కృష్ణా వాటర్ తీసుకొని రావడానికి పైప్‌లైన్స్ వేస్తున్నారు. కాని అక్కడ జిల్లా వారు ఇబ్బంది పెడుతున్నారు. జి.ఓను సవరించవలసిన అవసరం ఉంది. జిఓలో చాల అవకతవకలు ఉన్నాయి. దానిని గవర్నమెంట్ సరిచేయాలి.

Madam Speaker : Please resume your seats. దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్ ఇంతకంటె ముఖ్యమైనది ఇంకా ఏమి ఉంటుంది? రైతులు ఆకలి చావులతో చనిపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొత్తం స్టేట్ వెల్ఫేర్ గురించి ప్రభుత్వం పట్టించుకోవాలి. కాబట్టి మీరు ఒకసారి గవర్నమెంట్‌కు ఒకసారి చెప్పండి. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఎంత అవుతుంది మేడమ్, వంద మంది కూడ లేరు, కోటి రూపాయాలు అవుతుంది.

మేడమ్ స్పీకర్ : కూర్చోండి. రెగ్యులర్ ఎజెండాకు వెళ్లదాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : హైదరాబాద్ సిటీకి మంచి నీళ్లు లేవు.

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . Please resume your seats.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : రోజూ కూర్చుంటునే ఉన్నాం .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు): బలవంతంగా వసూలు చేయమని చెప్పారు, కాని గ్రామాల్లో వసూలు చేస్తూనే ఉన్నారు....

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): డబ్బులు కోసం చనిపోతున్నారని మీరు మాట్లాడుతున్నారు.

( శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, రైతులు ఆత్మహత్యలు చేసుకొంటుంటే ఎంత ఎగతాళిగా మాట్లాడుతున్నారో చూడండి అధ్యక్షా .

శ్రీ ఆర్. శ్రీనివాస్ (మిర్యాలగుడ): రైతుల పరిస్థితి ఆందోళనగా ఉంది ...

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ రిజ్యూమ్ యువర్ సీట్స్

(కాంగ్రెస్ బిజెపి, సిపిఎం పార్టీలకు చెందిన సభ్యులు ఇంకా అలాగే నిలుచుని ఉన్నారు )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : కృష్ణా వాటర్ తీసుకొని వచ్చేందుకు పైప్‌లైన్స్ వేస్తున్నారు. కాని నల్గొండ జిల్లా వాళ్లు ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తున్నారు.

(ఈ దశలో శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి మరియు శ్రీ నోముల నర్సింహయ్యలు పరస్పరం వాదించుకోసాగారు)

సిపిఎం వాళ్లు ఆ రోజు ఒక మాట మాట్లాడారు, ఈ రోజు మరో మాట మాట్లాడుతున్నారు. హైదరాబాద్ సిటీని మోసం చేస్తున్నారు. దాని గురించి డిస్కస్ చేయాలి. హైదరాబాద్ సిటీకి నీళ్లు రాకుండా సిపిఎం వాళ్లు అడ్డుపడుతున్నారు.

శ్రీ కె. వెంకటరెడ్డి ( నల్గొండ): నల్గొండ జిల్లా వాళ్లు ఫ్లోరైడ్ నీళ్లు తాగుతున్నారు. నువ్వు నల్గొండ జిల్లాకు రా అప్పుడు చెపుతాం .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఒక జాతీయ పార్టీకి చెందిన ఫ్లోర్ లీడర్‌కు హైదరాబాద్ సిటీ తప్ప, రాష్ట్రంలోని రైతుల బాధల గురించి పట్టదా? ఈ రోజున సహకారపు ఋణాలను బలవంతంగా వసూలు చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి నిరంతర అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య : అన్యాయంగా ఉంది మేడమ్, మీరు గవర్నమెంట్‌ను డైరక్ట్ చేయండి.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, సిపిఎం వాళ్లు ఇనాగరేషన్ అప్పుడు చెప్పింది ఒకటి, ఇప్పుడు చెపుతున్నది ఇంకొకటి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి : హైదరాబాద్ సిటీ తప్ప రాష్ట్రంలోని రైతుల సమస్యల గురించి నీకు (శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డినుద్దేశించి ) అవసరం లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : సిటీకి నీళ్లు అవసరం లేదని మీరు చెప్పండి. మేము మీ సంగతి మాట్లాడటం లేదు. మా సంగతి మీరు ఎందుకు మాట్లాడుతున్నారు?

(సభలో ప్రతిపక్ష సభ్యులు చాలసేపు మౌనంగా నిలబడి ఉన్నారు )

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి : ప్రభుత్వానికి హౌజ్‌ను నడుపుకోవాలని లేదా? నిన్న సస్పెండ్ చేశారు. ఏ కారణం చేత సస్పెండ్ చేశారు?

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోఆపరేట్ . రెగ్యులర్ ఏజెండా ఉంది. దానిని టేకప్ చేద్దాం .

Sri Nomula Narsimhaiah : We are ready to cooperate with the Chair. But you direct the Government.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): అధ్యక్షా, ఇంకా మనకు మూడు, నాలుగు రోజులే ఉంది. ఇంకా చాల డిమాండ్స్ మీద మనం చర్చించవలసిన అవసరం ఉంది. అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. అందులో మాట్లాడటానికి అవకాశం ఉంది. దయచేసి మా హక్కులు కాపాడండి.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం. రైతుల హక్కులు కాపాడండి అని కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అన్నారు )

Madam Speaker : Let us go to the regular agenda. ఇప్పటికే 15 నిమిషాలు అయిపోయింది.

(ఈ దశలో శ్రీ జి. జయపాల్‌యాదవ్, శ్రీ టి. వెంకట్వేశర్లు క్వశ్చన్ అవర్ కావాలంటూ, ప్రశ్నాపత్రాలను చూపించారు )

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇదే ఇష్యూను అనేక సందర్భాల్లో మాట్లాడటం జరిగింది. ఎంచేతంటే ఇంతకు ముందు కూడ చాల క్షుణ్ణంగా డ్రాట్ మీద డిస్‌కస్ చేశాం . ఫార్మర్స్ ప్రాబ్లమ్స్ గురించి డిస్‌కస్ చేయడం జరిగింది. అనేక సందర్భాల్లో చర్చించడం జరిగింది. అంతేకాకుండా ఇప్పుడు అగ్రికల్చర్ అండ్ అల్లాయిడ్ డిమాండ్స్ మీద డిస్‌కషన్ జరుగుతున్నది. దాని మీద డిస్‌కస్ చేసే అవకాశం ఉంటుంది....

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గ్రామాల్లో బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నారు. కరవు మీద మాట్లాడినపుడు బలవంతపు వసూళ్లు ఉండవని చెప్పారు. కాని ఈనాడు చెంబు,తపాలాలు బయటపడేస్తున్నారు. తలుపులు విరగొడుతున్నారు. ..

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, అగ్రికల్చర్ అండ్ అల్లాయిడ్ సబ్జెక్ట్స్ డిమాండ్స్ మీద డిస్‌కస్ చేస్తున్నాం . కాబట్టి ఆ సందర్భంగా ప్రభుత్వం కూడ సరైన రిప్లయ్‌తో ముందుకు రావడానికి అవకాశం ఉంది. ఒకవేళ లేదూ అనుకొంటే, వారిని సెపరేట్ నోటీసు ఇవ్వమనండి లేదా వేరే ఫార్మ్‌లో రమ్మనమండి the Government will answer.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అలాగే హైదరాబాద్ సిటీకి వాటర్ సప్లయ్ గురించి కూడ చెప్పండి.

మేడమ్ స్పీకర్ : మీరు కూడ సెపరేట్ నోటీసు ఇవ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు : హైదరాబాద్ సిటీకి సంబంధించి,........They have given adjourment motions and they have been rejected. If they come in a different form, then the Government is ready to answer.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్. సహకరించండి. 20 నిమిషాలు అయిపోయింది. లెటజ్ గో టు ది రెగ్యులర్ అజెండా . ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ నోముల నర్సింహయ్య : గవర్నమెంట్ సరిగ్గా రెస్పాన్స్ కావడం లేదు. We are ready to cooperate with the Chair.

(కాంగ్రెస్ సభ్యుల నుండి నిరంతర అంతరాయం )

ఉ. 8.50

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః మాకు సమాధానం కావాలి. ఊరికే కూర్చోమంటే ఎట్లా కూర్చుంటాము?

శ్రీ ఎన్. శివప్రసాద్ః సమాధానం కావాలంటే వేరే రూపంలో రండి.

శ్రీ టి. సన్యాసి అప్పల నాయుడు(గజపతినగరం)ః ఫార్మర్స్ సంగతి తేల్చండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః రైతుల విషయంలో మాట్లాడుతుంటే సస్పెండ్ చెయ్యడం భారత దేశ చరిత్రలోనే లేదు. ప్రపంచ చరిత్రలోనే లేదు.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్. దయచేసి కూర్చోండి.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః రైతులు కష్టపడుతున్నారు. వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః వన్ సబ్మిషన్. ఇంతకు ముందు ఒవైసీ గారు చెప్పారు. ఇప్పటికే 20 నిమిషాలయింది.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. ఎందుకది? నోటీస్ ఇవ్వండి. మరొక ఫార్మ్‌లో రండి. డిస్కషన్‌కు ఎలవ్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్యః 10 నిమిషాలు సభను అడ్జర్న్ చెయ్యండి. టైం వృధా ఎందుకు?

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌ను ముగించుకుందాము. ఇప్పటికే 20 నిమిషాలయింది.

శ్రీ నోముల నర్సింహయ్యః ఏదో ఒక కాంక్రీట ఒపినియన్‌కు వస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః వేరే రూపంలో రండి. ఇస్తాను.

శ్రీనోముల నర్సింహయ్యః తమరు ఇంతకు ముందు కూడా ఎలవ్ చేశారు.

మేడమ్ స్పీకర్ః చేస్తాను. నోటీస్ ఇవ్వండి. ఎట్లా అడ్జస్ట్ చెయ్యాలోచూసి చేస్తాను. మరొక ఫార్మ్‌లో రండి. తప్పకుండా ఎలవ్ చేస్తాను. డిస్కస్ చెయ్యవచ్చు. కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ ఎన్. వరద రాజులు రెడ్డిః సస్పెండ్ చేసి, కోఆపరేట్ చెయ్యమంటే ఎట్లా?

శ్రీ టి. జీవన్ రెడ్డిః మనం ఎం.ఎల్.ఎల పదవి పోతే, వ్యవసాయమే చేసుకోవాలి. రైతుల గురించి ఆలోచించండి.

( తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ కాగిత వెంకట్రావు, శ్రీ గద్దె బాబూరావుల నుండి అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావుః ఎప్పుడూ ఇదే జరుగుతోంది. రూలింగ్ ఇచ్చారు. దానిని కూడా అధిగమిస్తే ఎట్లా అధ్యక్షా?

శ్రీ ఎన్. శివప్రసాద్ః వారికి క్వశ్చన్ అవర్ అవసరం లేదు.

SRI ASADUDDIN OWAISI: Madam, kindly adjourn the House for ten minutes and find out the opinion of all political leaders.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః రైతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తేనే కూర్చుంటాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః అందాకా, ఎజెండాను వాయిదా వెయ్యమంటున్నాము.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి)ః అరగంట అవుతోంది. రోజూ ఇదే పద్ధతా?

డా. జి. కుతూహలమ్మః ఏం చెయ్యాలో స్పీకర్‌గారికి చెప్పండి.

శ్రీకాగిత వెంకట్రావుః ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉన్నాయి.

శ్రీ టి. వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్)ః ఈ పాటికి మూడు క్వశ్చన్స్ అయిపోయేవి. వారికి క్వశ్చన్ అవర్ విషయం పట్టదు.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి)ః రైతులు చనిపోతున్నారు. రోజూ పోస్ట్‌మార్టమ్స్ జరుగుతున్నాయి.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి)ః రోజూ క్వశ్చన్ అవర్ రాకుండా చేస్తున్నారు. రోజూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తూ క్వశ్చన్ అవర్ కాకుండా చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ మానేస్తే బాగుంటుందేమో?

శ్రీ గద్దె బాబూరావుః ప్రతి రోజూ ఇదే పనా?

డా. జి. కుతూహలమ్మః రైతుల కోసమే అడుగుతున్నాము.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రూలింగ్ పార్టీ నుండి ముందు క్వశ్చన్ వస్తే, వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తున్నారు. మీరు గమనించారో లేదో కానీ కాంగ్రెస్ వారి క్వశ్చన్ ఉంటే ఈ ప్రస్తావన ఉండడం లేదు. ఇంటెన్షనల్‌గా చేస్తున్నారు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో ఎప్పుడూ జరగలేదు. క్వశ్చన్ అవర్ జరుపుకోవాల్సిన అవసరం ఉంది. రోజూ క్వశ్చన్ అవర్‌కు బ్రేక్ జరుగుతోంది. ఒక రోజంటే అర్థం ఉంది. ప్రజల సమస్యలు మాట్లాడే అవసరం లేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి '' ఆహా, ఆహా'' అంటూ కేకలు)

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః గతంలోకూడా అనేక సార్లు వ్యవసాయ డిమాండ్ మీద చర్చ జరిగినప్పుడు ఈ అంశం ప్రస్తావించారు. మీరు చర్చకు అనుమతించారు. చాలా సేపు చర్చ జరిగింది. కర్నాటక రాష్ట్రంలో అనేక రాష్ట్రాలలో ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. ఒక సమయంలో కర్నాటక ముఖ్యమంత్రి కృష్ణగారు కూడా చెప్పారు. I honestly confess that I do not know as how to prevent suicides. This is a complex socio phenomenon అని అన్నారు.

మేడమ్ స్పీకర్ః డిస్కషన్‌కు ఎలవ్ చెయ్యను. కూర్చోండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ చేశాను. మరొక ఫార్మ్‌లో వస్తే ఎలవ్ చేస్తాను.
ఉ.9.00

Please cooperate with the chair. Please resume your seats.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- ఎక్స్‌గ్రేషియా రైతులకు ఇస్తామని ఒక్క మాట చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ :- నోటీసు ఇవ్వండి. తప్పకుండా ఎలవ్ చేస్తాను. అప్పుడు వారు చెప్పాల్సింది వారు చెబుతారు. మీరింకో ఫాంలో రండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- ఈ రోజు కూడా సస్పెండ్ చేయండి. సస్పెండ్ చేసి నడిపించుకుంటున్నారు. బైట వేశారు మమ్మల్ని. రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడితే మమ్మల్ని అలా చేయడం న్యాయమా?

శ్రీ కాగిత వెంకట్రావు :- ఎజెండా చాలా ఉంది అధ్యక్షా. మాకు అవకాశం లేకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ :- హౌస్ ఆర్డరులో ఉండాలి కదా?

శ్రీ గద్దె బాబూరావు :- రోజూ అదే పని వాళ్లకి.

డా. పి. శంకరరావు (షాద్‌నగర్):- ముఖ్యమంత్రి గారికి చెప్పండి రైతులను ఆదుకోమని. రెతులను ఆదుకోవాలని గాని, వారి సంక్షేమం గానీ మీకక్కర లేదు.

మేడమ్ స్పీకర్ :- నేను ఎవరికీ మైకు ఇవ్వలేదు.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట):- క్వశ్చన్సు రాక రాక వచ్చాయి మాకు. అర గంట అయింది ఇప్పటికి.

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. Please cooperate with the chair.

డా.(శ్రీమతి) ఎస్. అరుణ (గుంటూరు-2):- చాలా ప్రాబ్లెమ్సు మాకు కూడా ఉన్నాయి మేడమ్. మేము కూడా చెప్పుకోవాలి. మేము ఇలా ఎంత సేపు ఓపిక పట్టాలి? They have taken ample time. They are wasting the time of the people like water. Madam Speaker, please proceed with the regular agenda.

( ' ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.' ' రైతుల హత్య లన్నీ సర్కారీ హత్యలే'' అనే నినాదాలు రాసిన ప్లకార్డులను కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు ప్రదర్శించారు. )

డా.(శ్రీమతి) ఎస్. అరుణ :- మా బాధలు మేము చెప్పుకోవాలి. We need question hour, madam.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు (కడియం):- మినిస్టరుగా ఉన్నపుడు ఈ సమస్యలు గుర్తుకు రాలేదా?

(At this juncture, the Hon'ble Members belonging to treasury benches shouted slogans " We want question hour " )

( In reaction, the Hon'ble Members belonging to the congress party displayed placards and demanded payment of exgratia to the family members of farmers who had committed suicide. )

(The Hon'ble Members belonging to B.J.P. shouted slogans " We want water ")

ఉ 9 . 10

శ్రీ జి అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం): క్వశ్చన్ అవర్ తీసుకోండి మేడమ్,

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

( తెలుగుదేశం గౌరవ శాసనసభ్యురాలు డా ఎస్ అరుణ తదితర కొంతమంది మహిళా సభ్యులనుండి ''వియ్ వాంట్ క్వశ్చన్ అవర్'' అని నినాదాలు )

శ్రీ వనమా వెంకటేశ్వర రావు (కొత్తగూడెం): మంత్రి పదవి ఉన్నపుడు సమస్యలు గుర్తుకు రాలేదా ?

శ్రీ టి వెంకటేశ్వర్లు : క్వశ్చన్ అవర్ తీసుకోండి అధ్యక్షా .

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : శనక్కాయల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అధ్యక్షా .

శ్రీ కె . వెంకట రెడ్డి : ఆత్మహత్యలు చేసుకున్న రైతుకుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి .

( ''రైతు వ్యతిరేక ప్రభుత్వం డౌన్, డౌన్'' అని కాంగ్రెస్‌సభ్యులనుండి నినాదాలు )

శ్రీ కాగిత వెంకట రావు : అధ్యక్షా, క్వశ్చన్ అవర్ తీసుకోండి .

శ్రీ టి వెంకటేశ్వర్లు : వీరికి గిరిజనుల మీద ఏమాత్రం ప్రేమ లేదు . గిరిజనులకు సంబంధించి కశ్చన్ మీద మాట్లాడడానికి అవకాశం వస్తే ఈ రకంగా చేయడం అన్యాయం అధ్యక్షా .

శ్రీ గద్దె బాబూ రావు : తెలిసి నిలబడుతున్నారా, తెలియక నిలబడుతున్నారా ?

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . ప్లీజ్, కోపరేట్ చేయండి . ఇంకా 10 నిముషాలు క్వశ్చన్ అవర్‌కు మిగిలింది . కూర్చోండి .

SRI Y. RAMAKRISHNUDU: I want to appeal all the Members who are on their legs to please allow the proceedings of the House to go on. It is my earnest request. అధ్యక్షా, ఇప్పటికి 50 నిముషాలు ఐపోయింది . మనం ఇక్కడ ఎందుకు కూర్చుంటున్నాము అనేది కొద్దిగా ఆలోచించాల్సిన బాధ్యత, బాధ్యత కలిగిన శాసనసభ్యులుగా మన ముందు ఉంది . మీరు నోటీసు ఇవ్వడానికి హక్కు ఉంది . ఇంతకుముందు చాలాసార్లు ఈ సబ్జక్టు మీద డిస్కస్ చేశాము . మీరు నోటీసు ఇచ్చారు . స్పీకర్‌గారికి హక్కు ఉంది . రిజెక్ట్ చేశారు . గవర్నమెంట్ చాలా క్యాటగరికల్‌గా చెప్పింది . మీరు వేరే ఫాంలో వస్తే మాకు సమాధానం చెప్పడానికి అభ్యంతరం లేదు . అదీకాక అగ్రికల్చర్ మిగతా సబ్జక్టుల మీద డిస్కషన్ అవుతున్నది . ఆ డిబేట్ మీద కన్సర్న్ మినిస్టరు సమాధానం చెబుతారు . మనకు అవకాశం ఉంది కాబట్టి మనం ఆలోచించి సత్ప్రవర్తనతో వెళ్లాలి తప్ప మీకు రూల్స్‌తో పనిలేదు, ప్రొసీజర్‌తో పనిలేదు స్పీకర్‌గారితో పనిలేదు . గవర్నమెంట్‌తో పనిలేదు . గవర్నమెంట్ ఇచ్చే సమాధానంతో పనిలేదు . మాకు రూల్ 300 తోనే సంబంధం . ఏదో రకంగా సస్పెండ్ చేసుకుని బయటకు వెళితే బాగుంటుంది అనే ఆలోచన సభ్యులు చేయడం మంచిదా ? You are sent by people to debate on the Floor of the House.
ఉ.9.20

మిమ్మల్ని ఎందుకు పంపించారు ప్రజలు ఇక్కడకి ? మమ్మల్ని ప్రజలు ఎందుకు పంపించారో మిమ్మల్ని కూడా అందుకే పంపించారు. ఇక్కడ ప్రజా సమస్యలను డిబేట్ చేయడానికి పంపించారు. అంతే కాని, ఇక్కడ గొడవలు చేయడానికి కాని, సస్పెండ్ అవడానికి కాని వారు పంపించలేదు. మీరు ఏ ఇష్యూనైనా రెయిజ్ చేయండి, we are ready to answer. మీరు ఈ రకంగా ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం మంచిది కాదు. మన ప్రవర్తన ఇక్కడ సంస్కారంగా వుండాలి, మనం సంస్కారంగా ఇక్కడ బిహేవ్ చేయాలి. ఆ విధంగానే ప్రభుత్వం అన్నిటికీ సమాధానం చెబుతుంది.

రైతులను అడ్డు పెట్టుకుని రాజకీయం చేయాలనుకోవడం మంచిది కాదు. You have to abide by the rules. మనం ఒక బుక్ పెట్టుకున్నాము, మనం కొన్ని రూల్స్ పెట్టుకున్నాము, మనకు ప్రొసీడింగ్స్ వున్నాయి. ఆ ప్రకారంగా

వెళుతున్నాము. మీరు ఏ సబ్జక్ట్‌పై కావాలంటే ఆ సబ్జక్ట్‌పై డిస్కస్ చేద్దాము, we are prepared to answer, but time has to be allowed by the Speaker. స్పీకర్ గారు చెప్పినట్లుగా we are ready to answer. మనం హౌజ్‌ని స్టాల్ చేయడమే ప్రధానమైన ఉద్దేశ్యంగా, ఇళ్ల దగ్గర ఆలోచించుకుని వస్తే, It is the property of the House. It is not your own property.

ఆ విధంగా బాధ్యత కలిగిన శాసన సభ్యులుగా ప్రజలకు మంచి సందేశాలు ఇచ్చే విధంగా మనం బిహేవ్ చేయాలే తప్ప, ఇక్కడ మనలను చూసి వాళ్లు ఇళ్ల దగ్గర బల్లలు విరగగొట్టుకునే విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. This is not allowed by the public. అది మంచి సాంప్రదాయం కూడా కాదని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఈ సభను ఎవరు, దేనికి వాడుకుంటున్నారు అనే విషయం తేటతెల్లంగా అర్థమైంది నిన్ననే.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎం.నర్సింహులు (ఆలేర్): ముఖ్యమంత్రి గారికి ప్రతిపక్షనాయకులు ముందర అపాలజీ చెప్పాల్సిందే. ఆయన ముఖ్యమంత్రి గారి పేషీకి ఎట్లా వెళతారండీ ?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : మేడమ్, మా నాయకుడు మాట్లాడేటపుడు ఆయన ఎందుకు మాట్లాడతారు ?

MADAM SPEAKER: I had not given him any opportunity.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : (శ్రీ ఎం. నర్సింహులు వైపు చూస్తూ, మీరు ముందర మాధవరెడ్డి గారికి క్షమాపణ చెప్పండి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

( శ్రీ ఇ.దయాకర రావు, శ్రీ గద్దె బాబూరావు, శ్రీ కాగిత వెంకట్రావు తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )

శ్రీ ఇ.దయాకర రావు : సభా నాయకుడైన ముఖ్యమంత్రిగారి పేషీకి వెళ్లి ప్రతిపక్షనాయకుడు తన ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించారు కాబట్టి ప్రతిపక్ష నాయకుడు క్షమాపణ చెప్పాల్సిందే. అసలు ముఖ్యమంత్రిగారి పేషీకి ఎందుకు వెళ్లాలి ?

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులకు అసలు మాట్లాడే హక్కే లేదు. ముందర ఆయన క్షమాపణ చెప్పాల్సిందే.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : ముందు నువ్వు ఏ పార్టీ నుంచి గెలిచావో ఆలోచించు. నీకు అసలే మాట్లాడేందుకు హక్కు లేదు.

( ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గౌరవ రామకృష్ణుడు గారు మాట్లాడినపుడు .....

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః మొట్టమొదట ఆయనను క్షమాపణ చెప్పమనండి.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, గౌరవ రామకృష్ణుడు గారు మాట్లాడినపుడు .....

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఏమిటండీ ఇది, అధ్యక్షా, you please bring the House in order.

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్)ః అధ్యక్షా, మీ మీద ఏమైనా గౌరవం వుందా అధికార పక్షం వారికి ? వారిని ముందర కూర్చోమనండి.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు ః ( తమ స్థానాలలో నిలబడి వున్న విప్‌ల వైపు చూస్తూ ) అధ్యక్షా, మేము చెయిర్‌ను గౌరవిస్తున్నాము, కాని అధికార పక్షం వారికే చెయిర్ మీద గౌరవం లేదు.

శ్రీ ఎం.నర్సింహులు ః ప్రతిపక్షనాయకులు క్షమాపణ చెప్పాలి.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ ఎన్.దివాకర రావు(లక్సెట్టిపేట) ః ( శ్రీ ఎం.నర్సింహులు వైపు చూస్తూ ) మీరు కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద గెలిచారు. మీరు ముందు రాజీనామా చేసి మాట్లాడండి.

( కాంగ్రెస్, ట్రెజరీ బెంచెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

ఉ.9.30

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I once again repeat what I said earlier. ఎందుచేత అంటే, రైతుల గురించి, రైతు సమస్యల గురించి, రైతుల బాధల గురించి డిస్కస్ చేయడానికి ప్రభుత్వానికి ఏ విధమయిన అభ్యంతరం లేదు. అది ఎప్పుడయినా ఫిక్స్ చేయండి. వారు నోటీసు ఇచ్చి ఉంటారు. డిస్కస్ చేద్దాము. దాని గురించి హౌజ్‌లో ఇలా చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు ఉన్న పాయింట్ ఏమిటంటే, ఈ రోజు మా గురించికానీ, ముఖ్యమంత్రిగారి గురించి కానీ సంస్కారం లేకుండా అనేక మాటలు మాట్లాడడం అది కాదు. మొన్న జరిగిన సంఘటన అది అందరికి తెలిసనదే. అది కూడా మేము పట్టించుకోవడం లేదు. ఈ హౌజ్ ప్రెమిసెస్ అంతా విథిన్ ది కాంపౌండ్ As you all know very well that the precincts of the Assembly are within the control of the Hon'ble Speaker. అందుచేత మీ ప్రాపర్టీకి డ్యామేజ్ జరిగింది. ఆ జరిగిన సంఘటన అందరికి తెలుసు. రాష్ట్రం అంతా ప్రతి ఒక్కరికి తెలుసు.

ఒక విధంగా ఈ శాసనసభ గురించి రాష్ట్రం అంతా అనుకుంటున్నప్పుడు గౌరవ ప్రతిపక్షనాయకులు ఈ సభలో క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. మీకు చెప్పవలసిన అవసరం ఉంది. మాకు చెప్పవలసిన అవసరం లేదు. మీకు చెబితే మొత్తం రాష్ట్రానికి అంతా చెప్పినట్లే. ఇది మీ ప్రాపర్టీ. గ్రిల్స్ పగులగొట్టడం లేకపోతే అద్దాలు పగులగొట్టడం, మైకులు పగలగొట్టడం కాదు. ఇవన్నీ మీ ప్రాపర్టీ. మనం పెట్టుకొన్న రూల్. అందుచేత మీ ప్రాపర్టీ హౌజ్ ప్రాపర్టీ. ఈ రాష్ట్ర ప్రాపర్టీ, ప్రజల ప్రాపర్టీని డ్యామేజ్ చేసిన తరువాత అందుకు క్షమాపణ చెప్పాలని సభ్యుల ఆందోళన. కాబట్టి గౌరవ ప్రతిపక్షనాయకులు, మనం శాసనసభ సమావేశాలు ఏ విధమయిన అభ్యంతరం లేకుండా సాఫీగా నడుపుకుందాము. అందుకు ఏ విధమయిన అభ్యంతరం లేదు. వారు ఎలిగేషన్ పెట్టినా అన్నింటికి మేము జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. రాష్ట్ర ప్రజలందరిని ఏ విధంగా ఆదుకోవాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఎవరూ ఆందోళనపడే అవసరం లేదు. ప్రైమరీగా వేరే వారిని దుషణలాడడం సెపరేట్. కానీ ఈ రోజు హౌజ్ ప్రాపర్టీ, ప్రభుత్వం ప్రాపర్టీ, మీ ఆధీనంలో ఉన్న ప్రాపర్టీ డ్యామేజ్ చేసినందుకు క్షమాపణ చెప్పాలన్నదే సభ్యుల ఆందోళన. అలా చెప్పడంలో తప్పు లేదు. పెద్ద పెద్దవారే చెప్పారు. ఆ సంస్కృతి కలిగిఉంటే కాంగ్రెస్‌పార్టీ సభా పక్ష నాయకులు క్షమాపణ చెప్పిన తరువాత మనం ప్రొసీడింగ్స్ కంటిన్యూ చేయవచ్చు.

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు మీరే గమనించండి. ఇప్పటికి రెండు సార్లు ఇంతకుముందు ఒకసారి రామకృష్ణుడుగారు మాట్లాడినప్పుడు ఏ విధంగా మేము పూర్తిగా మౌనంగా ఉండి వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన విషయం మీరు చూశారు. మళ్లీ రెండవసారి కూడా ఆయన మాట్లాడిన తరువాత నేను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే, నిజంగా ఇలా మమ్మలను మాట్లాడనివ్వకుండా చేయడం ఒక్కోసారి మా కర్మఅని అనిపిస్తుంది. ఆయన మాట్లాడిన తరువాత మీ అనుమతితో నేను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే, గౌరవసభ్యులు నర్సింహులుగారు కూడా నైతిక విలువలగురించి మాట్లాడతారా? మా పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లి ఆయన మాకు నైతిక విలువలు నేర్పించే పరిస్థితికి వచ్చారు.

మాకు అభ్యంతరం లేదు. రైతుల గురించి, రైతుల శ్రేయస్సు గురించి మమ్ములను ఎన్ని రకాలుగా మాట్లాడినా మేము పడతాము. ఎన్ని రకాల హింస పెట్టినా సహిస్తాము. మొన్న శనివారం అసెంబ్లీలో జరిగిన సంఘటన ఎంతో బాధాకరమయిన సంఘటన. మా వల్ల ఈసం మాత్రమైనా తప్పు జరగకపోయినా, మొట్టమొదటి నుండి ఇది ఎలా జరిగిందనేది దయచేసి గమనించండి. మేము మా సీట్లలో నిలబడ్డాము. రైతులకు ఎక్స్‌గ్రేషియా మీరు చెప్పిన మాటమేరకు ఇప్పించండిఅని అడిగాము. మా సీట్లలోనే నిలబడ్డాము. అంతె. కనీసం స్పీకర్ దగ్గరకు వెళ్లడానికి ప్రయత్నం చేయలేదు. కనీసం వెల్‌లోకి వెళ్లలేదు. స్పీకర్ దగ్గరకు వచ్చే ప్రయత్నం చేయకపోయినా మమ్ములను ఎంతో ఓపిక లేనితనంతో సస్పెండ్ చేశారు.

సస్పెండ్ చేసిన తరువాత ఇంత పెద్ద ఎత్తున, ఇంత ప్రధానమయిన సమస్య ఇక్కడ చర్చ జరుగుతూ ఉంటే, ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ ప్రెమిసెస్‌లో ఉండి, అసెంబ్లీ ఆవరణలో ఉండి ఇంత ప్రధానమయిన సమస్య జరుగుతూ ఉంటే, చిన్న చిన్న సమస్యలకు జవాబు చెప్పడానికి ఇక్కడకు వచ్చే గౌరవ ముఖ్యమంత్రి ఇంత ప్రధానమయిన సమస్య గురించి ప్రతిపక్షం ఇంత గట్టిగా అడుగుతూ ఉన్నా దీని గురించి జవాబు చెప్పడానికి రాలేదనే బాధతో మా సభ్యులు రఘువీరారెడ్డి, శంకరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సునితా లక్ష్మారెడ్డిగార్లు అక్కడికి వెళ్లే ప్రయత్నం చేశారు. కావాలంటే రఘువీరారెడ్డిగారిని ఏ విధంగా జరిగిందనేది మీరు అడగండి, వారు పూస గుచ్చినట్లు ఆ సంఘటన చెబుతారు. ముందు తలుపులు వేశారు. మేము ముఖ్యమంత్రిగారిని కలవాలని నలుగురు యం.యల్.ఏలు వచ్చామని వీరు తలుపు కొట్టారు. నలుగురు యం.యల్.ఏలు వచ్చారంటే ఉమాపతిఅనే ఆఫీసర్ తలుపు తీసారు. తరువాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తే అక్కడ నుండి సెక్యూరిటీలు, మార్షల్స్ తలుపు తోసేస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు నిజంగా నలిగిపోయారు. ఆయనకు గాయాలు అయినాయి. మావైపు నుండి ఒక

పల్లెత్తు మాటకానీ, ఒకరి మీద చెయ్యి చేసుకునే ప్రయత్నం మేము కానీ, మా సభ్యులుకానీ చేసి ఉంటే ఎటువంటి శిక్షకు అయినా మేము సిద్ధముఅని సవినయంగా మనవిచేస్తున్నాను.

తరువాత నేను అక్కడికి వెళ్లడం జరిగింది. నా కళ్ల ముందు మా పార్టీకి చెందిన శాసనసభ్యుడిని తలుపు మధ్యలో తోసేసి, క్రష్ చేసే ప్రయత్నం చేస్తూ ఉంటే ఏమిటయ్యా ఈ దౌర్జన్యంఅని అడగడం, అదొక మా అపరాధంగా సృష్టించే ప్రయత్నం చేశారు. ఏమిటి ఈ అపరాధంఅని అడిగితే, సెక్యూరిటీవారు మీరు కావాలంటే రండిఅని అంటే, నన్ను ఒక్కడినే పర్మిట్ చేస్తే నేను లోపలికి వెళ్లాను. ముఖ్యమంత్రిగారిరూమ్ తలుపు దగ్గరికెళ్లి ముఖ్యమంత్రిగారు లోపల ఉన్నారాఅని అడిగాను. అప్పుడు కూడా ముఖ్యమంత్రి " గారు ´´అని అడిగాను. ఒక్క పొరపాటు మాట కూడా అనలేదు. ముఖ్యమంత్రిగారు లోపల ఉన్నారాఅని అడిగితే లేరు, హౌజ్‌లోకి వెళ్లిపోయారని అన్నారు. హౌజ్‌లోకి వెళ్లారని అంటే, హౌజ్‌నుండి ముఖ్యమంత్రిగారు వచ్చే ద్వారానికి ఎదురుగా అందరితో ధర్నా చేసే ప్రయత్నం చేసాను. అది మహా అపరాధమా? దాని గురించి ఎన్నో రకాలుగా మాట్లాడుతున్నారు. మేము దాడి చేసే ప్రయత్నం చేశామని అన్నారు. దౌర్జన్యం చేసే ప్రయత్నం అని వారు అలా అన్నారు. నేను ముఖ్యమంత్రి గది దగ్గర వెళ్లి ముఖ్యమంత్రిగారిని బూతు మాటలు మాట్లాడానని విప్‌లు స్వయంగా ఇక్కడ ప్రాపగాండా చేసే ప్రయత్నం చేస్తూ ఉంటే, ఇది మరీ దిగజారుడుతనమే అవుతుంది. నేను బూతు మాటలు మాట్లాడానని ఇక్కడ ప్రచారం చేసే ప్రయత్నం చేశారు.

తరువాత పత్రికలు కూడా వ్రాశాయి. ఆయన ఏ విధంగానూ పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదని మా విచారణలో తేలిందని పత్రికలు వ్రాస్తే, రెస్పాన్సిబుల్ పొజిషనలో ఉన్న విప్‌లు ఈ విధమయిన ప్రచారం చేయడం న్యాయమా? ప్రభుత్వానికి సంబంధించిన ప్రతినిధులు, న్యాయంగా, చట్టబద్ధంగా వ్యవహరించవలసిన అవసరం ఉంటుంది. వారు పూర్తిగా ఇలా చేస్తున్నారు. ప్రభుత్వ ధనంతో తప్పుడు ప్రచారం చేయడం ఏమి న్యాయమని అడుగుతున్నాను. ఇంతే కాదు. నిన్న ఇక్కడ ధర్నాకు కూర్చున్నాము. మా సభ్యులను అక్కడ అలా చేయలేదు. నేను ధర్నాకి కూర్చున్నాననె విషయం తెలిసి మా సభ్యులు తిరిగి మామూలుగా వచ్చే దారి వెంబడి మళ్లీ ఇక్కడ నా ప్రక్కకు వచ్చే ప్రయత్నం చేస్తూ ఉంటే, దానికి సంబంధించిన ఫోటోలు తీయడానికి ప్రెస్‌వారు, టి.వి. వారు ప్రయత్నం చేస్తే, తేజ టి.వి, మా టి.వి, ఇంకొక టి.వి, ఈ ముగ్గురు టి.వి ప్రతినిధులను అతి దారుణంగా కొట్టడం జరిగింది. వారు ఎవరంటే, మీకు అత్యంత మొట్టమొదటి సెక్యూరిటి, ఈ అసెంబ్లీకి ప్రధాన మార్షల్ రాజుగారు. ఆయన ఆ విధంగా ముగ్గురు టి.వి.కి చెందిన ప్రతినిధులను కొట్టడం, ఆ టి.వి. వారికి సంబంధించిన రు.18 లక్షల కెమెరాను క్రింద పడవేయడం, క్రింద వేసి తొక్కడం, కెమెరా పగిలిపోవడం ఏమిటి? ఈ తప్పులు అన్నీ ఎవరు చేశారని అడుగుతున్నాను.

ఉ.9.40

ఈ తప్పులు మీరు చేసి, ముఖ్యమంత్రి గారు శాసనసభలో లేని సమయంలో మాపైన ఇష్టం వచ్చినట్లు ఎన్నో రకాలుగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, " ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారు నా పేషీ పై దాడికి వచ్చారు, మంత్రి విజయరామారావుగార్ని బయటకు వెళ్లనీయకపోతే ఆయన తిరిగి సభలోకి వచ్చారు. అశోక గజపతిరాజు గారు టాయిలెట్‌కి వెళుతుంటే అక్కడ వెంటాడారు " ఎవిటిది అధ్యక్షా. నేను అక్కడ కూర్చొన్నాను. నాతోపాటే చాలా మంది శాసనసభ్యులు కూర్చొన్నారు. అశోకగజపతిరాజు గారు వెళుతుంటే, మేము ఇక్కడ కూర్చొన్నాము, మీరు ప్రక్కన ఉన్న తలుపు నుండి వెళ్లండని అంటే అది మహా నేరమా? విజయరామారావు గారు అది తప్ప వేరే జరిగి ఉంటే చెప్పండి. మేము ఎవరం ఒక్క పొల్లు మాటైనా అన్నామా? అధ్యక్షా, వీరు ఎన్ని రకాలుగా మాట్లాడుతున్నారో చూడండి. విద్యాధరరావు గారు " ఈ రోజు శాసనసభ జరగకూడదన్ని దుర్బుద్ధితో ఈ విధంగా చేశారు" అని అన్నారు. సంపూర్ణ అక్షరాశ్యతపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకులు పాల్గొనలేదని కూడా అన్నారు. నేను ఆ రోజున నా ఛేంబర్‌లోనే ఉన్నాను. నా సహచర శాసన సభ్యులు నా తరఫున

పాల్గొంటే అది మహా పాపమయిపోయింది. నేను చర్చలో పాల్గొనలేదు కాబట్టి అది మహాపరాధం అయినట్లు వారు చెపుతున్నారు. విజయరామారావు గారు అంటారు, 'రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ముఖ్యమంత్రి గారి ఛేంబర్‌పై దాడి చేయడం' మా తరఫు నుండి ఎవరూ, దాడి, దౌర్జన్యం చేయలేదు. పోలీసులు, మార్షల్స్ కలిసి మాపైనే దాడి చేశారు. పోలీసు మార్షల్స్ మీడియాపై దాడి చేశారు. దీని విషయమై, మీ దగ్గర, ఎక్కడా న్యాయం జరగడం లేదని మొన్న గవర్నర్ గార్ని కలిసి రిప్రజంటేషన్ ఇచ్చాము. యింక్వయిరీకి అడిగాము. మేము అన్యాయం చేశామా, తప్పులు చేశామా తేల్చడానికి కమీషన్ ఆఫ్ యింక్వయిరీ ఏర్పాటు చేయాలని గవర్నర్‌తో మొరపెట్టుకొన్నాము. మేము ఆ విధంగా చెప్పుకొన్నా ఇక్కడ పరిస్థితి ఎట్లా ఉందంటే, మేము రెండు ఇంటూ రెండు నాలుగు అని చెప్పినా వీరు ఓర్చే పరిస్థితిలో లేరు. నిజాలు నిష్ఠూరంగా వారికి ఉంటున్నాయి. సమయాన్ని వారు ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీలో జరిగిన పరిస్థితులను బట్టి ప్రత్యేకంగా చర్చ పెట్టండి. మాకు అభ్యంతరం లేదు. అసెంబ్లిలో ఏ ఒక్క దారుణం జరిగినా, కాంగ్రెస్ వారు దౌర్జన్యం చేసినా, లేక మార్షల్స్ పోలీసులు కలిసి మా పైన, ప్రెస్ వారిపైన దౌర్జన్యం చేసినా అది ఇది నిజం అని తేల్చి చెప్పడానికి ఒక యింక్వయిరీ కమీషన్‌ని ఏర్పాటు చేయండి. మేము అసెంబ్లీలో లేనప్పుడు ఎన్ని రకాలుగా సీనియర్ నాయకులు అన్యాయంగా మాట్లాడారు. ఇది న్యాయమా? మాకు మార్చడానికి అవకాశం ఉండకూడదు. కనీసం సభ్యత కూడా లేకుండా, మా ఖర్మ కొద్దీ నర్సింహులు గారు నైతిక విలువల గురించి మాట్లాడుతున్నారు. ఆయన గెలిచింది ఏ పార్టీ, ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నాడో దేవుడికే తెలుసు. ఈ విధంగా ఆయన మాట్లాడం న్యాయమా? చెప్పండి. తెలుగుదేశం పార్టీ నేరుగా ఇష్యూలను ఎదుర్కొనలేక పలాయన మంత్రాన్ని చిత్తగిస్తోంది. అసలు సమస్య ఎందుకొచ్చింది? ఇదే సభలో ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ప్రతి సమస్యపైనా స్పందిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఈ విషయాన్ని మేము ప్రస్తావిస్తే, 'రైతుల ఆత్మహత్యలు కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు కర్నాటక రాష్ట్రంలో కూడా జరుగుతున్నాయి, అక్కడేమైనా ఎక్స్‌గ్రేషియా ప్రకటించారా, '' అని అడిగారు.

(అంతరాయం )

నేను సబ్జెక్టు లోకి వెళ్లడం లేదు. మేము మొదటి నుండి ఇతర రాష్ట్రాలతో పోల్చవద్దంటున్నాము. పోలిస్తే మేలైన పరిస్థితుల విషయమై పోల్చమంటున్నాము. ఎక్కడ ఏమైనా న్యాయమైన పరిస్థితులుంటే.....

MADAM SPREAKER: He is on a Point of Order.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేశారు. డిజ్ అలౌ అయిన తరువాత దానిపై డిస్కస్ చేసే అవకాశం ఏ సభ్యునికి లేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నంత సేపు మేము విన్నాము. సబ్జెక్టె డీవియేట్‌ైనప్పుడు, మీరు వారిని ప్రివెంట్ చేయాల్సిన అవసరం ఉంది. మేము ప్రభుత్వం తరఫున క్లియర్‌గా ఉన్నాము. మీరు వేరే ఫారమ్‌లో రండి. స్పీకర్‌గారు అనుమతిస్తే మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. దాని విషయమై సపరేట్‌గా డిస్కస్ చేద్దాము. అభ్యంతరం లేదు. రాజశేఖరరెడ్డి గార్కి అన్ని విషయాలు తెలుసు. కానీ ఏమి తెలియనట్లు, హుందాగా, పేద మాటలతో చక్కగా చెప్పారు. I cannot dispute all those things. ఈనాడు ఎథిక్స్ కమిటి ఉంది. కోడ్ ఉంది. మెంబర్స్‌కి చెప్పినా దానిని పట్టించుకోవడం లేదు. ఈనాడు వీరి ప్రవర్తన చూస్తే, పాముకి పాలు పోసి పెంచితే ఏదో ఒక రోజున కాటువేయకతప్పదు. ఇటువంటి పరిస్థితులు తెచ్చుకోవడం మంచిది కాదు. ఇప్పటికైనా రియలైజ్ కండి. మీరు చేసిన పనులు పేపర్లలో స్పష్టంగా వచ్చాయి. ప్రజలందరికి అర్థమయింది. మీరు చెప్పే విధానం వేరు. సభ్యులందరూ క్షమాపణ చెప్పమని మిమ్మల్ని కోరుతున్నారు. మీరు చెప్పండి. రెగ్యులర్ సబ్జక్టులోకి వెళదాము. సమాధానం చెప్పాలా వద్దా అనే దానిపై తర్జన భర్జనలు వద్దు. Once again we demand that has to apologise to the House. ఇది ఎట్లా ఉందంటే, ఒక విద్యార్థి స్కూల్‌కి వెళ్లి వచ్చిన తరువాత, ఆ విద్యార్థి తల్లి పిల్లవాణ్ణి పిలిచి, నీకు స్కూల్లో ఏఏ పాఠాలు చెప్పారని అడిగింది. దానికి ఆ పిల్లవాడు లెక్కలు

చెప్పారని తెలిపాడు. లెక్కల్లో ఏమి చెప్పారని అడిగితే, 2+2 = son of bitch అన్నారు. ఇంకేమి చెప్పారని అంటే, 3+3 = son of bitch అన్నారు. ఈ విధంగా చెపుతున్నాడేమిటా అని ఆ తల్లి క్లాస్ టీచర్ దగ్గరకి వెళ్లి అడిగితే తాను అలా చెప్పలేదని 2+2 sum of which అని చెప్పారు. అట్లా రాజశేఖరరెడ్డి గారు చెప్పనదాన్నే వక్రీకరించి చెప్పడం మంచిది కాదు. ఏదైతే చెప్పారో, ఆ విధంగా రూల్స్‌కి కట్టుబడి ఉండాలి. రాజశేఖరరెడ్డి గారు యింక్వయిరీ గురించి అడుగుతున్నారు. I am proposing to ethics Committee. మనకి ఎథిక్స్ కమిటి ఉంది. ఎవరైతే రూల్స్ వాయిలేట్ చేస్తారో, అసెంబ్లీ ప్రాపర్టీని ధ్వంసం చేస్తారో... ధ్వంసం చేసినట్లు శాసనసభకి ప్రజానీకానికి అర్థమయింది. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి గారి ఛేంబర్ దగ్గరకు వెళ్లి ఏ విధంగా బిహేవ్‌చేశారో అర్థమయింది. ముఖ్యమంత్రి గార్ని ఏదైనా రిప్రజంటేషన్ కానీ, మెమోరండం సమర్పించడానికి గానీ, లేక ఏదైనా విషయమ్మై మాట్లాడడానికి వెళ్లినా వెళ్ల వచ్చు. కానీ వారు (కాంగ్రెస్) సభలో సస్పెండై ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లింది ఆయన్ని సభలోకి లాక్కురావడానికా? దౌర్జన్యం చేసి ముఖ్యమంత్రి గార్ని అందర్ని కొట్టైనా తీసుకురావాలనా, అని అడుగుతున్నాను. ఆ కల్చర్‌ని ఇక్కడ ప్రదర్శించడం మంచిది కాదు. ఆ కల్చర్‌తో ఉండడం కూడా మంచిది కాదు. రాజశేఖరరెడ్డి గారు తప్పక క్షమాపణ చెప్పాలి. క్షమాపణ మాకు చెప్పక్కరలేదు. గౌరవ సభాపతిగార్కి చెపితే, ఈ రాష్ట్రానికి చెప్పినట్లు అవుతుంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఆయన మాట్లాడిన దాంట్లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద చెప్పాల్సింది ఏమి ఉంది. మంత్రి గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఏదైనా రిప్రజంటేషన్ ఇవ్వడానికి వెళితే వెళ్లవచ్చని, ఏదైనా ఇస్యూ ఉంటే మాట్లాడడానికి వెళ్లవచ్చని అన్నారు. ఇదే సభలో నిన్న గాక మొన్న ముఖ్యమంత్రి గారు ప్రస్తావించిన అంశాన్ని గురించి చెపుతాను. "రాజశేఖరరెడ్డి గారి చరిత్ర చూడండి. 15,20 మంది శాసనసభ్యులను వెంట పెట్టుకొని నా (ముఖ్యమంత్రి) ఛేంబర్‌కి వచ్చారు. వచ్చి నాపై (రాజశేఖరరెడ్డి) వచ్చిన ఆరోపణల విషయమ్మై విచారణకి ఆదేశించడానికి ఒక కమీషన్ ఆఫ్ యింక్వయిరీని వేయండని అడగడం జరిగింది." దాని గురించి కూడా ముఖ్యమంత్రి గారు మొన్న మాట్లాడుతూ తప్పు పట్టారు. ఈ విషయాలు ఈయనకు (యనమల రామకృష్ణుడు) తెలియవేమో. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "రాజశేఖరరెడ్డి గారి చరిత్ర చూడండి, 15,20 మంది సభ్యులను నా ఛేంబరుకి తీసుకు వచ్చారు, ఎందుకు వచ్చారో కూడా నాకు తెలియదు. నేరుగా వచ్చి, తనపైన వచ్చిన ఆరోపణలపై విచారణ చేయించమని లేఖ ఇచ్చారు." అదేదో మహాపరాధం అయినట్లు చెప్పారు. దీంట్లో తప్పేముంది. మీరు నాపై నీలాపనిందలు వేస్తున్నారు. శాసనసభలో ఆ విధంగా నిందలు వేయడం మంచిది కాదని, బట్టకాల్చి ముఖంపై వేసి, ఇక తుడుచుకో మని చెప్పడం మంచిపద్ధతి కాదని, అందుకనే మీరు అధికారంలో ఉన్నారు, కాబట్టి, మీరు ఒక యింక్వయిరీ కమీషన్‌ని వేయండి. నిజాలు తేల్చాల్సిన అవసరం మీకు ఉంది. పద్ధతిగా ఉంటుంది. అధికారంలో ఉన్న వారు ఎవరెవరు న్యాయం చేస్తున్నారు, ఎవరెవరు తప్పులు చేస్తున్నారు అని తేల్చడానికి మీరు చర్యలు తీసుకోండని మేము అడగడం తప్పా.

ఉ. 9.50

నిన్న కూడా జరిగింది అదే అధ్యక్షా. ఇక్కడ మొన్న జరిగిన విషయాలు ఏవైతే ఉన్నాయో, అందులో మేము ఒక్క తప్పు కూడా చేయకుండానే గవర్నమెంటుకు గానీ, ఛైర్‌కు గానీ కొంచెం ఓపిక కూడా లేకుండానే, మేము మా సీట్ల నుంచి కదలి రాకుండానే ఏ విధమైన వార్నింగ్ ఎలాంటిది కూడా ఇవ్వకుండానే సస్పెండ్ చేశారు. మీకు తెలుసు అధ్యక్షా, ఎప్పుడయినా సస్పెండ్ చేసే ముందు అందరు ఫ్లోర్ లీడర్సును అడుగుతారు. అంటువంటిది ఏమీ లేదు. ఏ విధమైన ప్రొవొకేషన్ లేదు. ఇంకా కొంత చెప్పాలంటే, ఆ రోజు జీరో అవర్‌లో మా సభ్యులు వేణుగోపాల రెడ్డి గారు రెయిజ్ చేసిన తర్వాత మీరు ఎబ్రప్ట్‌గా అడ్జర్న్ చేసి టీ బ్రేక్ అన్నారు. తర్వాత మా సభ్యులను డెప్యూటీ లీడరు శంకర్రావు గారిని, రఘువీరారెడ్డి గారిని పిలిపించాము. వారిద్దరినీ పిలిపించిన తర్వాత మా సభ్యులు ఇద్దరూ వచ్చి హోం మినిస్టరు ముందు ఒక మాట అడిగేరు. మిగిలినవన్నీ పక్కన పెడ దాము. ముఖ్యమంత్రి గారు 1999 వ సంవత్సరంలో ఎన్నికల కంటే ముందు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. ఆ విధంగా ఇచ్చి ఓట్లు

దండుకున్నారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి. ఈ ఎన్నికల కంటే ముందు దీనికి సంబంధించిన క్రెడిట్ కూడా మీరే తీసుకోండి. అంతకంటే ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వాటి పరంపర కొనసాగుతోంది. ఇప్పుడు కూడా మీరు దీనికి సంబంధించిన ఎక్స్‌గ్రేషియా మాత్రమే అనౌన్సు చేసి ఆ క్రెడిట్ కూడా మీరు తీసుకోండి అంటే, హోం మంత్రి గారు సి.ఎం. వద్దకు వెళ్లి నేను కనుక్కుని వస్తానన్నారు. మా సభ్యులు అడిగిందొకటే. మేము మిగిలిన ఏ విషయాలూ అడగము. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల భార్యలకు రైతు కుటుంబాలకు వాళ్లు పూర్తిగా వీధిన పడినందున, మీరు వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే ఏర్పాటు చేస్తామని ఎనౌన్సు చేయండి. దీనిలో డిస్కషన్ ఏమీ వద్దు. ఇప్పుడు కూడా మేము అదే అడుగుతున్నాము. మేము అసెంబ్లీలో లేనపుడు మీరు ఎన్ని రకాలుగా మాటలు అన్నారో ...

MADAM SPEAKER: No, I will not allow.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- ఈ రాష్ట్రానికి చెందిన రైతుల గురించి, మేము ఎన్ని రకాల అవమానాలు పడటానికైనా సిద్ధంగా ఉన్నాము. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలు వీధులలో ఉన్నాయి. వారి భార్యా బిడ్డలు చిన్న చిన్న పిల్లలు వీధులలో ఉన్నారు. మేము వారిని గురించి అడుగుతున్నాము. వారికి సంబంధించిన ఎక్స్‌గ్రేషియా ఇస్తారా లేదా? ఆ ఒక్కమాట చెప్పండి. మేము ఏ సమస్య లోకి పోము. రైతులకు సంబంధించిన ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా లేదా? ఆ ఒక్కటే మళ్లీ మేము అడుగుతున్నాము. మమ్మలని ఏ విధంగా అవమానించినా, ఈ అసెంబ్లీలో...

మేడమ్ స్పీకర్ :-రాజశేఖరరెడ్డి గారూ దయచేసి వినండి, జీరో అవర్లో హౌసు అడ్జర్న్ చేసి, నేను లోపలికి వెళ్లిన తర్వాత శంకర్రావు గారు వచ్చిన మాట వాస్తవమే. ఆలో ఫ్లోర్ లీడర్సును పిలవమని మా సెక్రటరీకి చెప్పడం జరిగింది. ఇంద్రసేనారెడ్డి గారు, అలాగే అసదుద్దీన్ ఒవైసీ గారు, నర్సింహయ్య గారు కూడ ఉన్నారు. హోం మినిస్టరు గారు, ఇతర మినిస్టర్లు శాసన సభ్యులు కూడా ఒకరిద్దరు ఉండగా నేను శంకర్రావు గారితో ఇది జీరో అవర్ కదా, జీరో అవర్లో మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చాను, క ముగిద్దాము, రెగ్యులర్ ఎజెండాలోకి వెడదామన్నాను. ఆయన నేను వేరే విషయంలో వచ్చాను, మీరు పిలిచిన దానికోసం రాలేదన్నారు. నేను డైరెక్టుగా ఇక్కడకు వచ్చానని చెప్పడం జరిగింది. తర్వాత జీవన్ రెడ్డి గారు వచ్చారు. వారు కూడా షార్టు నోటీసు క్వశ్చను కోసం వచ్చానన్నారు. I said O.K. తర్వాత రఘువీరారెడ్డి గారు రావడం జరిగింది. వచ్చిన తర్వాత వారు చెప్పారు. రెగ్యులర్ అజెండాలోకి పోదామని చెప్పినపుడు వారు క్లియర్‌గా చెప్పారు. మీరు చెప్పినట్లు హోం మినిస్టరుతో చెప్పడం, అంతకు ముందు ఎలక్షన్సు -- ఇవన్నీ రాలేదు కానీ రెగ్యులర్ ఎజెండాలోకి పోదామని చెప్పడం జరిగింది ఆ సందర్భంలో. అంతకు ముందు ఎలక్షన్సు ఇవన్నీ రాలేదు. రెగ్యులర్ ఎజెండాలోకి పోదామని చెప్పిన సందర్భంలో లేదండీ, దీనిని గురించి డిస్కషను చేయాలి, మాకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించమని చెప్పండి, మేము ఊరుకుంటామని చెప్పడం జరిగింది. దానిపైన హౌసులో ఎలాగండీ అంటే, ఇక అంతే డిస్కషన్ అన్నారు. తర్వాత నర్సింహయ్య గారు అలా స్టేట్‌మెంటు ఏమైనా ఇస్తారా అంటే, స్టేట్‌మెంటు లేదండి అని వారు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిని కలిసి వస్తామని వారు వెళ్లడం జరిగింది. నేను వచ్చేశాను. నేను లోపలికి రావడం, రెగ్యులర్ ఎజెండాలోకి వెడదామని చెప్పడం జరిగింది. అంతే గానీ, దీని పైన వారేదో చెప్పారని, మీరు చెప్పారని, you were not there. అక్కడ వాళ్ల సభ్యులు ఆ విధంగా చెప్పడం జరిగిందని చెప్పాను. నేను మోటివ్సు అట్రిబ్యూట్ చేయలేదు.

మేడమ్ స్పీకర్ :-రాజశేఖరరెడ్డి గారూ దయచేసి వినండి, జీరో అవర్లో హౌసు అడ్జర్న్ చేసి, నేను లోపలికి వెళ్లిన తర్వాత శంకర్రావు గారు వచ్చిన మాట వాస్తవమే. ఆలో ఫ్లోర్ లీడర్సును పిలవమని మా సెక్రటరీకి చెప్పడం జరిగింది. ఇంద్రసేనారెడ్డి గారు, అలాగే అసదుద్దీన్ ఒవైసీ గారు, నర్సింహయ్య గారు కూడ ఉన్నారు. హోం మినిస్టరు గారు, ఇతర మినిస్టర్లు శాసన సభ్యులు కూడా ఒకరిద్దరు ఉండగా నేను శంకర్రావు గారితో ఇది జీరో అవర్ కదా, జీరో అవర్లో మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చాను, క ముగిద్దాము, రెగ్యులర్ ఎజెండాలోకి వెడదామన్నాను. ఆయన నేను వేరే విషయంలో వచ్చాను, మీరు పిలిచిన దానికోసం

రాలేదన్నారు. నేను డైరెక్టుగా ఇక్కడకు వచ్చానని చెప్పడం జరిగింది. తర్వాత జీవన్ రెడ్డి గారు వచ్చారు. వారు కూడా షార్టు నోటీసు క్వశ్చను కోసం వచ్చానన్నారు. I said O.K. తర్వాత రఘువీరారెడ్డి గారు రావడం జరిగింది. వచ్చిన తర్వాత వారు చెప్పారు. రెగ్యులర్ అజెండాలోకి పోదామని చెప్పినపుడు వారు క్లియర్‌గా చెప్పారు. మీరు చెప్పినట్లు హోం మినిస్టరుతో చెప్పడం, అంతకు ముందు ఎలక్షన్సు -- ఇవన్నీ రాలేదు కానీ రెగ్యులర్ ఎజెండాలోకి పోదామని చెప్పడం జరిగింది ఆ సందర్భంలో. అంతకు ముందు ఎలక్షన్సు ఇవన్నీ రాలేదు. రెగ్యులర్ ఎజెండాలోకి పోదామని చెప్పిన సందర్భంలో లేదండీ, దీనిని గురించి డిస్కషను చేయాలి, మాకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించమని చెప్పండి, మేము ఊరుకుంటామని చెప్పడం జరిగింది. దానిపైన హౌసులో ఎలాగండీ అంటే, ఇక అంతే డిస్కషన్ అన్నారు. తర్వాత నర్సింహయ్య గారు అలా స్టేట్‌మెంటు ఏమైనా ఇస్తారా అంటే, స్టేట్‌మెంటు లేదండి అని వారు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిని కలిసి వస్తామని వారు వెళ్లడం జరిగింది. నేను వచ్చేశాను. నేను లోపలికి రావడం, రెగ్యులర్ ఎజెండాలోకి వెడదామని చెప్పడం జరిగింది. అంతే గానీ, దీని పైన వారేదో చెప్పారని, మీరు చెప్పారని, you were not there. అక్కడ వాళ్ల సభ్యులు ఆ విధంగా చెప్పడం జరిగిందని చెప్పాను. నేను మోటివ్సు అట్రిబ్యూట్ చేయలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- కోపమెందుకండీ?

మేడమ్ స్పీకర్ :- కోపం నాకెందుకండీ? అంతకంటే ఏమీ జరగలేదు. నాకు సభ్యులంతా ఒకటే.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ఆవేశపరులే అనుకున్నాను గానీ, ఈనాడు కోట శ్రీనివాసరావు, మా బాబూమోహన్‌లను మించి చక్కని యాక్టరు అని రుజువు చేశారు. వారేమీ ఎరగనట్లు, మొన్న ఏ సంఘటనా జరగనట్లు, కేవలం అధికార పక్షమే ఏదో ఆరోపణలు చేస్తున్నట్లు, పత్రికలు చదివి వినిపించారు. నేనొక్కటే ఈ సందర్భంలో ఈ సభలో అడుగుతున్నాను. మీ ఆంతరంగిక విషయాలుంటే మీలో మీరు చూసుకోండి. కాని ప్రజల సమయం వృధా చేయడం సమంజసం కాదు. మీరు ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి, మీ శాసనసభ్యులు నా మీద వక్రీకరించి చెప్పారని, నేను చేసిన తప్పేమిటని, లోపాలుంటే ఎంక్వయిరీ వేయండని అడుగుతున్నానని అన్నారు. మీ పార్టీలో చేర్చుకున్న నాయకుడు పత్రికలో విషయాలు ఇచ్చిన హెడ్‌లైన్సు ఇంతకంటే ఏం ఋజువు కావాలి? ఏం ఎంక్వయిరీ కావాలి? మీ దౌర్జన్యం, అరాచకమే నిదర్శనం. ఇంకేం నిదర్శనం కావాలని అడుగుతున్నాను. ఒకసారి మీరు చదవండి.

(అంతరాయం)

అధ్యక్షా, వారే చెప్పారు. వారే చెప్పారు, హౌసును ఆర్డరులోకి తెమ్మని. వారు చెప్పినపుడు విన్నాము. హౌసు ఆర్డరులో కావాలని వారు కోరారు. వారిని కూడా హౌసు ఆర్డరులో ఉండమనండి. రామకృష్ణుడు గారు మాట్లాడినపుడు మేము ఓపికగా విన్నామని అన్నారు. మీరు మాట్లాడినపుడు మేము కూడా ఓపికగా విన్నాము. దయచేసి, ఆర్డరులో ఉండండి. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటారెందుకు? మీరు చదివిన పేపరునే చదివి వినిపిస్తాను.

Indian Express has mentioned " suspended Congressmen create ruckus. Bid to gate crash C.M.Office in Assembly foiled. ముఖ్యమంత్రి గారి దృష్టికి వెళ్లి పిలవడం, అదే విధంగా ఆంధ్రభూమిలో ఉన్నది ఎవరు? దీని ఎడిటరు, ఓనరు ఎవరు? దానిలో – 'అసెంబ్లీలో లాబీలో కాంగ్రెసు వీరంగం '. వార్త – 'సిఎం పేషీపై దండెత్తిన సిఎల్‌పి' . ఆంధ్రప్రభ ఓనరు ఎవరు? ఎవరు చూస్తున్నారు? ఏ పార్టీ వారు చూస్తున్నారు? అందులో – ' ఎవరు మీ ముఖ్యమంత్రి? ఆ సమయంలో అక్కడ లేరు. బయట లాబీలో యుద్ధ వాతావరణం నెలకొంది'. ఇదా అధ్యక్షా? ఇదేం విధానం? ఒకసారి హౌసులో

సస్పెండ్ అయిన తర్వాత ఇన్నాళ్ల రాజకీయ అనుభవం ఉన్న, సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రతిపక్ష నాయకులకు తెలియదా అని అడుగుతున్నాను. Once he is suspended in the House, he has to withdraw from the precincts of the House. Can he go and attack the C.M.peshi?
ఉ.10.00

అధ్యక్షా, దౌర్జన్యం చేసింది, అద్దాలు పగలుకొట్టింది, గ్రిల్సు తోసివేసింది, ప్రాపర్టీస్ డ్యామేజ్ చేసింది, పొటోలు ఉన్నాయి, ఎలక్ట్రానిక్ మీడియా చూపించింది. ఒక వైపు ఈ విధంగా వున్నది. ఈ హౌస్‌లో చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు సభలోలేకపోతే, ముఖ్యమంత్రిగారు రావాలని మీరు అడగలేదా? ముఖ్యమంత్రిగారు వచ్చిన సందర్భాలు లేవా అని నేను అడుగుతున్నాను. వారి వాడిన భాషను , సంస్కృతిని వాళ్లకే వదిలివేస్తున్నాను. రాష్ట్ర ప్రజానీకంచే ఎన్నుకోబడిన వ్యక్తిని ఉచ్చరించాలో, మాట్లాడాలో, పలకరించాలో ఆ భాష వారికే వదిలివేస్తున్నాను. వారు అమర్యాదగా మట్లాడితే ప్రజలే వారికి గుణపాఠం చెబుతారు. వారి ఆవేశం, నిజస్వరూపం, బయటపడుతుంది, ఇది మొదటిసారి కాదు. కీర్తిశేషులు శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి వుంటే ఏ విధంగా దాడిచేశారో మర్చిపోయారా అని అడుగుతున్నాను. శ్రీ పి.వి.నరసింహరావు సభ మీద చెప్పులు వేయించింది ఎవరని అడుగుతున్నాను. నేను చేసిన ఆరోపణ కాదు, మీ సభ్యులే మీ మీద ఆరోపణ చేస్తున్నారు. ఆ విధంగా సంఘటనలు ఉన్నాయి, మర్చిపోయారా అని అడుగుతున్నాను. ఈ హౌస్‌లో ఎతిక్స్ పెట్టుకున్నాము, మైసూరారెడ్డిగారు, నాగేందర్‌గారు, దివాకరరెడ్డిగారికి తెలియదా అని అడుగుతున్నాను. గత శాసన సభలో కొన్ని రూల్సు ఫ్రేమ్ చేసుకున్నాము, వారు కూడా పార్టిసిపేట్ చేశారు. జీరో అవర్‌ను అడ్డంపెట్టుకొని దౌర్జన్యం చేసి ఇష్టానుసారంగా వ్యవహరించాలని ఆలోచన చేశారు. మీరు నోటిస్ ఇవ్వండని మీరు పదేపదే సార్లు గౌరవ సభ్యులకు చెప్పారు. సమాధానం చెప్పడానికి సిద్దంగా ఉన్నామని చెప్పాము. నేను కూడా మాట్లాడింది ఏమిటి అధ్యక్షా, నేను మాట్లాడింది ఒకసారి రికార్డ్సు తెప్పించుకొని చూడండి. నేను ఏదైనా అమర్యాద మాట కాని, పొరపాటు మాట కాని ఆరోపణ కాని ఏమైనా చేశానా రికార్డ్సు చూడండి. సభ హుందాతనంగా నడపుకోవాలని పదే, పదే సార్లు చెబుతూవుంటే సభను పదేపదే సార్లు ఆటంకపరుస్తావున్నారు. రైతులకు మేలు చేయాలంటే ఈ 3 సంవత్సరాలు రైతుల గురించి ఏమి ఆందోళన చేశారు? కేవలం అరాచకం తప్పితే రైతులకు ఏమి చేశారని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం రైతులకే కాదు, రాష్ట్ర ప్రజానీకానికి అభివృద్ది చేయబట్టే తిరిగి 1999 స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అ విషయం మర్చిపోయారా అని అడుగుతున్నాను. అరాచకం సృష్టించిన ప్రతిపక్షనాయకులకు హుందాతనం వుంటే ఈ సభయొక్క ప్రాపర్టీని డ్యామేజ్ చేసినందుకు వెంటనే లేచి విచారం వెలుబుచ్చాలి, మీకు అపాలజీ చెప్పాల్సిన అవసరం వుంది, ఈ సభ మర్యాదను కాపాడవలసిన అవసరం వుంది. అంతేకాని ఆ పార్టీయొక్క కుమ్ములాటలు, వారి పార్టీలో నాయకత్వంలో తగాదాలు సరిచేసుకోడానికి ప్రజలయొక్క ఆస్థులను తాకట్టు పెట్టడం, ప్రజల సమయం దుర్వినియోగం చేయడం సరైనదా అని నేను అడుగుతున్నాను. నీతులు చెబుతున్నారు, మీరు సస్పెండు అయ్యాక ఏ హోదాలో ముఖ్యమంత్రిగారి దగ్గరకి వెళ్లారని నేను అడుగుతున్నాను. మీరు ఒకసారి సస్పెండు అయ్యాక ముఖ్యమంత్రిగారి చాంభర్‌లోకి వెళ్లి దౌర్జన్యం చేసే అధికారం మీకు వుందా? మీరు ఒక ప్రక్క దౌర్జన్యం చేస్తున్నారు, విచారణ జరిపించమని అడుగుతున్నారు. ఇప్పటికైనా పద్దతి మార్చుకొని సభా సమయం వృధా చేయకుండా గౌరవం చూపించవలసిందిగా నేను కోరుతున్నాను.

DR.M.V.MYSURA REDDY(Kamalapuram): Madam Speaker, I am on a Point of Order?

MADAM SPEAKER: Yes, under what Rule?

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, పేజీ 307 లాస్టు పేరగ్రాఫ్, విద్యాధరరావుగారి ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. కాని ఒక పేజీ వెనుక్కుపోయారు, ఒకటి పోయి ముందుకు పోయి రెండు చెబితే నేను సంతోషించేవాడిని.దయచేసి మీరు రూలింగ్ ఇచ్చి చర్చకు ముగింపు ఇవ్వమని నా పాయింట్ ఆఫ్ ఆర్డరు చెబుతున్నాను.

I would like to invite your attention to Page 307 of Kaul and Shakdher.

If at any stage, the Chair is of the opinion that the conduct of a Member is grossly disorderly, the member may be directed to withdraw immediately from the House. A Member who disregards the authority of the Chair or abuses the Rules of the House by persistent and wilful obstruction of the business of the House, may be named by the Chair and later suspended from the service of the House on a motion moved by a member and adopted by the House. చాలామందివి నేను వింటున్నాను., వారు సస్పెండు చేసేందుకు రైటు, మైట్ వుంది, అందుకని ఒకమారు చూసుకుంటే బాగుంటుంది. I am not finding fault with you. దయచేసి నేను మిమ్ములను తప్పుపట్టడం లేదు, నన్ను అర్థం చేసుకోండి. మొన్న జీరో అవర్లో మా సభ్యుడు అంశాన్ని లేవనెత్తాడు. అంశం ఏదైనా కూడా నేను చెప్పడం లేదు. లేవనెత్తిన తరువాత మంత్రిగారు నోటు చేసుకున్నాను అన్నారు. విషయం తీవ్రతను బట్టి కొంచెము డిమాండు ఎక్కువగా వుంటుంది. మీరు టీ బ్రేక్‌కు హౌస్‌ను ఎడ్జర్న్ చేసి వెళ్లి పోయారు. మీరు ఫ్లోర్‌లీడర్సు మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు, నాకు అయితే తెలియదు, మీరు ఇప్పుడు చెబితే నేను వింటున్నాను. మళ్లీ సమావేశమైన తరువాత, మీరు ఏ మెంబరును నేమ్ చేయలేదు, అశోకగజపతిరాజుగారు లేచి మోషన్ మూవ్ చేశారు, సస్పెండు చేశారు, సభా లీడరు అంటే అత్యంత గౌరవం వుంది. శాసన సభ పక్షానికి అంతా ముఖ్యమంత్రిగారు లీడరు. సస్పెన్షన్ తీవ్రత ఏమి లేదు, మీరు నేమ్ చేయలేదు, ఆ దశకు కూడా పోలేదు, అశోకగజపతిరాజుగారు సడన్‌గా లేచి రూల్ కోట్ చేసినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఈ చర్చను ముగించండి, రూలింగ్ ఇవ్వండి, మీరు ముందు నేమ్ చేయలేదు, మంత్రిగారు లేచి సస్పెన్షన్‌కు రూల్ కోడ్ చేసి మూవ్ చేశారు, అది మీకు గుర్తువుంటుంది. ఎన్నోసార్లు ఈ రాష్ట్రంలో వుండే పరిస్థితులను బట్టి మిమ్ములను ప్రాధేయపడి సభలోకి తెచ్చుకొనే సాంప్రయబద్దంగా కనిపిస్తున్నది. మీరు పర్మిషన్ ఇస్తేనే మాట్లాడుతాము, లేకపోతే లేదు. వారు మూవ్ చేయడం కూడా తప్పువుంది. నేను మిమ్ములను తప్పుపట్టడం లేదు. అటు సైడు, ఇటు సైడు కోపరేట్ చేస్తేనే మీరు సభను నడుపుకోగలరు. వారు కోపరేట్ చేయకపోయినా, నేము కోపరేట్ చేయకపోయినా ఇబ్బంది అవుతుంది. మిమ్ములను తప్పుపట్టడం లేదు. మీరు కూడా ముళ్లమీద కూర్చున్నారు నాకు అర్థం అవుతుంది. నేను మిమ్ములను ఏమి అనలేదు కాని మూవ్ చేసి బయటకు గెంటివేశారు, మళ్లీ మా చాంబర్ మీద పడినారు అంటున్నారు. ముందు సమస్య కాదు, మా మిత్రుడు చెబితే నేను ఒప్పుకుంటున్నాను. సమస్య చెబితే తరువాత దీనికి సమాధానం వస్తుందా? లేదా? మీరు రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంటు గురించి కనుక్కొనివస్తానని హోం మంత్రిగారు చెప్పడం జరిగింది. నేను లోపలికి వచ్చిన తరువాత వేణుగోపాలరెడ్డిగారికి మాట్లాడానికి అవకాశం ఇచ్చాను. మాట్లాడిన తరువాత వ్యవసాయశాఖ మంత్రిగారు ఇట్లా స్టేట్‌మెంటు కాదండీ డిమాండ్సు ఉన్నాయి, డిమాండ్సు పైన వారు ఏది అడిగినా చెబుతామన్నారు డిమాండ్సు పైన మాట్లాడండని వారు చెప్పడం జరిగింది. తరువాత వెళ్లిపోవాలికదండి, వెళ్లాలికదా చెప్పండి, మైసూరారెడ్డిగారు కూర్చోండి.

ఉ.10.10

శ్రీ పి. అశోకగజపతిరాజు: మేడమ్ స్పీకర్, మనందరం రూల్స్ ప్రకారం వెళితే, కన్వెన్షన్స్ ప్రకారం వెళితే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావు. కొన్ని రోజుల క్రితమేకాకుండా ఈ రోజు కూడా గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇప్పుడే మాట్లాడుతూ తమరిపైన ఒక అభాండం వేశారు. It cast reflections on the Chair. మొన్న నేను అడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ ఎలా ఉండాలి, పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఎలా ఉండాలనేవన్నీ చదివి విన్పించాను. ఈరోజు మైసూరారెడ్డిగారు సభ్యుల ప్రవర్తన ఎలా ఉండాలనేది చక్కగా చదివి విన్పించారు. దాంట్లో ఏవిధమైన బేధాభిప్రాయాలు లే వు. "Please withdraw, please withdraw" అని

తమరు నిన్న ఛైర్‌మీదనుండి ఎంత ప్రాధేయపడ్డారో చూశాము. తమరు విషాద హృదయంతో ఉన్నారు. మాకెంత బాధ వేస్తుందంటే ఈ హౌస్‌ను అసలు గౌరవిస్తున్నామా, మ సొంత కారణాలు తీసుకువచ్చి, some extraneous కారణాలు తీసుకువచ్చి ఇక్కడ చేస్తున్నామా అనేది కూడా డౌట్‌గా ఉంది. 10వ అసెంబ్లీలో ఆనాడు ఉన్న స్పీకర్‌గారు ఒక బులిటెన్ ఇష్యూ చేశారు. తమరు కూడా రీఇటరేట్ చేశారు. What should constitute a Zero Hour? How a Zero Hour mention is to be made in this House? జీరో అవర్ మెన్షన్‌లో గౌరవసభ్యులు వెంటనే సమాధానం చెప్పాలని పట్టుపడితే అది సాధ్యమా? First of all, anything extraneous which is not in the order paper if it is introduced it generates a situation where a large number of absenting Members are denied an opportunity. అని క్లియర్‌గా ఉంది. జీరో అవర్ రూల్స్‌లో లేదు. We are governed by certain things. అటువంటి ఆ మెన్షన్ పట్టుకుని ఎంతవరకు పోయారో మనం చూశాము. మొన్న వరల్డ్ వాటర్ డే. ఈ సమస్యలన్నీ ఎందుకు వస్తున్నాయి? వాటర్ ప్రాబ్లంవల్ల వస్తున్నాయి. వరల్డ్ వాటర్ డేను యు.ఎన్. ఎప్పుడో ఫిక్స్ చేసిందని అందరికీ తెలుసు. ఎప్పటినుండో తమరిని కూడా అడుగుతున్నాము. నీటిగురించి మనం ఒక ఎవేర్‌నెస్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాము. ఆ ఎవేర్‌నెస్ ప్రజల్లో రానీయకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఆరకంగా ప్రవర్తిస్తున్నారు. తీరా నేనేదో తప్పు చేసినట్లు చెబుతున్నారు. రూల్.300 నేను మూవ్‌చేశాను. It is not a pleasure to suspend any member. I am also a member in this August House. మీరుగాని, మేముగాని అందరం ప్రజలచేత ఎన్నుకోబడి ఇక్కడకు వస్తాము. ప్రజల సమస్యలపై స్పందించటానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకురావటానికి, సొల్యూషన్స్ ట్రైచేయటానికి మనందరం ఇక్కడకు వచ్చాము. మనం ఇచ్చే సొల్యూషన్స్ ఇవేనా? తమరు నేమ్‌చేసిన తరువాత నేను రిజల్యూషన్ మూవ్‌చేశాను. రిజల్యూషన్ పాస్ అయిన తరువాత తమరు ప్రధేయపడి "please withdraw" అని చెప్పిన తరువాత కూడా వాళ్లు వెళ్లకపోతే ఏమనాలో నాకు అర్థంకావటంలేదు. హౌస్ రిజల్యూషన్‌ను ఎడాప్ట్ చేసిన తరువాత కూడా బయటకు వెళ్లలేదు. తమరి మీద గౌరవంలేదు, హౌస్ రిజల్యూషన్స్ మీద గౌరవం లేదు. మరింక వారికి ఎవరిపైన గౌరవం ఉంది? ముఖ్యమంత్రిగారి ఛేంబర్‌కు వెళ్లి అక్కడ గొడవపెట్టారు. Are we supposed to do such things in this august House? నాకైతే అర్థంకావటంలేదు. We were stopped at the door. They were kind enough not to push; not to go through other door. మాకు ఉన్న అదృష్టం బహుశా తమరి మార్షల్స్‌కు లేదు. మార్షల్స్ ఎంతో ఇబ్బందికి గురయ్యారు. పత్రికలవారూ చేశారు. పాపం ఎలా కొట్టారో, తిట్టారో మీరు చూశారు. పాపం వారికి ప్రివిలేజ్ లేదు. తమరు ఏ డైరెక్షన్స్ ఇస్తే వారు అది చేయాలి. వారి విధి నిర్వహణ వారు చేశారు. అలాంటి వ్యక్తులపైన కూడా వారు దౌర్జన్యం చేశారు. Who is safe? In a democracy when the Leader of the Opposition ఆగ్రహించి he does not keep anybody safe అంటే who is safe in democracy? ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత తమరిపైన, ఈ హౌస్‌పైన ఉన్నది. I would only appeal, నేనైతే ఆశించటంలేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు అగౌరవమైన పనులు మానివేసి తమరికి అన్‌క్వాలిఫైడ్ అపాలజీ చెప్పి ఈ హౌస్‌ను సక్రమంగా నడిపిస్తారని నేను ఆశించటంలేదుగాని just to go on record ఈ విషయం చెబుతున్నాను. I hope and I will be pleasantly surprised to see him to turn into a democrat.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా. రెవెన్యూ మినిస్టర్‌గారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకున్నారు కాబట్టి నేను అడ్డుపడలేదు. గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు రెండు పాయింట్స్ రెయిజ్ చేశారు. 1) హౌస్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ 2) బయట జరిగిన సంఘటన. హౌస్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ క్వశ్చన్ చేయటానికి ఎవరికీ అధికారం లేదు. ప్రొసీడింగ్స్‌ను అబ్‌స్ట్రక్ట్ చేశారని సస్పెన్షన్ మూవ్‌చేశారు, రిజల్యూషన్ పాస్ చేశారు. అది అయిపోయింది. Business of the Houseలో రూల్ చాలా క్లియర్‌గా ఉన్నది. బయటకు వెళ్లిన తరువాత ఏవిధంగా సంఘటనలు జరిగాయి, ఏవిధంగా ప్రవర్తించారు అనేదానిపై ఈనాడు హౌస్‌లో డిస్కషన్ జరుగుతోంది. అయిపోయినదానిపై హౌస్‌లో డిస్కస్ చేయవలసిన అవసరం లేదు, డిస్కస్ చేయటానికి స్కోప్ కూడా లేదు. స్పీకర్‌గారి డైరెక్షన్స్‌మీద రూల్ మూవ్ చేసి సస్పెండ్ చేయటం జరుగుతుంది. అది అయిన తరువాత బయటకు వెళతారు. బయటకు వెళ్లిన తరువాత మీరు ఏమి చేశారనే దానిపై ఇప్పుడు డిస్కషన్ జరుగుతోంది. దానిపై అపాలజీ చెప్పాలని

ఈనాడు ప్రభుత్వం కోరుతోంది. మీరు చేసిన విధ్వాంసాలు, దురాగతాలు యుద్ధ వాతావరణాన్ని క్రియేట్‌చేశాయి. ఈనాడు డిస్కషన్ జరవగవలసినది ఆవిషయంలో క్షమార్పణ చెప్పాలనే దానిపై తప్పు ఎందుకు మూవ్‌చేశారు, ఎందుకు సస్పెండ్ చేశారనేదానిపై కాదు. బయట మీరు చేసిన విధ్వంసకం చర్యకు ఈనాడు మీరు స్పీకర్‌గారికి క్షమార్పణ చెప్పాలి. తప్పకుండా ఈ ఇన్సిడెంట్‌ను ఎథిక్స్ కమిటీకి రిఫర్‌చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, మొన్న జరిగిన ఇన్సిడెంట్‌గురించి మాట్లాడుతూ గౌరవ ప్రతిపక్ష నాయకులు నా పేరు కూడా చెప్పారు. ఆ మాట ఎందుకు అనవలసి వచ్చిందో సభ ముందు చెప్పాలి.
ఉ.10.20

అధ్యక్షా, ఆ మాట ఎందుకు అనవలసివచ్చిందో నేను చెప్పాల్సిన అవసరముంది. అసలు దీనికంతా మూలం మొన్న జరిగిన జీరో అవర్ సందర్భంగా తలెత్తింది. అసలు జీరో అవర్ గురించిబులెటిన్స్‌లో ఇష్యూ చేసిన ప్రకారం మనం ఫాలో అవుతున్నాము తప్ప దాని గురించి మన రూల్స్‌లో ఎక్కడా పొందుపరచుకోలేదు. But, the House has every power to regulate its own business according to its rules and regulations. The guidances goes to the bulletins issued with regard to the Zero Hour. జీరో అవర్‌లో వాళ్ల రైతుల సమస్యల గురించి, కర్నాటక రైతులకు చెల్లిస్తున్న ఎక్స్ గ్రేషియా గురించి మెన్షన్ చేశారు. తరువాత హౌస్ అడ్జర్న్ అయింది. హౌస్ రీ అసెంబుల్ అయిన తరువాత హౌస్‌లో జరిగిన సంఘటనల దృష్ట్యా వారిని సస్పెండ్ చేయాలని సభ తీసుకున్న నిర్ణయం మేరకు వారిని సస్పెండ్ చేసి బయటకి పంపించడం జరిగింది. బయటకు పంపించిన తరువాత అక్కడ జరిగిన విషయాల గురించి నేను చెబుతున్నాను. ఏ సందర్భంలో ఆ వ్యాఖ్య చేయాల్సి వచ్చిందో చెప్పడానికే నేను నుంచున్నాను. సాధారణంగా ఎవరైనా సభ నుండి సస్పెండ్ అయితే సభ నుండి వెళ్లిపోవాలి. వారు బయటికి వెళ్లిన తరువాత ఆక్కడ జరుగుతున్న విషయాల గురించి మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ముఖ్యమంత్రి గారి ఆఫీసు వద్ద దాడి చేస్తున్నారని తెలిసింది. ఆ విషయం పేపర్లలో వచ్చిన దాని ప్రకారం It is true I said that under the leadership of the Leader of the Opposition ముఖ్యమంత్రి గారి ఆఫీసు దగ్గర తలుపులు పగలగొట్టారని చెప్పిన మా ట నిజమే. I stand by it. There is nothing personal in this House. As a leader he is responsible to what has happened.అయితే ఇక్కడ ఎవరు పగలగొట్టారన్నది క్వశ్చన్ కాదు. లయబిలిటీ ఎవరిదన్నది. వారి నాయకుల సమక్షంలో వారి సభ్యులు మంచి చేసినా చెడు చేసినా దానికి నాయకులు బాధ్యత వహించవలసివుంటుంది. As a leader of the party he was present there. తరువాత నేను అక్కడికి వెళ్లినప్పుడు నన్ను వాళ్లు కొట్టారని చెప్పలేదు. వాళ్లు నన్ను ఆపారు, దానితో నేను వెంటనే తిరిగివచ్చానని చెప్పాను. What happened day before yesterday? After the Members were suspended there was breaking of the glass door of the House by the Members he was leading. దాని గురించి నే ను వెళ్లినప్పుడు వారే పగలగొట్టారని చెప్పలేదు. వారు ఆపారని చెప్పాను. అదేవిధంగా ఈ రైతుల గురించి చెప్పారు. అధ్యక్షా, రైతుల గురించి మాకు కూడా బాధ్యత వుంది. అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒకటి చదివి వినిపిస్తాను....

మేడమ్ స్పీకర్: విజయ రామారావు గారూ... సబ్జెక్టులోకి పోకండి... ఐ డోన్ట్ ఎలో.....

శ్రీ కె.విజయ రామారావు: అధ్యక్షా, దీసీజ్ మై ఎక్స్‌ప్లనేషన్.... (అంటూ తమ స్థానంలో కూర్చున్నారు)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఒక విషయానికి చాలా సంతోషంగా వుంది. విజయ రామారావు గారు నేనైతే ఏమీ చూడ లేదు. ఎవరో చెప్పింది చెప్పాను... లీడర్ ఆఫ్ ది హౌస్‌కు వైకేరియస్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది.... అని చెప్పినందుకు, వారు అలా ఒప్పుకున్నందుకు ఐ యామ్ గ్లాడ్. కాని అశోక్ గజపతి రాజు గారు మాట్లాడుతూ చాలా చాలా విషయాలు చెప్పారు.

ఏవిధంగా హౌస్ రన్ చేయాలో..... జీరో అవర్‌కు సంబంధించి లేవనెత్తిన విషయాలపై గవర్నమెంటుకు రెస్పాన్స్ ఇవ్వవలసిన అవసరం లేదు... కేవలం చూస్తాము అని చెప్పడం వరకే బాధ్యత అన్నారు. అధ్యక్షా, ఇదేమైనా సాధారణమైన సమస్యా? రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెబుతుంటే అది సాధారణ సమస్యగా కనపడుతుందా? రైతులఆత్మహత్యల గురించి.... ఆత్మహత్యలకు గురైన రైతులకు చెల్లించవలసిన....

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారూ.... సబ్జెక్ట్‌లోకి వెళ్లకండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:రైతుల ఆత్మహత్యలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని......

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారూ.....సబ్జెక్ట్‌లోకి వెళుతుంటే మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి ఎలౌ చేయలేదు. అగ్రికల్చర్ మినిస్టర్ గారికి ఎలౌ చేయలేదు.విజయ రామారావు గారికీ ఏలౌ చేయలేదు. మీరు సబ్జెక్టులో వెళుతుంటే ఎలా ఎలౌ చేస్తాను?

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్టులోకి వెళ్లను... నేను కేటగారికల్‌గా చెబుతున్నాను....I am assuring that I will not go into the subject. తెలుగుదేశం పార్టీ ఇదే సభలో ప్రతిపక్షంలో వున్నప్పుడు Did they not extend the Zero Hour till 3 o Clock in the evening? జీరో అవర్‌ను సాయంత్రం దాకా, నాలుగు, ఐదు, ఆరు గంటల దాకా.... గంటలేమిటి...? రెండు మూడు రోజుల దాకా జరిగిన ఘటనలు లేవా? అప్పుడు ఈ రూల్స్, ప్రొసీజర్స్ గురించి ఏ కొంచెమైనా అశోక్ గజపతి రాజు గారికి, యనమల రామకృష్ణుడు గారికి గుర్తు రాలేదా? అప్పుడు వారి మెంబర్స్‌కు ఎందుకు చెప్పలేకపోయారు? ఇదే అసెంబ్లీలో మొన్న మేము కనీసం వెల్ దగ్గరకు రాకుండానే సస్పెండ్ చేశారే? తెలుగుదేశం ప్రతిపక్షంలో వున్నప్పుడు వెల్ కాదు స్పీకర్ కుర్చీ దగ్గరకు వెళ్లి స్పీకర్ కుర్చీలో వున్న డెప్యూటీ స్పీకర్ ధర్మారా వు గారిని కుర్చీలోనే కుదేసిన విషయం అవాస్తవమా? అప్పుడు యనమల రామకృష్ణుడు గారు, అశోక్ గజపతి రాజు గారు వారి పార్టీ సభ్యులను ఎందుకు ఆపలేదు? మన ముఖ్యమంత్రి గారు కూడా అందులో వన్ ఆఫ్‌ది మెంబర్ అనుకుంటాను.... అధ్యక్షా, మేము ముఖ్యమంత్రి గారి రూము దగ్గర ధర్నా చేశాము. దానికి ఒప్పుకుంటాము. మరి విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు ఆయన కారులో వుండగానే ఆయన కారుపైకి ఎక్కి నాట్యం చేసి కారు బాయ్‌నెట్‌ను పడగొట్టిన కార్యక్రమాలు వున్నాయా, లేదా? విద్యాధర రావు గారు మాట్లాడుతూ విజయభాస్కరరెడ్డి గారి పైన నేను మీటింగ్‌లో చెప్పులు వేయించానన్నారు. మరి ఆయన రామారావు గారిపైన వైస్‌రాయ్ హోటల్‌లో సొంత చేతులతో చెప్పులు వేయలేదా? సిగ్గుందా మీకు....?దాని గురించి అప్పుడే మరచిపోయారా? 1984లో రామారావు గారిని భాస్కర రావు గారు పదవీచ్యుతున్ని చేసినప్పుడు శాసనసభ్యులుగా లేకపోయినా న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలోకి సైకిల్ చైన్లు పట్టుకొని వెళ్లిన విషయాలు మరచిపోయారా? 19 సంవత్సరాలైంది. అప్పుడే ఈ ఘటనలు మరచిపోయారా? మమ్మల్ని క్షమాపణ చెప్పాలంటున్నారు. ఫైన్.... మేము తప్పునిసరిగా చెబుతాము. మీరు ఒక ఎంక్వయిరీ కమిషన్ వేసి ఎంక్వయిరీ చేయించండి. అందులో మేము తప్పు చేశామని రుజువైతే క్షమాపణలు చెప్పడానికి మాకు అభ్యంతరం లేదు. మా తప్పు రుజువైతే క్షమాపణలు చెప్పడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు. మేము మొన్న హౌస్‌లో లేనప్పుడు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ మమ్మల్ని క్షమాపణలు చెప్పమంటేఅది మాకు సమ్మతం కాదు. అది మంచి పద్ధతి కాదు. మొన్న శాసనసభ్యులపైన, ప్రెస్ ప్రతినిధులపైన మార్షల్స్, పోలీసులూ దౌర్జన్యం చేశారు. మేము ముఖ్యమంత్రి గారిని కలిసి ఒక రెప్రజెంటేషన్ ఇవ్వడానికిఅక్కడికి వెళ్లినప్పుడు మా శాసనసభ్యుడిని లోపలికి పంపుతూ తలుపు మధ్యలోనే నొక్కివేయడం లాంటి భయంకరమైన పరిస్థితులు కల్పించినప్పుడు దాన్ని కళ్లారా చూసిఆ దౌర్జన్యాన్ని గురించి ప్రశ్నించిన నన్ను ఒక దౌర్జన్య కారునిగా ప్రొజెక్ట్ చేసే పరిస్థితి తప్పు.

1998లో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని మీరు చెప్పిన విషయం అవాస్తవమా?కర్నాటకలో చెల్లిస్తే మేము కూడా చెల్లిస్తామని చెప్పిన విషయం కూడా అవాస్తవమా? ఈ రోజున కర్నాటక ప్రభుత్వం ....... (ఇంతలో మైకు కట్ అయ్యింది.)

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్: సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడితే ఎలా? సబ్జెక్ట్‌లోకి వెళ్లకుండా మాట్లాడతానంటే ఎలౌ చేస్తాను.

డా.వై.ఎస్ .రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,సబ్జెక్ట్‌లోకి పోను.1998లో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని మీరు చెప్పిన విషయం అవాస్తవమా చెప్పండి.
ఉ.10.30

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జెక్ట్‌లోకి వెళతారా? సంబంధిత మినిస్టర్‌గారినే నేను ఎలౌ చేయలేదు. అగ్రికల్చర్ మినిస్టర్‌గారు లేచి నిలబడి సబ్జెక్ట్‌లోకి వెళుతుంటే ఆయననే నేను ఎలౌ చేయలేదు. మళ్లీ ఇప్పుడు మిమ్మల్ని ఏవిధంగా ఎలౌ చేస్తాను? ఐ విల్ నాట్ ఎలౌ?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, నేను ఏ మాత్రం సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు. నేను క్షమాపణ చెప్పాలని వాళ్లు అంటున్నారు. దాని గురించే మాట్లాడతాను. మమ్మల్ని మీరు సస్పెండ్ చేసిన తర్వాత జరిగిన సంఘటన విషయమై క్షమాపణ చెప్పాలని అంటున్నారు. ఇదే హౌస్‌లో ఎన్. టి. రామారావుగారిని మాట్లాడనీయకుండా చేసిన పరిస్థితిని మరచిపోయి వాళ్లు ఈవిధంగా మాట్లాడితే ఎలా? అధ్యక్షా, నేను టెక్నికాలిటీస్ గురించే మాట్లాడుతున్నాను. ఈనాడు ఇక్కడ వున్న విద్యాధర్‌రావుగారు, ముందు కుర్చీలలో కూర్చున్న తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లందరూ కూడా ఇదే హౌస్‌లో ఆనాడు ఎన్.టి.రామారావుగారిని మాట్లాడనీయకుండా చేసిన విషయాన్ని మరచిపోయి మళ్లీ ఈరోజు ఈవిధంగా మాట్లాతున్నారంటే ఇక ఏమి చెప్పాలి.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా '' షేమ్ షేమ్ '' అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.)

ఈరోజు క్షమాపణ చెప్పవలసింది నేను కాదు. ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి చెందిన రైతులకు తానిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోయారు కాబట్టి ఈ రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమంత్రిగారే క్షమాపణ చెప్పాలి. ఆ క్షమాపణ చెప్పే కార్యక్రమం జరిగేలా చూడమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మొన్న జరిగినటువంటి విషయాల గురించి ఈరోజు చర్చ చేస్తున్నారు. ఇప్పటికే చాలా సమయం గడిచిపోయింది. దాదాపుగా రెండు గంటల సమయం వృధా అయింది. అయితే మొన్న జరిగిన విషయంలో మా పార్టీ అభిప్రాయాన్ని ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నాము. డెమోక్రటిక్ సిస్టంలో మనకు సంబంధించిన విషయాలు, ప్రజలకు సంబంధించిన విషయాల గురించి మాట్లాడుకోవడానికి, చర్చించడానికి ఈ సభ వుంది. ఈ సభలో మనం అనేక రకాలుగా నోటీసుల ఇచ్చి ఆయా అంశాల గురించి చర్చించడానికి అవకాశం వుంది. మనం నివేదించిన విషయాలపై కొన్ని సార్లు ప్రభుత్వం నుంచి స్పందన రానపుడు ఇతర మార్గాల ద్వారా మన అభిప్రాయాన్ని తెలియజేయడానికి మనకు అవకాశం వుంది. అదే రకంగా ఈ సభలో ఇష్యూస్‌ను రెయిజ్ చేసినపుడు ఇతర సభల విషయాలను మనం కోట్ చేస్తుంటాం . అలాగే ఇతర రాష్ట్ర

ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలు తదితర వాటిని ఇక్కడ కోట్ చేస్తుంటాం . ఇతర రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు చేసిన విధంగా మీరు కూడా కార్యక్రమాలు చేపట్టండి, ఆవిధంగా నిర్ణయాలు చేయండని మనం ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు గాని ఆమేరకు ఖచ్చితంగా చేసి తీరాలి, చెప్పి తీరాలని పట్టుబట్టడానికి అవకాశం లేదు. మన మాట్లాడిన విషయాలన్నింటినీ ప్రజలు వింటారు. ప్రభుత్వాన్ని మనం నిలదీసినపుడు ఎవరెవరు ఏమి మాట్లాడారు, ఎంతవరకు దీంట్లో న్యాయం వుంది, ప్రభుత్వం చేస్తున్న దాంట్లో, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో వాస్తవం వుందా లేదా అనే దాని గురించి ప్రజలే ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తారు. అల్టిమేట్‌గా వాళ్ల దగ్గరకే వెళతాము మనమంతా. ప్రభుత్వం చేసే తప్పులను ప్రజల దృష్టికి తీసుకొచ్చి వాటిని ఎత్తి చూపడానికి, అదే విధంగా ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడానికి ఈ సభ వుంది. అంతే గాని మీరు ఖచ్చితంగా ఇది చేయాలని చెప్పే అవకాశం లేదు. ఇక్కడి ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు కూడా ఇంప్లిమెంటు చేయాలని మనం చెప్పజాలం . అధ్యక్షా, మొన్న జరిగిన ఇన్సిడెంట్‌కు సంబంధించి మమ్ములను మీ ఛేంబర్‌లోకి పిలిచారు. కాంగ్రెస్ వాళ్లను కూడా పిలిచారు. వాళ్ల కోసం చాలా సేపు వెయిట్ చేశాం, తర్వాత కాంగ్రెసపార్టీకి చెందిన శంకరరావుగారు వచ్చారు. ఆయన రాగానే మేము ఈ పని మీద రాలేదు, వేరే పని మీద వచ్చామని చెప్పి వెళ్లిపోయారు. అలాగే మిగతా వాళ్లు కూడా వచ్చి వెళ్లారు. ఆ తర్వాత రఘువీరారెడ్డిగారు వచ్చి మా నిర్ణయం ఇది అని చెప్పి వెళ్లారు. దాని ప్రకారం మీరు ఈ సభలోకి వచ్చి యాక్ట్ చేశారు. మీరు కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేసిన తర్వాత జరిగిన సంఘటనను మనం మొన్ననే ఖండించడం జరిగింది. మా పార్టీ తరపు ఇచ్చే సలహా ఏమంటే, మొన్న జరిగిన సంఘటనలో మెంబర్స్ ప్రవర్తన గాని, మీడియా పర్సన్స్‌పై జరిగినటువంటి దాడి గాని, అదే విధంగా మెంబర్స్‌పై జరిగిన దాడి వీటన్నింటినీ పరిశీలించి నిగ్గు తేల్చడానికి మనకున్నటువంటి ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయండి. ఈవిధంగా రెఫర్ చేయడం ఇబ్బంది అనుకుంటే సభ ఒక రెజల్యూషన్ పాస్ చేసి ఎథిక్స్ కమిటీకి పంపిస్తే, కాంగ్రెస్ వాళ్లు చెబుతున్న విషయాలు, జరిగినటువంటి విషయాలను దాని ముందు చర్చించి ఒక ముగింపుకు వస్తే బాధ్యులైన వారిమీద చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఆవిషయాన్ని ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయండి. ఇప్పటికే రెండు గంటల సమయం వృధా అయింది. చర్చను క్లోజ్ చేసి రెగ్యులర్ ఎజెండాకు వెళ్లాలని మా పార్టీ తరపున సలహా ఇస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్ గారూ, నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లదలుచుకోలేదు. లీడర్ ఆఫ్ అపోజిషన్ అయిన రాజశేఖర్‌రెడ్డిగారిని ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగదలుచుకున్నాను. వారు ఇంతకు ముందు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. మేము చాలా ప్రధానమైన సమస్యపైన చర్చ పెట్టాం, దానిపై ప్రభుత్వం నుంచి సమాధానం కావాలని పట్టుబట్టామన్నారు. ప్రభుత్వాన్ని అడిగే హక్కు వాళ్లకు వుంది, అందులో తప్పు లేదు. ముఖ్యమంత్రిగారు ఈ అసెంబ్లీ ఆవరణలోనే వున్న తన ఛేంబర్‌లో వున్నారు, వారే వచ్చి దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుందని మేము భావించాం, వారు ఛేంబర్‌లో వుండి కూడా సభలోకి రాలేదు కాబట్టి మమ్మల్ని ఎప్పుడైతే సస్పెండ్ చేశారో అప్పుడు మేము ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లాలనుకున్నామని వారు చెప్పారు. మినిస్టర్స్ గాని, ముఖ్యమంత్రిగారు కాని ఇక్కడ లేనపుడు సహజంగా వాళ్లు(ప్రతిపక్షాలు) డిమాండ్ చేస్తారు, మంత్రులే సమాధానం చెప్పాలని, ముఖ్యమంత్రిగారే దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తుంటారు. ఎన్నో సందర్భాలలో ఆవిధంగా చేశారు కూడా. కాని వీళ్లు ఆ పద్ధతిని వదలిపెట్టి , ఇక్కడ మాకు సమాధానం రాలేదు కాబట్టి , ముఖ్యమంత్రిగారు తన ఛేంబర్‌లో వున్నారనే విషయం తెలిసి – మేము ఖచ్చితంగా ఆయనను హౌస్‌లోకి తీసుకొస్తామనే ధోరణిలో మీరంతా వెళ్లారు. అధ్యక్షా, మాకోసం కాకపోయినా ఈ రాష్ట్ర ప్రజలకు వాళ్లు క్లారిఫికేషన్ ఇవ్వాలి. వాళ్లు సస్పెండ్ అయ్యారు, ఆ సస్పెన్షన్‌కు దారితీసిన పరిణామాలను మనం డిస్కస్ చేసుకున్నాం. మీ ఛేంబర్‌లో ఎన్నో విధాలుగా వాళ్లను రిక్వెస్ట్ చేశాం. ఇప్పటికే చాలా సేపు అయింది ఇంకా బెల్ కాలేదు, ఏదో ఒకటి చెప్పండి, మీకు జీరో అవర్‌లో ఏవిధంగా సమాధానం వస్తుందనే విషయం కూడా చెప్పాం . అగ్రికల్చర్ డిమాండ్స్ మీద చర్చ జరుగుతోంది, ఇది కూడా రైతులకు సంబంధించిన అంశమే గాబట్టి అగ్రికల్చర్ మినిస్టర్‌గారు తమ రిప్లైలో ఆ విషయాన్ని కూడా ప్రస్తావిస్తారు, ప్రభుత్వపరంగా ఏమి నిర్ణయం తీసుకోవాలో ముఖ్యమంత్రిగారు, మేమంతా కూర్చుని మాట్లాడుకుని దాన్ని అగ్రికల్చర్ మినిస్టర్‌గారి రిప్లైలో చెప్పిస్తామని మీ ఛేంబర్‌లో నేను వాళ్లకు చెప్పాను. అయినప్పటికీ వాళ్లు వినకుండా ఒక స్టాండు తీసుకున్నారు, తర్వాత సస్పెండ్ అయ్యారు.

అటు పిమ్మట ముఖ్యమంత్రిగారి ఛేంబర్ దగ్గరకు " ఏడి ముఖ్యమంత్రిగారు" అని బెదిరించే విధంగా బిగ్గరగా మాట్లాడుకుంటూ వెళ్లారు. ఈ విషయాన్ని నేను చెప్పడం లేదు, అన్ని పత్రికలు వ్రాశాయి. ఇంతకు ముందు మా విద్యాధర్‌రావుగారు వాటిని చదివి వినిపించారు.

ఉ.10.40

అధ్యక్షా, మా ముఖ్యమంత్రిగారికి ఆలోచన రావడం వలన గాని లేకుంటే ఇక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోడానికి వచ్చారు. ఇన్ కేస్ ముఖ్యమంత్రిగారు అక్కడే వుండివుంటే వీళ్ల ఇమ్మెడియట్‌గా, ఎమోషన్‌ల్‌గా వెళితే ఏమౌతుంది? మనం హ్యూమన్ బీయింగ్స్ కాబట్టి ఎమోషన్ వుంటుంది. వారు ఎటువంటి వారో అందరికి తెలుసు. నేను తరువాత మార్షల్స్‌ను కనుక్కున్నాను ఏమి జరిగిందని. ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు ఛేంబర్‌లో వుండి, ఈయన అదే ప్రవర్తన చేస్తుంటే, ఏదైనా అక్కడ క్రియేట్ చేసినట్లయితే ఈ శాసనసభయొక్క పరువు, మన పరువు ఏమౌతుంది? మన రాష్ట్రం గురించి ప్రజలు ఏమనుకుంటారు? ఈ దేశంలోని ప్రజానీకం ఏమనుకుంటారు? ఈ ప్రజాస్వామ్యానికి విలువ వుంటుందా? మీరు ఖచ్చితంగా ఈ శాసనసభలోనే డిమాండ్ చెయ్యాలి. ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా ఇక్కడకు రమ్మనమని, జవాబు కావాలని మీరు డిమాండ్ చేయండి. మీరు ఎన్నో సందర్భాలలో గాంధీ విగ్రహం దగ్గరకు వెళ్లారు. అక్కడే ధర్నా పెట్టుకోండి, లేదా బయట ఎక్కడన్నా కూర్చొని ధర్నా చేయండి. అంతే తప్ప ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌కు దూసుకుంటూ వెళ్లి, రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో ముఖ్యమంత్రి ఎక్కడ, ఎక్కడికి పోయాడని అడగడం ఏమైనా పద్ధతా? అధ్యక్షా. దీనిని ఏమంటారండి? ముఖ్యమంత్రిగారు ఛాంబర్‌లోనే వుంటే, వీళ్లు చేసిన సీన్‌కు దయచేసి క్లారిఫై చేయవలసిందిగా మీ ద్వారా నేను వారిని రిక్వెస్టు చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : వరల్డ్ వాటర్ డే డిస్కషన్ కొరకు అని వారు వచ్చారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వారు దానికోసమే యిక్కడకు వచ్చారు. వరల్డ్ వాటర్ డే డిస్కషన్ కొరకు సభలోకి రాకుండా రూములో వుంటే, వీళ్లు అదే స్పీడులో వెళ్లినట్లయితే, వీళ్లు ఎందుకు వచ్చింది, ఏమి జరిగింది ముఖ్యమంత్రిగారికి అర్థం అయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు, మినిస్టరు గారు మీటింగులో వున్నారు. ఈయన మొన్ననే ఒక లెటర్ తీసుకువచ్చారు. వాళ్లు పిటీషను యిస్తే, ఎందుకు యిచ్చారో కూడా తెలియదు అధ్యక్షా. మళ్లీ తరువాత రోజు వస్తే ఏదో వచ్చింది అనుకునేవాళ్లు, మీరు ఎందుకు రాలేదు అని గొడవపెట్టి, దౌర్జన్యం చేస్తే పరిస్థితి ఏ విధంగా వుండేదో, ఏ విధమైన సీన్ వుండేదో ఒకసారి క్లారిఫై చేయవలసి వుంది.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, నన్ను క్లారిఫై చెయ్యమని దేవేందర్ గౌడ్ గారు అడిగారు. వారు అభూతకల్పనలతో, వారి మనసులో వున్నటువంటి ఆలోచనలతో ఎంతో మందిని గురించి ఎన్నెన్నో ఆలోచనలు చేస్తూ వుంటారు. వారి ఆలోచనలన్నింటిని సభ ముందు వుంచడం జరిగింది. వారి ఆలోచనా శక్తికి నా హృదయపూర్వకమైన జోహార్లు. ఏమిటండీ, వారు మాట్లాడే విధానం? మీరు కావాలంటే ఎంక్వయిరీ పెట్టించండి. సెక్యూరిటీ వాళ్లు ఎలౌ చేస్తేనే నేను లోపలకు పోయాను. నన్ను తప్ప, మా పార్టీ సభ్యులనెవరినీ ఎలౌ చేయలేదు. నేను సెక్యూరిటీ వాళ్లు ఎలౌ చేస్తే లోపలకు వెళ్లానో, తోసుకొని పోయానో అడగండి. రెండవది నేను లోపలకు వెళ్లిన తరువాత ముఖ్యమంత్రిగారి తలుపు దగ్గర ముఖ్యమంత్రిగారు వున్నారా, లేదా అని అడిగానో, లేదో మీరు కూడా ఎంక్వయిరీ చేయించండి. నాకు ఎటువంటి అభ్యంతరము లేదు. నేను ఒక్కడినే కాదు, అధ్యక్షా, అక్కడ చాలామంది సెక్యూరిటీ స్టాఫ్, మార్షల్స్ వున్నారు. ముఖ్యమంత్రిగారి గురించి నేను ఎప్పుడూ, పొరపాటున కూడా అమర్యాదగా మాట్లాడలేదు. 25 సంవత్సరముల నుంచి ఆయన, నేను రాజకీయాలలో వున్నవాళ్లం . ఇప్పటివరకు నే ను 8 సార్లు చట్టసభలకు ఎన్నికయ్యాను. చట్ట సభలలో ఏ విధంగా ప్రవర్తించాలి, అధికారులతో, ప్రభుత్వ అధికారులతో, మంత్రులతో, ముఖ్యమంత్రులతో, రైతులతో, రైతు కూలీలతో ఏవిధంగా ప్రవర్తించాలి నాకు బాగా తెలుసు. ఎంత చిన్నవాడికైనా, పెద్దవాడికైనా

మర్యాద యిచ్చే విషయాన్ని దేవేందర్ గౌడ్ గారి దగ్గర నుండి నేర్చుకోవలసిన అవసరం నాకు ఏమీ లేదు. మా సభ్యులను గురించి మమ్ములను గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి అయినా పొరపాటున కూడా ఏ ఒక్కరి పైన అయినా చెప్పు తీసుకొని వేసిన ఘటన మీరు చెప్పగలుగుతారా? చెప్పలేరు. అందుకే నేను ఆయనకు క్లారిఫికేషన్ యివ్వదలచుకోలేదు. స్పెసిఫిక్‌గా ఆయన అడిగారు కాబట్టి చెబుతున్నాను. మేము యిక్కడ సస్పెండ్ అయిన తరువాత, the way we were suspended was a little hasty. దాని గురించి డిటెయిల్స్‌కి ఏమీ పోను. It was hastily done. రామకృష్ణుడిగారికి కాని, దేవేందర్ గౌడ్ గారికి కాని, ఎవరికైనా జనరల్‌గా అనిపిస్తుంది. ఇటువంటి ప్రధానమైన సమస్యలలో we will be given enough opportunity to speak. మిగిలిన లీడర్స్ అందరికీ అవకాశం యిస్తారు. దాని తరువాత మమ్ములను ఇది పద్ధతిగా లేదు, ఏమి చేస్తున్నారు అని అంటారు. దాని తరువాత కూడా ఇది తప్పనిసరి అయిపోయి రిజల్యూషన్ మూవ్ చేయడం జరుగుతుంది. ఇది చాలా ప్రధానమైన అంశం. ముఖ్యమంత్రిగారు పక్కన వున్నారు. సభకు పిలిపించండి అని అడిగాము. మీరు కావాలంటే రికార్డ్సు చెక్ చేయండి. ముఖ్యమంత్రిగారిని సభలోనికి రమ్మనమని ప్రాధేయపడ్డాం . అయినా ముఖ్యమంత్రిగారు రాలేదు. Very hastily we were suspended. అధ్యక్షా, మమ్మల్నందరినీ హేస్టీగా సస్పెండ్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగారు సభకు నాయకుడు. తెలుగుదేశం పార్టీకే కాదు, మా అందరికీ కూడా ముఖ్యమంత్రిగారు నాయకుడు. మీకు తెలియక పోతే, తెలుసుకోండి. నాయకుడా, కాదా? మీరు ఒప్పుకోరా దానికి? మీరు ఒప్పుకోనంటే ఎట్లా? తెలుగుదేశం పార్టీకి సంబంధించి, మీమీ అసెంబ్లీ సిగ్మెంట్‌లలో ఇన్‌ఛార్జ్‌లు వున్నారు. వాళ్ళు, మేము కదా మీటింగులు ఏర్పాటుచేసుకునేది. అటువంటి నాయకుడి దగ్గరకు మేము రిప్రజెంట్ చేయడానికి పోవడం తప్పు అవుతుందా? మేము విషయాలు చెప్పడం తప్పు అవుతుందా? మేము సస్పెండ్ అయినా బాధలేదు. రైతాంగం గురించి ఎన్ని అవమానాలు ఎదురైనా , సస్పెండ్ అయినా బాధలేదు కాని అక్కడకు పోయి, ముఖ్యమంత్రిగారికి చేతులు జోడించి, విన్నవించి, ఒక లక్ష రూపాయలు రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించమని అడగడానికి వెళ్ళామని చెప్పి దేవేందర్ గౌడ్ గారికి క్లారిఫికేషన్ యిస్తున్నాను మహానుభావా.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, తమరి ద్వారా ఒక క్లారిఫికేషన్ అడగదల్చుకున్నాను. దురదృష్టకరమైనది ఏమంటే చర్చ మొత్తం పక్కకు వెళ్ళిపోయింది, వాదోపవాదాలు అయిపోయినవి. తమరి ద్వారా మనవి చేయదల్చుకున్నది ఏమంటే ఇటువైపు వున్న పెద్దలు సభ బయట, లోపల జరిగిన విషయాల గురించి చెప్పారు. మీరు ఛైర్‌లో వున్నారు. నన్ను పిల్చినప్పుడు అన్ని విషయాలు తమరు చెప్పారు. నేను అటువైపు వెళ్లను. దేవేందర్ గౌడ్ గారు స్టేట్‌మెంట్ విషయమని అంటే మాట్లాడతామని చెప్పారు. ఇప్పుడు వున్న ప్రధానమైన సమస్యను పక్కకు పెట్టి వాదోపవాదములు జరిగినవి. 70 శాతం ప్రజల సమస్య పక్కకు వెళ్ళిపోయింది. మైక్‌ను వాడుకొని, జరగని సంఘటనలు జరిగినట్లుగా వున్నాయో, లేవో ఒకసారి రికార్డ్సు పరిశీలన చేయండి. మీరు ఈ సభకు సంబంధించి సోల్ కస్టోడియన్. మీకు ఏదైనా చేయడానికి వీలుంది, పరిశీలించండి. మైకులో వచ్చిన విషయాలన్నీ రికార్డ్సులో వున్నవి. జరిగిన విషయాలన్నీ మీరు బయట తెలుసుకుంటే, మీకు తెలుస్తుంది. మీరు విషయాలు తేల్చండి.దాంట్లో సత్యాలు, అసత్యాలు ఎన్నున్నాయో తెలుస్తుంది. బాధ్యత కలిగిన మంత్రులు కూడా అసత్యాలు మాట్లాడితే కరెక్ట్ ఎలా అవుతుంది. నేను బయటకు వెళితే, మాకు సంబంధించిన వాళ్ల చెబుతున్నారు. ఇంత పెద్ద దౌర్జన్యం చేసినట్లు కనిపిస్తుంది. చూడడానికి ఎలా చిత్రీకరించారు అని అంటున్నారు. ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారికి సంబంధించినటువంటిది. ఏ రకంగా, ఎవరూ కూడా దౌర్జన్యం చేయరాదు. కాని నాకు ఒక అనుమానం వస్తుంది. నిన్న ఇక్కడ సస్పెండ్ అయిన తరువాత కొంతసేపు అక్కడ కూర్చుంది నిజం . నేను కూడా కూర్చున్నాను. దానికి నేను కాదనడం లేదు. కాని అంతమంది ఎం.ఎల్.ఏలు లోపలకు వస్తుంటే, వారు లోపలకు రావడాన్ని ఏదో ఒక పద్ధతిలో మీడియాలో బంధించాలని, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళు లోపలకు వస్తుంటే, వాళ్ల మీద దాడి జరిగింది నిజం కాదా అమ్మా? మా టీవి వాళ్లను, ఈటీవి వాళ్లను, తేజ టీవి వాళ్లను కొట్టింది నిజం కాదా? ఇవన్నీ జరిగిన సంఘటనలే కదా. వీళ్ల దృష్టికి అవి ఎందుకు రాలేదు?

ఉ. 10.50

అధ్యక్షా, ఇవన్నీ జరగిన సంఘటనలే కదా. వీరి దృష్టికి అవి ఎందుకు రాలేదు? నాకు అర్థం కానిది ఏమిటంటే, ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళితే కొట్టడానికి వచ్చారు అని అనుకున్నారు. మరి నిన్న గవర్నరు గారి దగ్గరకు వెళ్లి కలిసారు కదా, దానిని ఏమనుకోవాలి? మిమ్ములను కలవడానికని ఎందుకు అనుకోరు? ప్రతి విషయానికి నానా అర్థాలు తీయడం మంచిది కాదు. గవర్నరు గారిని రిప్రసెంట్ చేయడానికి వచ్చినట్లుగానే, ముఖ్యమంత్రి గారిని కూడా రిప్రజెంట్ చేయడానికి వచ్చారని ఎందుకు అనుకోరు? దౌర్జన్యానికి వచ్చారు, దాడికి వచ్చారు అని అనడం సరైనది కాదు. ఏ పద్ధతిలో చేస్తే బాగుంటుందని మీరు దయచేసి ఒక కన్‌క్లూజన్‌కి రండి. మీ ఛాంబర్‌లోకి అందరినీ పిలవండి, పిలిచి ఒక కన్‌క్లూజన్‌కి రండి.

SRI ASADUDDIN OWAISI: MADAM SPEAKER, It is the fact that the ........

మేడమ్ స్పీకర్: మళ్లీ ఎందుకండీ ఆ సబ్జెక్ట్, why do you want, that everybody knows. మళ్లీ సబ్జెక్ట్‌లోకి వెళ్తే ఎట్లా అండి. I didn't allow him, I didn't allow the Minister also.

( అంతరాయం)

నేను అలవ్ చేస్తాను, నోటీస్ ఇవ్వండి then you can discuss thoroughly. After Narasimhaiah, your can speak.

శ్రీ యం . నరసింహులు: అధ్యక్షా, నేను ఒక దళిత శాసనసభ్యుడను. నేను కనీసం నా వివరణ కూడా ఇవ్వనివ్వకుండా ఏ విధంగా అడ్డగిస్తున్నారో చూడండి. దళితుల పట్ల వీరికి వుండే ఆలోచన ఏమిటో దీనిని బట్టి అర్థం అవుతుంది. నేను ఒక పేద వర్గానికి సంబంధిన శాసనసభ్యుడను. నేను కూడా 5 సార్లు గెలిచాను. రాజశేఖర రెడ్డి గారు పెద్దవారు, వారి పెదవి రీత్యా అయినా పెద్ద గుణం వస్తుందని అనుకున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నన్ను మాట్లాడమంటే , నేను మాట్లాడాతాను. నేనేమి తప్పులు మాట్లాడను, ఎవరికీ అన్యాయం చేయను, అన్యాయం చేసే శక్తి కూడా నాకు లేదు. ఈ వ్యవస్థలో చాలా చిన్న అణగదొక్కబడ్డ జాతి నుండి వచ్చిన వాడిని. దయచేసి నన్ను రెండు నిముషాలు మాట్లాడనివ్వండి.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వారు వచ్చే శాసనసభకు ఆయన రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో రారు. ఇక వారి పని అయిపోయింది. అంతవరకు గ్యారంటీ ఇవ్వగలను. నేను ఒక పేద వాడిని. నేను కూడా 5 సార్లు గెలిచాను. ప్రజలకు, పేద వర్గాల వారికి, అట్టడుగు వర్గాల వారికి, అణగారిన వర్గాల వారికి ఈ రాష్ట్రంలో నేనంటే ఏమిటో తెలుసు. పేద ప్రజలకు సేవ చేసి గెలుస్తూ వచ్చాను. నా నైతిక విలువల గురించి పెద్దలు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు. నేను ఒక విషయం చెబుతాను. 1978లో రాజశేఖర రెడ్డి గారు రెడ్డి కాంగ్రెస్ లో గెలిచి ఇందిరా కాంగ్రెస్‌లో పదవి తీసుకున్న ఘనత ఆయనకే దక్కింది. నేను వోటర్లను బట్టి గెలవ లేదు, వెరైటీ ఆఫ్ లాండ్స్ కబ్జా చేసి నేను గెలవ లేదు. ఏ పేద వాడి పొట్ట కొట్టి నేను గెలవ లేదు. కాని, రాజశేఖర రెడ్డి గారు చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు నాలుగు వందల మందిని పొట్టన పెట్టుకున్న ఘనత వారికే దక్కింది. తరువాత ఎన్. జనార్థన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఏ విధంగా దౌర్జన్యం చేశారో వేరే చెప్పనక్కర లేదు. అప్పుడు

ఒక హౌజ్ కమిటీని వేస్తే అందులో రాజశేఖర రెడ్డి గారు దోషి అని తేలినా కూడా సిగ్గులేకుండా పోటీ చేసిన ఘనత వారికే దక్కింది. అధ్యక్షా, .......

( కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి తమ అభ్యంతరం తెలుప సాగారు)

ఉ.11.00

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఎప్పుడు మాట్లాడినా మేము గమ్మున కూర్చున్నాము . మీరు నాకు అవకాశం ఇచ్చిన తరువాత వారు కూర్చోవడం కనీస బాధ్యత . దయచేసి కూర్చోవాలని వారికి అప్పీలు చేస్తున్నాను . ఒకసారి కాదు Half a dozen times మాట్లాడితే విన్నాము . నా పేరు పదే పదే రెఫర్ చేశారు . ఏ విధంగా జరిగింది చెప్పుతాను . దయచేసి వినండి, కావాలంటే , వారికి అవకాశం ఇవ్వండి? నన్ను చెప్పనీయండి?

(అంతరాయం )

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి (మడకసిర):- నాకు అవకాశం ఇవ్వండి ....

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు :- ఉదయం నుంచి 11 గంటల వరకు కూర్చున్నాము . రెండున్నర గంటలు మీరు చెప్పింది విన్నాం . దయచేసి అవకాశం ఇవ్వండి . నేను ఎవరిని బ్లేమ్ చేయను . వాస్తవాలు చెపుతాను .

(అంతరాయం )

పార్టీ లీడర్సు చూస్తున్నారు . ఏ విధంగా కాంగ్రెసు పార్టీ వారు దౌర్జన్యం చేస్తున్నారో ఇక్కడే అర్థం అవుతున్నది . దయచేసి, ఇప్పటికైనా ఆలోచించండి? ఇది దౌర్జన్యం అంటారా కాదా? దీనిని ఏమంటారో మీరే ఆలోచించుకోవాలి . మీ నాయకత్వాన్ని మీరే చూసుకోవాలి . ....

(ఈ సందర్భంలో కాంగ్రెసు సభ్యులు మళ్లీ పోడియంలోకి వచ్చారు . శ్రీ రఘువీరారెడ్డిగారికి మాట్లాడడానికి అనుమతించాలని డిమాండు చేశారు . )

(అంతరాయం )

మేడమ్ స్పీకరు :- లీడర్ ఆఫ్‌ది హౌసు లేస్తే వద్దు అని చెపుతామండి? ..... తరువాత శ్రీ రఘువీరారెడ్డిగారికి అవకాశం ఇస్తాను .......

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :- పాయింటు ఆఫ్ ఆర్డర్ ..... రూలు 284 వ్యక్తిగత వివరణ గురించి – దాని మీద మాట్లాడతాను . వ్యక్తిగత వివరణ ఇవ్వవచ్చు . రెండున్నర గంటలు సభా సమయాన్ని ఎంతో కన్‌వినియెంటుగా వృధా చేశారని ఆందోళన కలిగిస్తా వుంది . ఈ రెండున్నర గంటలుచర్చ జరిగినా ఇక్కడ వున్న రైతుల గురించి , ప్రజల గురించి ఏమాత్రం ఇకడ చర్చకు రాలేదు . నేను ఒక్కటి అడుగుతున్నాను . నన్ను కూడా పిలువడం జరిగింది ....

మేడమ్ స్పీకర్ :– పిలిచాను ..... చెప్పండి .......

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :– మీరు లోపలికి పిలిచిన తరువాత మీ స్టాండు ఏమిటని అడిగితే నేను చాలా క్లియర్‌గా చెప్పాను . రైతులు ఈరోజు చాలా కష్టాల్లో వున్నారు . నాలుగైదు సంవత్సరాలుగా చాలా కష్టాల్లో వున్నారు . ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి? హోం మినిష్టరుగారు మీరు మంచి పేరు తెచ్చుకోండి? ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లండి, సభలోనే వున్నారు . మాకు ఎటువంటి చర్చ వద్దు, ఏమి వద్దు . ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించండి? అప్పుడు తరువాతి ఎజెండాకు పోవచ్చు అని చెప్పాము . హోం మంత్రిగారు ఏమన్నారంటె, నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడిన తరువాత మళ్లీ మీ దగ్గరికి వచ్చి చెపుతానన్నారు . మమ్మల్ని పిలుస్తారని ఎక్స్‌పెక్టు చేశాము . తరువాత ఇక్కడికి వచ్చాము . ఇందాక చెప్పారు. ప్రెస్ దాడిగాని, ఎంఎల్ఏల మీ ద జరిగిన దాడిగాని లేకపోతే వారు ఆపాదిస్తున్నది .. .... మేము ఏదో చేసినాము అనేది గాని వుంటె, ఎథిక్స్ కమిటికి రెఫర్ చేయండి? దాని మీద ఎటువంటి చర్య తీసుకున్నా కూడా మాకు ఇబ్బంది లేదు . దానికి కట్టుబడి వుంటాము .

(అంతరాయం )

మేము రైతుల కోసం ఇక్కడికి వచ్చాము – ఇక్కడ కూర్చున్నాము . రైతుల కోసం జైలుకు అయినా పోవడానికి తయారుగా వున్నాము . జడిసేదిలేదు, భయపడే సమస్య లేదు .....

(అంతరాయం )

Let me complete.

మేడమ్ స్పీకరు :– శ్రీ రాజశేఖరరెడ్డిగారు సబ్జెక్టులోకి పోతే ఎలా చేయలేదు . ఐ విల్ నాట్ ఎలౌ యు . లోపల నా చాంబర్‌లో ఏమి జరిగింది అనేదానిపై చెప్పారు ....... కాని, మీరు ఏ మంత్రిగారిని , సభ్యుడు గాని మెన్షన్ చేయలేదు . నా చాంబరులో ఏమి జరిగింది అని చెప్పేటప్పుడు నేను రఘువీరారెడ్డిగారు వచ్చారని చెప్పాను . అప్పుడు మీరు ఏమన్నారంటె, నాకు అవకాశం ఇవ్వమంటె ఇచ్చాను . మీరు చెప్పారు .....మళ్లీ సబ్జెక్టులోకి పోతే, మిగతావారికి కూడా అవకాశం ఇవ్వాలి . రాజశేఖరరెడ్డిగారు How can I allow him? జరిగింది అంతా చెప్పారు .....

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:– మేడమ్, మీకు అప్పీలు చేశాము మేము . మనమంతా, వ్యక్తిగతంగా , మాట్లాడాము . నర్సిములు కూడా మాట్లాడారు . ఆ విషయంలోకి పోదల్చుకోలేదు . ఇక్కడ కూర్చున్న మెంబర్లు, కూర్చున్న ప్రతిపక్షాల వారు రైతాంగం యొక్క సమస్యలు పరిష్కారం కోసం కూర్చున్నాము . వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? లేదా?

MADAM SPEAKER ; I will not allow ........ పోడియంలోకి వస్తారా? ....

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :– నేను వ్యక్తిగతమైన విషయాలు మాట్లాడడం లేదు . ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి మీరు . రైతుల కోసం వచ్చాము మేము . మీరు ఇస్తారా లేదా......

మేడమ్ స్పికరు :– ముఖ్యమంత్రిగారిని మాట్లాడనీయడం లేదు మీరు ........

(ఈ సందర్భంలో కాంగ్రెసు సభ్యులు పోడియంలోకి వచ్చి ''ఎక్స్‌గ్రేషియా కావాలి'', ''రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి'' అని నినాదాలు చేశారు.)

ఉ.11.10

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను కోయతున్నాను . ఫోర్ లీడర్సును కోరుతున్నాను . ఇది మంచిది కాదు . నర్సింహయగారు మీరు మాట్లాడారు . రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు . ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడారు . ఒక హౌసు లీడరుగా నేను , ముఖ్యమంత్రిగా మాట్లాడతాను అంటె, ఈ విధంగా గొడవచేయడం మంచిది కాదు . ఇది ప్రజాస్వామ్యమో, అప్రజాస్వామ్యమా మీరే తెల్చుకోవలసిన అవసరం వుంది మీకు తెలియచేసుకుంటున్నాను . దీ న్ని రౌడీయిజం అంటారా, గూండాయిజం అంటారా? క్రిమినల్ ఎటిట్యూడ్ అంటారా? ఏదో మీరు ఆలోచించాలి . ఇది మంచిది కాదు . అందుకు అప్పీలు చేస్తున్నాను . దయచేసి, కూర్చోండి . నేను చెప్పేది వినండి . ..... మీ ఇష్టం వచ్చినట్లు చేయండి?

( కాంగ్రెసు సభ్యులు పోడియంలో నినాదాలు చేస్తూనే వున్నారు . )

శ్రీ వై. రామకృష్ణుడు :- రాజశేఖరరెడ్డి గారు చాలా నీతులు చెప్పడం జరిగింది . చాలా సంస్కారా లు మాట్లాడారు. ఇంతకు ముందు మాట్లాడిన తరువాత, లీడర్ ఆఫ్‌ది హౌసు సమాధానం చెప్పాలి . ప్రతిస్పందించాలని లేస్తే.... లీడ ర్ ఆఫ్‌ది హౌసు ఏమి మాట్లాడతారోనని భయంతో ప్రభుత్వం మాట్లాడకుండా చేయడం ఇది దౌర్జన్యం కాదా? ఇది ఎక్కడి సంప్రదాయం? లీడర్ ఆఫ్‌ది హౌసు మాట్లాడిన తరువాత, తెలుసుకున్న తరువాత స్పందిస్తే బాగుంటుంది . ఇప్పటికే మూడు గంటలు అవుతున్నది . ఈ ఇష్యూను ప్రొలాంగ్ చేయకూడదు . దౌర్జన్యం చేయడం కాదు . మీరు నోటీసు ఇవ్వండి? మీ నోటీసుకు సమాధానం చెపుతాము . రైతుల గురించి జైలుకు వెళతామంటున్నారు – దాని గురించి కాదు వీళ్లు జైలుకు పోయేది – వీళ్ల రాజకీయాల గురించి జైలుకు వెళతామంటున్నారు . మునుగుతున్న పడవను మళ్లీ బాగుచేసుకోవాలని ఆలోచన తప్ప మరొకటి కాదు . లీడర్ ఆఫ్ ది హౌసు మాట్లాడుతున్నారు ..... మాట్లాడనీయండి? తరువాత దీనిపై మాట్లాడవచ్చు . వారు మాట్లాడడానికి వీలు లేదు– మా నాయకుడు , మేమే మాట్లాడాలనే తీరులో ప్రవర్తించడం అంటె ఇంతకంటె దౌర్జన్యం వుండదు . ఈ శాసనసభలో, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వుంది . I appeal to the Leader of the Opposition to call back their Members and listen whatever the Leader of the House says.

(అంతరాయం )

(కాంగ్రెసు సభ్యులు పోడియంలో వుండి ''ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'' అని నినాదాలు చేశారు . )

ఉ.11.20

(''పత్తి రైతులను ఆదుకోవాలి'', ''శనక్కాయల రైతులను ఆదుకోవాలి'' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

(డా. ఎన్.జనార్దన్ రెడ్డి నుండి అంతరాయం )

( ‘‘ బియ్యం రెడ్డి డౌన్ డౌన్, బియ్యం రైతులను ఆదుకోవాలి, వీ వాంట్ ఎక్స్‌గ్రేషియా ’’ అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : I am appealing to the entire opposition leaders దయచేసి లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను అడుగుతున్నాను, వారి సభ్యులను వెనక్కి పిలవమని. ఆయన అంటున్నారు ప్రజాస్వామ్య విలువల గురించి. ఒక లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా, ముఖ్యమంత్రిగా చెపుతున్నాను, నేను చెప్పేది వినవలసిన బాధ్యత వారి మీద కూడ ఉంది. ఏ మాత్రం ప్రజాస్వామ్యం మీద ప్రతిపక్షనాయకుడికి నమ్మకం ఉన్నా, వాళ్ల మెంబర్స్‌ను వెనక్కి పిలవాలి. ఇది మంచి పద్ధతి కాదు . వాళ్ల యొక్క మెంబర్స్‌ను వెనక్కి పిలవలసిందిగా కోరుకుంటున్నాను.

(కాంగ్రెస్‌కు చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరే కూర్చొని ‘‘ఉయ్ డిమాండ్ ఎక్స్‌గ్రేషియా‘‘ అంటూ నినాదాలు చేయసాగారు)

(శ్రీ పి. రాములు నుండి అంతరాయం )

( ‘‘ ఓహో, ఓహో ’’....... ‘‘ దగాకోరు ప్రభుత్వం నశించాలి ’’, ‘‘ మోసకారి ప్రభుత్వం నశించాలి, దివాళాకోరుతనపు ప్రభుత్వం నశించాలి ’’ , ‘‘ టి.డి.పి. అంటే Temporary Development Party " ‘‘ రైతుల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి ’’ అంటూ కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి ) మీరు అయిపోతారు. మీరు అధికారంలోకి రాలేరు.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : కూర్చోండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడబోతున్నారు....ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ . కోఆపరేట్ చేయండి..

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి) : ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి, మేము వెళ్లి కూర్చొంటాం .

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారూ .......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, I am appealing the Opposition Leader......

(‘‘ఉయ్ డిమాండ్ ఎక్స్‌గ్రేషియా‘‘ అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంటూ తిరిగి అంతరాయం కల్గించసాగారు. )

అధ్యక్షా, నేను చెప్పే దానికి కూడ వినడానికి సిద్ధంగా లేరు వాళ్లు . మీరేమో నాకు టైమ్ ఇచ్చారు. కాని ఎవరెవరు ఏమేమి మాట్లాడుతున్నారో చూడండి. లీడర్ ఆఫ్ ది హౌజ్ లేచి మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటే, వారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో వాళ్లకు తెలియకపోయినా రాష్ట్రానికి అయినా తెలుస్తుంది. మీ నాయకుడు ఈ విధమైన ★★* క్రిమినలైజేషన్ ఏ

* Expunged as ordered by the chair.

విధంగా ప్రోత్సహిస్తున్నాడో తెలుసుకోండి. రాజకీయం చేయడానికే కావాలని ఇదంతా చేస్తున్నారు. ఇది మంచిది కాదు. దయచేసి మీరు కూర్చోండి. నేను చెప్పేది విన్న తరువాత, మీరు మాట్లాడండి. దయచేసి మీరు వెళ్లండి.....

( '' వీ వాంట్ ఎక్స్‌గ్రేషియా '' అంటూ కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి) : అధ్యక్షా........

(''ఉయ్ డిమాండ్ ఎక్స్ గ్రేషియా'' అని కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఎంతసేపండీ ఇలా ? వెళ్లి కూర్చోండి. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

(''ఉయ్ డిమాండ్ ఎక్స్ గ్రేషియా'' అని కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇక్కడి సీన్ చూస్తుంటే బయట కష్టాలు పడుతున్న ప్రజలు, రైతుల కంటే, వీళ్లు కేవలం రాజకీయం చేయడం కోసమే ఇదంతా చేస్తున్నారని చాల సుస్పష్టంగా కనిపిస్తున్నది. వీరికి ఏ విధమైన చిత్తశుద్ధి లేదు. ఎంచేతంటే మన ప్రొసీడింగ్స్ చూస్తే, పొద్దుటి నుండి రాజశేఖర్‌రెడ్డిగారు ప్రొసీడింగ్స్ గురించి చెప్పారు. ఇప్పటి ప్రొసీడింగ్స్ చూస్తే, ముఖ్యమంత్రిగారు చెప్పడానికి లేచారు........

(అంతరాయం )

రెండున్నర గంటలపాటు వాళ్లు అంతరాయం కల్గించిన తరువాత ముఖ్యమంత్రిగారు గవర్నమెంట్ తరపున ఏ విధంగా స్పందించాలో, ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నరో చెప్పడానికి ప్రయత్నించబోతుంటే, రఘువీరారెడ్డిగారికి మీరు అవకాశం ఇచ్చారు. జనరల్‌గా మన రూల్స్ ప్రకారం మన సాంప్రదాయం ప్రకారం లీడర్ ఆఫ్ ది హౌజ్ లేచినపుడు వారికి అవకాశం ఇవ్వాలి. అయినా మీరు ఉదారంగా రఘువీరారెడ్డిగారికి అవకాశం ఇచ్చారు. రఘువీరారెడ్డిగారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు మాట్లాడవలసిన అవసరం ఉంది. కాని వారికి (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి ) ఏ మాత్రం ప్రజాస్వామ్య విలువల మీద చిత్తశుద్ధి, నమ్మకం లేదు. లీడర్ ఆఫ్ ది హౌజ్ ఏమి చెప్పబోతున్నారో కూడ కనీసం వినే సంస్కృతి, సాంప్రదాయం వాళ్లకు ఎందుకు లేకపోతున్నదో మనం ఇప్పుడు ఇక్కడ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. దీనిని కేవలం రాజకీయం చేయడం కోసమే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. వాళ్ల యొక్క ఇంటర్నల్ ఇంటరెస్టు, పార్టీ ప్రయోజనాల గురించే తప్ప, ప్రజాస్వామ్యం గురించి గాని ఈ రాష్ట్ర ప్రజల గురించి కాని, రైతుల గురించి కాని వారికి ఏ విధమైన చిత్తశుద్ధి లేదని చాల సుస్పష్టంగా కనపడుతున్నది.

ఉ11.30

Once again I appeal to the Leader of Opposition and other Floor Leaders to co-operate with the chair and allow the proceedings to take up.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి – '' కాంగ్రెస్ లక్ష్యం, రైతుకు లక్ష '' అన్న నినాదాలు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, మన హౌస్‌ని ఎట్లా కండక్ట్ చేసుకోవాలి, ఏమిటి అన్నది మనం రూల్స్‌లో రాసుకున్నాము. అనేక చట్ట సభలలో జరుగుతున్న విషయాలను చూసి బెస్ట్ సిస్టమ్ మనం అడాప్ట్ చేసుకుంటున్నాము. ఇది కాకుండా ఇంకా బెస్ట్ సిస్టమ్ కావాలంటే దానిని కూడా అడాప్ట్ చేసుకోవడానికి రూల్స్ కమిటీ పెట్టుకున్నాము. ఈ రోజు మనకు ఉన్న ఫారమ్స్‌లో రెయిజ్ చేశారు. రెయిజ్ చేసిన తరువాత వారందరి అభిప్రాయాలు తీసుకున్నారు. మాట్లాడడానికి వారికి ఒకరికి కాదు నలుగురికి అవకాశం ఇచ్చారు. నాలుగు సార్లు అవకాశం ఇచ్చారు. అటు వైపు కూడా ముఖ్యమంత్రి గారు హౌస్ లీడర్ వారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. మేము ఇది ఏమైనా సరే మనం చెప్పేది చెబుదాము, అవతలి వారు చెప్పకుండా చేస్తాము అన్నది ఎవరికీ మంచిది కాదు. కాబట్టి ముఖ్యమంత్రి గారు మాట్లాడతాము అంటున్నారు. మాట్లాడనివ్వండి. మాట్లాడిన తరువాత మీరు ఇంకా తృప్తి పడకపోతే మీరు చేయదలచుకున్నది చేయవచ్చు. ఇది మొదటి సారి కాదు. ఇంతకు ముందు ఈ రకంగా మనం చెప్పేది చెప్పిన తరువాత అవతల సైడ్ మాట్లాడనివ్వడం లేదు అన్న అభిప్రాయం వెళ్లింది. మూడు, నాలుగు సార్లు వెళ్లింది. ఈ రోజు కూడా అదే అభిప్రాయం రాకుండా చూడాలని నేను కాంగ్రెస్ పార్టీ వారికి వారి లీడర్ రాజశేఖర రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు వచ్చి తమ సీట్లలో కూర్చుని ముఖ్యమంత్రి గారిని మాట్లాడనివ్వండి. మాట్లాడిన తరువాత మళ్లీ మీకు మిగతా ఫారమ్స్ ఉన్నాయి. ఆ ఫారమ్‌లో ప్రొటెస్ట్ చేయవచ్చు. ఏది ఏమైనా సరే అవతలి వారిని మాట్లాడనివ్వము అన్న పద్ధతి సరైనది కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు వెళ్లి కూర్చుంటే అందరికీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. అదే సమయంలో దీనికి ఏదో ఒక తెర దించి జనరల్ డిస్కషన్ టేకప్ చేయాలని ఈ సందర్భంగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి – '' రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి '' – 'మోసకారి ప్రభుత్వం, దివాళా కోరు ప్రభుత్వం నశించాలి''అన్న నినాదాలు)

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, వారు చేస్తున్నది చూస్తుంటే సస్పెండ్ కావాలన్నది తప్ప వేరే కాదు. అయితే గవర్నమెంట్ is not prepared because we have raised the incident which had taken place the other day. దానికి సంబంధించినంత వరకు హౌస్ యొక్క ప్రాపర్టీస్‌ని అది కూడా విధ్వంసం చేశారనే ఉద్దేశ్యంతో దాని మీద రెయిజ్ చేయడం జరిగింది. దాని మీద మాట్లాడాము తప్ప మా సైడ్ నుంచి మరొకటి కాదు. ఈ ఇన్సిడెంట్ ఏదైతే బయట జరిగిందో దానిని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయండి. అదే విధంగా మిగతా సభ్యులు కొంతమంది డైరెక్టుగా, ఇన్‌డైరెక్ట్‌గా ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయమన్నారు. రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయమన్నారు. I earnestly request the Speaker to refer the incident which had taken place on Saturday to the Ethics Committee.

MADAM SPEAKER: I refer it to the Ethics Committee.

All the questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తుగల మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు – వ్రాతరూప సమాధానములు

(అనుబంధము -1)

Now Tea break for ten minutes.

(The House then adjourned at 11.35 PM.)

( టీ విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.16 ని.లకు సమావేశమైనది)

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

# సభాకార్యక్రమం

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, స్మాల్ సబ్మిషన్. ఇంతకుముందు హౌస్ అడ్జర్న్ చేశారు. అంతకుముందు చాలామంది మాట్లాడిన తరువాత ,దాదాపు మూడున్నర గంటలు మాట్లాడిన తరువాత , మొన్న జరిగిన యిన్సిడెంట్‌కు సంబంధించి సబ్జెక్ట్‌లోకి పోవద్దని, ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని ఒక కంక్లూజన్‌కు రావడం జరిగింది. అక్కడ యిక్కడ అందరూ మాట్లాడారు. Ultimately a conclusion was drawn to refer the matter to the Ethics Committee. So far so good. మాకు అభ్యంతరం లేదని మేమందరం చెప్పాము. వుయ్ వెల్‌కం యిట్. తప్పకుండా, జరిగిన యిన్సిడెంట్‌కు సంబంధించి ఎవరు తప్పు చేశారో, ఎవరు ఒప్పు చేశారో తెలియడం కొంత అవసరం . Let that Committee go into the details and enquire into the matter. It will be fine. No problem. గౌరవసభ్యులు రఘువీరారెడ్డిగారు చెప్పిన తరువాత మరలా ముఖ్యమంత్రిగారు లేచి అదే సబ్జెక్ట్‌లోకి వెళ్లడం సబబుకాదు. నిన్న గాక మొన్న మేము లేనప్పుడు హౌస్‌లో మాట్లాడిన సబ్జెక్ట్‌లోకి పోకుండా I request the Government to come forward with a

statement on the issue of payment of ex-gratia to the farmers who committed suicide in the state. ఈ ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ఒక స్టేట్‌మెంట్ యివ్వమని చెప్పండి.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎందుకు గొడవ? ఏమి పద్ధతి ఇది? మేము ' అయ్యా, అమ్మా, అక్కా, తల్లీ ' అని అడుగుతున్నాము. రైతులకు సంబంధించి ఎనౌన్స్ చేయమని అడుగుతున్నాము. వారు అలా అరుస్తారు ఏమిటండీ? సమస్య అల్లా ఒక్కటే.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

స్టేట్‌మెంట్ ద్వారా ప్రజలముందుకు వచ్చే రైట్ ప్రభుత్వానికి వుంది. తమ అనుమతితో ఎప్పుడు కావాలంటే అప్పుడు స్టేట్‌మెంట్‌తో ముందుకు రావచ్చు. మీరు కేటగారికల్‌గా రూలింగ్ యిచ్చారు సబ్జెక్ట్‌లోకి పోవడానికి వీలు లేదని. సబ్జెక్ట్‌లోకి మేము పోలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గవర్నమెంట్‌కు ఒక అవకాశం వుంది. ఏ సబ్జెక్ట్ గురించి అయినా, ఎప్పుడైనా మీ అనుమతితో స్టేట్‌మెంట్ యివ్వడానికి ప్రభుత్వానికి అనుమతి వుంది. Therefore, let the Government come forward with a statement on this issue. మొన్న జరిగిన యిన్సిడెంట్‌లోకి పోకుండా తమరు చూడండి. It will solve all the problems. దీనికి సంబంధించి స్టేట్‌మెంట్ యిప్పిస్తే సమస్య పోతుంది. It will be best for the entire House. మేమంతా కోరేది, స్టేట్‌మెంట్ యివ్వమనండి. సమస్య పోతుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నాకు అర్థం కాలేదు. ప్రతిపక్షనాయకుడు ఏమి చెబితే యిమీడియేట్‌గా నేను అదే చేయాలా? ప్రతిపక్షనాయకులందరూ వున్నారు. ఎం.ఎల్.ఏలు వున్నారు. తమరు కూడా అసెంబ్లీలో చాలా కాలంగా వున్నారు. ఎప్పుడైనా యిటువంటి సంఘటన జరిగిందా అని అడుగుతున్నాను. ఒక లీడర్ ఆఫ్ ది హౌస్‌గా మీరు అడినప్పుడు నేను చెప్పే స్వేచ్ఛ ఈ హౌస్‌లో లేదా అండీ? మీ యిష్టప్రకారం ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టడానికా యిక్కడవున్నాను? స్టేట్‌మెంట్ యివ్వమంటే యివ్వడానికా యిక్కడ వున్నాను? ప్రజాస్వామ్యం నాకు లేదు. నాకు ప్రజలు వోట్లు వేయలేదు. మీరు చెప్పింది చేయడానికే ఇక్కడ వున్నాను. అవునా? ఆ మాత్రం మీకు ఓపిక లేకపోతే ఎలా? తమరు రూలింగ్ యివ్వండి. నేను ఉదయం ఎనిమిదిన్నర గంటలకు కరెక్ట్‌గా వచ్చాను. పన్నెండున్నర గంటల వరకు వున్నాను. మొన్న కూడా హౌస్‌లో వున్నాను. నా రూంకి ఎలా వచ్చారో వారికే తెలుసు.

( కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వాళ్లు ఏమి చెప్పినా ఈ హౌస్‌లో వినడానికి తప్ప , కనీసం నేను చెప్పే హక్కు లేదంటే, యిదంతా నాకేమీ అర్థం కావడం లేదు. మొన్న ఏమి జరిగిందో మాట్లాడవద్దు. చెప్పవద్దు, మీకు అధికారం లేదు. ఇదే హౌస్‌లో మేము చెప్పిందే వినాలి. మేము చెప్పిందే చేయాలి. లేకపోతే మీ కథ తేలుస్తాము అంటే, నాకు అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నాయకుడిని ఇంతకుమునుపే అడిగాను. అయ్యా, తమరు ప్రజాస్వామ్య విధానంగా చేస్తున్నారు. చాలా సరతోషం . రాజశేఖరరెడ్డిగారిలో నిజమైన రాజశేఖర రెడ్డి ఒకరు,

యాక్టర్ రాజశేఖరరెడ్డి ఒకరు, ఈ రకంగా యిద్దరు కనబడుతూ వుంటారు. నిజమైన రాజశేఖరరెడ్డి ఆయనలోకి ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఔనండీ, యిదే హౌస్‌లో నన్ను మాట్లాడనివ్వరు మీరు. ఏమంటున్నారు మీరు? ఆయన మాట్లాడవచ్చు. రాజశేఖరరెడ్డిగారు చెప్పింది విన్నాము. నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే ఎలా? నోముల నర్సింహయ్యగారు నాలుగుసార్లు, పదిసార్లు, గంటల తరబండి మాట్లాడడం చూశాము. కావాలంటే రికార్డు చూడండి. వారు ఒకటే చెబుతున్నారు హౌస్‌లో.
మ.12.20

' మేము చెప్పింది మీరు చేయకపోతే ఈ హౌస్‌ను జరగనివ్వము. ఈ హౌస్ జరగడానికి వీలులేదు. మేము చెప్పింది మీరు చేయాలి' అంటున్నారు. ఇదేమి ప్రజాస్వామ్యమో నాకు అర్థం కావడం లేదు. దానికి వంత పాడుతూ యంఐయం, సిపియం వారు సపోర్టు చేస్తున్నారంటే, ఇదంతా ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి 'షేమ్, షేమ్' అని)

మేము బాధపడుతున్నాము. మీ పార్టీకి మా సానుభూతిని తెలియజేసుకుంటున్నాము. అధ్యక్షా, మీముందు ఒకటే పెట్టాలి. మీరు ఆ యిస్యూ క్లోజ్ చేసిన తరువాత మరలా రెయిజ్ చేశారు కాబట్టి విషయం చెప్పవలసిన అవసరం వుంది. నేను ఆరోజు హౌస్‌లో వున్నాను. నా ఛాంబర్‌లో వున్నాను. నా ఛాంబర్‌లో వుంటే .....

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసిన తరువాత మాట్లాడవచ్చా అమ్మా?

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టాలి. ఇది కరెక్ట్ కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసిన తరువాత ఎత్తకూడదు. రిఫర్ చేశారా, లేదా?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: కూర్చోండి. నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు. రాజశేఖర రెడ్డిగారూ, ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు. సియం గారూ, మాట్లాడండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ఈ హౌస్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఏవిధంగా జరిగిందనేది తెలియజేయవలసిన అవసరం వుంది. నేను ఆరోజు హౌస్‌లో వున్నాను. ఉదయం జీరో అవర్ జరుగుతోంది. వారు జరిగిన విషయాలు 20 సార్లు చెప్పారు. నేను కూడా ఏమి జరిగిందో చెప్పిన తరువాత ఎథిక్స్ కమిటీకి పంపించారు. అక్కడ ఎంక్వయిరీ చేస్తారు. నేను ఆరోజు లోపల వుంటే కాంగ్రెస్ ఎంఎల్ఏలు అంతా అక్కడికి రావడం, దౌర్జన్యం చేయడం జరిగింది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, నేను ఒకటే మిమ్మల్ని కోరుతున్నాను. హౌస్ ఆర్డర్‌లో వుంటే నేను మాట్లాడతాను. సభా నాయకుడిగా నాకు అవకాశం యిస్తారో లేదో ప్రతిపక్ష నాయకుడు తెల్చుకోవాలి. ప్రతి ఒక్కసారి లేచి అడ్డం పడడం కరెక్ట్ కాదు. నేను మాట్లాడడానికి అవకాశం లేదంటే ప్రజలు ఆలోచిస్తారు. రైతుల విషయం కావచ్చు, పేదవారి సమస్యలు కావచ్చు, ఏ సమస్య అయినా సరే ప్రతిపక్షం ఒకసారి రెయిజ్ చేసిన తరువాత నేను ఏమి సమాధానం ప్రజల కోసం చెబుతానో, అది వినే పరిస్థితిలో ప్రతిపక్షం లేదంటే , ప్రజల కోసం, రైతుల కోసం ఎవరు వున్నారో, రాజకీయం కోసం ఎవరున్నారో, నాయకత్వ సమస్యల పరిష్కారం కోసం ఎవరున్నారో ఆలోచించవలసిన అవసరం వుంది. మీరు మైక్ యిస్తే, , హౌస్ ఆర్డర్‌లో పెడితే నేను మాట్లాడతాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. ఒక్క నిముషం అవకాశం యివ్వండి.
అమ్మా, మీరు ఒక రూలింగ్ యిచ్చిన తరువాత , ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసిన తరువాత , సభా నాయకుడు దాన్ని ధిక్కరించడం న్యాయమా? ఈ విధంగా జరగవచ్చునా? మీ రూలింగ్‌ను వారు ధిక్కరిస్తున్నారు. మీరు ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారా, లేదా? తమరే క్లారిఫై చేయండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు మూడ్ ఆఫ్ ది హౌస్ చూసి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు. It is well accepted. దానికి ముందు జరిగిన సంఘటనను చూస్తే, ముఖ్యమంత్రిగారు, లీడర్ ఆఫ్ ది హౌస్ నాలుగైదు సార్లు లేచి ' నేను ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. ఏమి జరిగిందనేది నేను చెప్పాలి' అనే పద్ధతిలో ప్రయత్నం చేస్తే గౌరవసభ్యులు వెల్‌లోకి వచ్చి కూర్చున్నారు. మీరు టీ బ్రేక్ యిచ్చారు. టీ బ్రేక్ తరువాత , ముఖ్యమంత్రిగారు, లీడర్ ఆఫ్ ది హౌస్ ఏమి చెబుతారనేది వినే ఓపిక వుండాలి కదా. వారు మాటిమాటికి లేచి హౌస్‌ను డిజ్‌ఆర్డర్‌లోకి తెస్తున్నారు. వారు టైమ్ వృధా చేసే సాంప్రదాయం మానాలి. ముఖ్యమంత్రిగారు చెప్పింది విన్న తరువాత స్పందిస్తే బాగుంటుంది. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఇక్కడి నుండి డోర్ దగ్గరకు వెళ్లి ఎలా కూర్చున్నారో, ఎలా ధర్నా చేశారో చెప్పారు. అక్కడి నుండి వెనక్కి ఎలా వచ్చిందీ, యిదంతా హౌస్‌లో చెప్పారు. సియం గారు కూడా ఏమి జరిగిందనేది హౌస్‌కు, ప్రజలకు చెప్పాలి. వారి అభిప్రాయం చెప్పాలి. సియం గారి అభిప్రాయం, రాజశేఖరరెడ్డిగారి అభిప్రాయం, మీరు చెప్పిన అభిప్రాయం ఈ ప్రొసీడింగ్స్ ప్రజల దగ్గరకు వెళ్లాలి కదా అధ్యక్షా.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పిన దానికి స్మాల్ క్లారిఫికేషన్. దయచేసి వినండి. మేము కాంట్రవర్సీ చేయము. మేము కాంట్రవర్సీ చేస్తే మీరు మైక్ కట్ చేయండి. మేడమ్ స్పీకర్, మీరు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను కాంట్రవర్సీ చేయడం లేదు. హౌస్ రి అసెంబుల్ అయిన తరువాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్ స్టేట్‌మెంట్ అడిగారు. నిన్న, మొన్న జరిగిన యిన్సిడెంట్ మీద ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు. మరలా ప్రొవొకేషన్ లేకుండా వాస్తవాలు మాట్లాడుకుంటే బాగుంటుంది. లీడర్ ఆఫ్ ది హౌస్ ప్రొవొకేటివ్‌గా మాట్లాడడం, లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిష్టర్‌గారు ఈ రకంగా మాట్లాడడం సబబు కాకదు. ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసిన తరువాత మరలా మాట్లాడడం ఎందుకు?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, It is highly objectionabale. ఈ హౌస్‌లో వున్న అందరూ మాట్లాడినప్పుడు, లీడర్ ఆఫ్ ది హౌస్ మాత్రం మాట్లాడకూడదట . He has got every right to reflect his views on the Floor of the House. మన రూల్స్, సాంప్రదాయాల ప్రకారం లీడర్ ఆఫ్ ది హౌస్ లేచినప్పుడు అందరూ కూర్చొని వినాలి. ఆతరువాత వారు స్పందించవచ్చు. He has got every priority to say to this House and also to the people through this House. నాగేందర్ గారు మధ్యలో లేచి వక్రీకరించవలసిన అవసరం లేదు.

మేడమ్ స్పీకర్: సియంగారూ, మాట్లాడండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: సియం మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఒక్క నిముషం అమ్మా. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ప్రభుత్వం నుండి జీతాలు తీసుకునే వారు ఈరకంగా లేవడం, అరవడం, గోల చేయడం, ఏమి పద్ధతి?
మ.12.30

ఇది పద్ధతి కాదు. వాళ్లందరూ ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్నారు. ఇంతలా బిహేవ్ చేస్తే ఎట్లా? మీరు నాకు అవకాశం ఇచ్చారు. నేను మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను. నన్ను మాట్లాడనివ్వకుండా చేస్తే ఇది న్యాయమా?

MADAM SPEAKER: I will give you opportunity.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. ఇక్కడి ప్రొసీడింగ్సు బైటివాళ్లు కూడా చూస్తున్నారు చాలా క్లియర్‌గా. మీరు ముఖ్యమంత్రి గారికి పర్మిషను ఇచ్చారు. వారు మాట్లాడుతున్నారు. వారికి వినే ఓపిక లేదు. రాజశేఖరరెడ్డి గారు, అందరూ అర్థం చేసుకోవాలి. మాకు కూడా ఓపిక లేదు. వినండి. లీడరాఫ్ ద అపోజిషన్ మాట్లాడేక చెప్పమనండి. We have lot of patience to hear them.

ఇక్కడ విప్‌లే కాదు రాజశేఖరరెడ్డి గారు కూడా జీతాలు తీసుకుంటున్నారు. అందరూ తీసుకుంటున్నారు. నిముషానికి ఎన్ని వేల రూపాయలు వేస్టు చేస్తున్నామో గుర్తుంచుకోవాలి. ముఖ్యమంత్రి గారు మాట్లాడేక వారు కావాలంటే మాట్లాడవచ్చును.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఒక్క నిముషం. చిన్న విషయం మీ దృష్టికి తెస్తాను.

SRI N.CHANDRA BABU NAIDU: I am not yielding. ఈ హౌసులో చూస్తున్నాం. నేను లేచేక మీరు ...

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మీరు రూలింగివ్వండి. ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- చాలా స్పష్టంగా మీరు, అందరూ చూస్తున్నారు. రాష్ట్రం మొత్తం చూస్తున్నారు. నేను లేచేక మీరు నాకు అవకాశం ఇచ్చాక మాట్లాడుతూవుంటే, రఘువీరారెడ్డి గారికి అవకాశం ఇచ్చారు. నేను కూర్చున్నాను. తర్వాత లీడరాఫ్ ద అపోజిషన్ వాళ్ల సభ్యులను పోడియం వద్దకు పంపించారు. అందరూ చూస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం మొత్తం చూస్తున్నారు. ఎవరేం చేశారో చూస్తున్నారు. ఈ రోజు ఒకసారి ఆలోచించండి. ఇదే హౌసులో కొన్ని చర్చకు వచ్చాయి. నా వద్దకు ఇంటర్వ్యూ కోసం వచ్చారని అన్నారు వారు. గవర్నరు వద్దకు ఇంటర్వ్యూ అంటున్నారు. నేను నా రూంలో ఉంటే కాంగ్రెసు ఎమ్మెల్యేలు మెమోరాండం అంటే మా విప్ ద్వారా పంపిస్తే, నేను అన్ని మీటింగ్సు క్యాన్సిల్ చేసుకుని ఇమీడియెట్‌గా వారిని రమ్మని వారు చెప్పింది వింటున్నాను. నా వద్దకు ఇంటర్వ్యూ కావాలంటే మొట్టమొదటి సారిగా వారికి ప్రాధాన్యత నిచ్చి, పిలిచి చెప్పేది వింటున్నాను. ప్రజాస్వామ్యంలో అపోజిషను లీడరు అడిగినపుడు తప్పకుండా అవకాశం ఇవ్వాలని ఇస్తున్నాను. ఈరోజు చెబుతున్నారు. గవర్నరు వద్దకు పోయారు. ఎపాయింట్‌మెంట్ తీసుకుని పోయారు. వారికి చెప్పాల్సింది చెప్పారు. మొన్న ప్రతిపక్ష నాయకులు నా వద్దకు వచ్చి, మెమోరాండం ఇచ్చి, ఎంక్వయిరీ చేయమన్నారు. నేను నా రూములో ఉన్నాను. ఇక్కడ జీరో అవర్ రావడం జరిగింది. మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్లి, అక్కడ ఉండే విండో గ్రిల్స్ పగలగొట్టడం, కుండీలు పగలగొట్టడం చేశారు. భయంకరంగా అరుస్తున్నారు. దౌర్జన్యం చేశారు. నేను నా రూములో ఉన్నాను. నేను ఎందుకింత దౌర్జన్యం చేస్తున్నారని అనుకున్నాను. సెక్యూరిటీ గార్డ్సు ఉన్నారు. ఆ విధంగా ఒక విషయం మీకు కూడా చెప్పాం. నా సెక్యూరిటీ పర్సన్సు, ప్రెస్‌కి సమస్య వస్తే, మీకు రిక్వెస్టు చేశాను. హౌసులో వస్తే ఏ విధంగా చేయాలో మీరు చేయాలి. గతంలో ఇదే హౌస్‌లో బయటి నుంచి కొంత మంది కాంగ్రెసు వారు వచ్చి, ఈ హౌసు మీద ఎటాక్ చేస్తే, ఆ నాటి స్పీకరు ఇంప్రిజన్‌మెంట్ ఇచ్చి, వారిని జైలుకి పంపించారు. అది ఎవరం మరిచిపోలేము. పార్లమెంటుపై టెర్రరిస్టులు ఎటాక్ చేస్తే ఏ విధంగా చేశారో, దాని మీద మొత్తం భారతదేశంలోని పొలిటికల్ పార్టీలన్నీ కండెమ్ చేశాయి. రాష్ట్రంలో తీవ్రవాద సమస్య ఏ విధంగా ఉందో మీరు చూస్తున్నారు. వారు ఏం చేస్తారో తెలియని పరిస్థితిలో ఒక ముఖ్యమంత్రిగా లీడరాఫ్ ద హౌస్ అని కూడా చూడకుండా అనరాని మాటలన్నారు. ఈ హౌసులో కూడా చూస్తున్నాం ప్రతిపక్ష నాయకుల ఏమంటున్నారో. నేను గౌరవంగా వచ్చాను. అప్పుడు నేనెందుకు లోపలికి వచ్చానో చెబుతాను. అక్కడ వాళ్లంతా బ్రేక్ చేసి, పగలగొడుతూ గందరగోళం చేస్తూ వుంటే ప్రతిపక్ష నాయకులు వచ్చారంటే, ఒకటే ఆలోచించాను. ఎంబరాస్‌మెంట్ చేయకూడదు. అక్కడ వుండే ప్రతిపక్ష నాయకులు లోపలికి వచ్చారంటే, ఆవేశంలో వస్తారని. ఒకసారి కాదు, చాలాసార్లు ఆయన నైజం చూశాం. ఒక్కొక్కసారి ఆయనను చూస్తే భయం వేస్తుంది. అంటే ఆయనంటే భయమని కాదు. హౌసులో చెప్పాను. రాజశేఖరరెడ్డి గారూ, మీరేదైనా చేయగలుగుతారు. ఈ పదవికి హుందాతనం ఉండాలి. ఆ విధంగా ఉండటానికి నేను మిమ్మల్ని కంట్రోల్ చేసుకోమని చాలా సార్లు చెప్పాను. నేను ఒక్క క్షణం ఆలోచించాను. నేను ఇక్కడ ఉంటే వాళ్లు లేనిపోని సమస్య క్రియేట్ చేస్తే, రాష్ట్ర శాసనసభకు అప్రదిష్ట వస్తుంది. అటువంటి ఎంబరాస్‌మెంట్ చేయకూడదని హౌసు లోపలకు వచ్చాను. వచ్చాక ప్రతిపక్ష నాయకులు ఏ మాత్రం గౌరవం కూడా లేకుండా నేరుగా వచ్చి, ' ఎక్కడ మీ ముఖ్యమంత్రి?' అని దబాయించేరు. పేపర్లో రాశారు. ఇక్కడకు వచ్చి, డోర్ కర్టెన్ తీసి, చూసి లోపల ఉన్నాడా అని చూశారు. వరండాలో మేము పోయే దారిలో ధర్నా చేశారు. అశోక్ గజపతిరాజు గారు 1978 నుంచి అసెంబ్లీలో ఉన్నారు. కనీసం ఆయన బయటకు పోవాలంటే లేక, తిరిగి ఈ పక్కకు పోయారంటే ప్రజాప్రతినిధులకు కూడా స్వేచ్ఛ లేకుండా ఈ హౌసులో ప్రవర్తిస్తున్నారు. వారికైనా స్వేచ్ఛ ఉందా? ధర్నాకి వచ్చామంటున్నారు కాంగ్రెసు పార్టీ వారు. Congress MLAs bid to storm

C.M. Chambers. అని పేపర్లో రాశారంటే దాని అర్థం ఏమిటి? నాకర్థం కావడం లేదు. ఇది ప్రజాస్వామ్యమేనా? అన్ని టీవీల్లోనూ వచ్చింది. వారు గ్రిల్సు పగలగొట్టారు, కుండీలు పగలగొట్టారు అని స్పష్టంగా చెప్పారు. మీరు అదేం ఆలోచించకుండా ఈ రోజు వచ్చి, మేము ముఖ్యమంత్రి ఇంటర్వ్యూకి వచ్చాం, వస్తే ఎమ్మెల్యేల మీద దౌర్జన్యం చేశారని మీరంటే ఆశ్చర్యం కలుగుతోంది. మీరేమైనా మాట్లాడగలుగుతారు. ఒకటే ఆలోచిస్తున్నారు మీరు. మీ మనసులో ఏది తోస్తే అది చెయ్యడమే తప్ప ప్రజలు దానిని ఒప్పుకుంటారా? తిరస్కరిస్తారా? ఖండిస్తారా? అనే ఆలోచన మీకు లేదు. ఆ ఉద్దేశంతోనే చేస్తున్నారు తప్ప ఇంకోటి కాదు.

నేను ఒకటే ఈ సభ ద్వారా ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ఆవేశాలుంటాయి. ప్రజా సమస్యల గురించి నేను కూడా చాలా మంది ముఖ్యమంత్రులతో మాట్లాడేను. కాంగ్రెసు ముఖ్యమంత్రులతో హౌసులో మాట్లాడేము. బయట కూడా ఇటువంటి సంఘటనలు చేయలేదు. కాంగ్రెసులో ఇంత మం ది ఎమ్మెల్యేలలో ఎవరిపైనా అభియోగం లేదు. దివాకరరెడ్డి గారు, మైసూరారెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఏ రోజూ కూడా ఇలాంటివి లేవు. అటువంటివి రాజశేఖరరెడ్డి గారికే వస్తున్నాయంటే మీ పార్టీ అంతా ఆలోచించుకోవాలి.
మ. 12 . 40

ఎందుకోసం వస్తుంది అన్నప్పుడు ఆయన ప్రజాసమస్యలపై కాకుండా వ్యక్తిగతంగా పోతున్నాడు. నిన్నయితే నేను ఎప్పుడూ ఒకటే చెప్పాను . గవర్నరు అడ్రసుపై ఇదే అసెంబ్లీలో నేను రిప్లయి చెప్పేటప్పుడు మాట్లాడనివ్వకుండా చేశారు . అయినా నేను బాధపడలేదు . అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామ గ్రామానికి వెళ్లి ఏ విధంగా మాట్లాడారో ఆ స్పీచెస్ వింటే, నోటితో ఉచ్చరించరాని విషయాలు ఇష్టప్రకారం తిట్టారు . రాజశేఖర రెడ్డిగారు తిడితే మంచిదే , ప్రజల కోసం భరిస్తున్నాను తప్ప వ్యక్తిగతంగా కానే కాదని ఆ రోజు అనుకున్నాను, ఈ రోజు అనుకుంటున్నాను . ఈ హౌస్‌లో కూడా ఎంతో పరుషమైన పదాలతో – ఒకసారి తూర్పుగోదావరి జిల్లాకు సుబ్బారెడ్డి సాగర్ తెగితే వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు అన్నారు . రాజశేఖర రెడ్డిగారు ఇదేదారిలో వస్తున్నారు . మిమ్మలను పోనివ్వరు . ఇక్కడ రాజశేఖర రెడ్డిగారు కానీ , ఇంకొకరు గానీ, ఆ చెరువు చూచి రిపేరుకు వచ్చాను, ఫరవాలేదు ఇటే పోతానని అన్నాను . ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఈ రోజే కాదు . చరిత్రలు కొన్ని వున్నాయి ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తులను, ప్రధానమంత్రిగా వున వ్యక్తులను దౌర్జన్యం చేయించిన ఘనత రాజశేఖర రెడ్డిగారికి ఆ చరిత్ర ఉంది కనుక ప్రతి ఒక్కరూ అలాగే అనుకుంటారు . నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను . ఎపుడయినా సరే, వ్యక్తి గత దూషణ మానండి . పర్సనల్‌గా పోవద్దు . మళ్లీ మీపార్టీ ప్రజల దగ్గరకు వచ్చినపుడు పరుషమైన, వ్యక్తిగతంగా, అసభ్యమయిన పదాలు, కించపరిచే పదాలు వాడవద్దు . మీకు మాకు వ్యక్తిగత సమస్యలు లేవు . పార్టీ సిద్దాంతాలలో డిఫర్ అవుతున్నాము . మీరు కాంగ్రెస్ పార్టీపైన పోరాడుతున్నారు . మేము తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల పైన ఉండి గవర్నమెంట్‌లో పనులు చేస్తున్నాము . మీరు అడగండి . మేము సమాధానం చెబుతాము . మీకు ఇష్టం లేకపోతే ప్రజల దగ్గరకు వెళ్లి చెప్పి మెప్పించండి . అది ప్రజాస్వామ్యంలో సాధ్యం కానీ, మీరు ఇక్కడే కూర్చోండి . సంతకం పెట్టందే బయటకు పంపమని దౌర్జన్యం చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను . ఈ రోజు చర్చలు ఉన్నాయి . అగ్రికల్చర్, కోపరేషన్ లాంటి ముఖ్యమయిన చర్చలు ఉన్నాయి . బడ్జెట్‌లో చెప్పండి, డిమాండ్ల మీద మాట్లాడండి , మీ అభిప్రాయాలు చెప్పండి, రైతులకు మీరు ఏమిచేశారో, మీరు పరిపాలించే రాష్ట్రాలలో ఏమిచేశారో మేము ఏమిచేశామో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము . అగ్రికల్చర్ మీద మధ్యాహ్నం చర్చించండి . మాట్లాడదాము . ఆ విధంగా ప్రజాస్వామ్య యుతంగా రండి గాని దౌర్జన్యం వద్దు . ఎందుకంటే మేము మీతో పోటీ పడలేము . అది మావలన అయ్యే పని కాదు . మేము ప్రజాసేవలో పాటుపడతాము కానీ దౌర్జన్యం చేసే పరిస్థితి లేదని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ రాబోయే రోజులలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయం చేద్దాము . ప్రజల సమస్యలు పరిష్కరించేవిధంగా ముందుకు పోదామనీ, ఇలాంటివి కరక్టు కాదని తెలియజేస్తూ, మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఒక ఇష్యూ పూర్తిగా క్లోజ్ అయిన తరువాత మీరు ఒక రూలింగ్ ఇచ్చిన తరువాత , ఆ పర్టిక్యులర్ ఇష్యూ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయబడిన తరువాత మళ్లీ ముఖ్యమంత్రిగారు అదే ఇష్యూ టేకప్‌చేసి ముఖ్యమైన రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన కాంపెన్సేషన్ విషయం డైవర్ట్ చేయడానికి ఈ విధంగా చేశారనే విషయం తేటతెల్లంగా అందరికీ అర్థం అయింది . ఆయనగారు నా మీద మాట్లాడిన మాటల గురించి నేను జవాబు చెప్పకపోతే తప్పు అవుతుంది . చెబితే ఇష్యూ డైల్యూట్ అవుతుంది . వారి ఉద్దేశ్యం ఇదే ఇంతకంటే లేదు . వారు ఏదో ఒక విధంగా బట్ట కాల్చి ముఖం మీద వేయడం, తుడుచుకోండి అని చెప్పడం తప్ప వేరొకటి కానే కాదు . ఈ పర్టిక్యులర్ ఇష్యూ శనివారం ఇక్కడ జరిగిన సంఘటన ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసిన తరువాత ఆయన లేచి ముఖ్యమంత్రిగారు సభానాయకుడు, ఆయన కోరినపుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఇదేమిటండీ ఇష్యూ డైవర్ట్ చేస్తున్నారు . రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడకుండా వేరే ఏదో మాట్లాడుతున్నారు అంటే మేము తప్పు చేసిన వాళ్లం అవుతాము . దాని గురించి ప్రపంచం అంతా చూస్తుంది అంటారు . అవును . అందరూ చూస్తున్నారు . సభా నాయకుడు ఇష్యూను ఏ విధంగా డైవర్ట్ చేస్తున్నారు అనే విషయం అందరూ చూస్తున్నారు . ఆయన చెప్పిన మాటలకు మేము జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి ప్రజలు చూస్తున్నారు . ఆయనగారు అంటారు . నాకు రెండు పర్సనాలిటీలు ఉన్నాయని . స్ప్లిట్ పర్సనాలిటీ . ఒకటి నిజమైన రాజశేఖర రెడ్డి . రెండు యాక్టర్ రాజశేఖర రెడ్డి . యాక్టర్ రాజశేఖర రెడ్డి అని నాకు గౌరవ ముఖ్యమంత్రిగారు సర్టిఫికెట్ ఇచ్చారు . నాకు సంతోషంగా ఉంది . ఒకవేళ ఈ ఉద్యోగం లేకపోతే కనీసం యాక్టర్‌గా ఉండడానికి అంతో ఇంతో క్వాలిఫికేషన్ ఉందని ఆయన సర్టిఫికెట్ ఇచ్చారు . అవసరం అయితే తప్పకుండా యాక్టర్ కావడానికి అవకాశం ఉందో లేదో టెస్ట్ చేసుకోడానికి ప్రయత్నం చేస్తాను .

( అంతరాయం )

నాకు యాక్టర్ కావడానికి కావలసిన అర్హతలు ఉన్నాయో లేవో గానీ, ఆయన నాకైతే సర్టిఫికెట్ ఇచ్చారు . కానీ మొత్తం విశ్వ విఖ్యాత నట నటసార్వభౌమ నందమూరి తారక రామారావుగారు చంద్రబాబు నాయుడిగారికి ఆ సర్టిఫికెట్ ఇచ్చారు . ఆయన డీ థ్రోన్‌కు వెళ్లకముందు ఆయనను ఉద్యోగం నుండి తీసివేయకముందు రామారావుగారు, చంద్రబాబు నాయుడుగారు ఒకే ఫ్లయిట్లో వస్తున్నారు . ఇద్దరూ ఒకే ఫ్లయిట్లో వస్తే రామారావుగారి కాళ్లదగ్గర బ్రీఫ్‌కేసు పెట్టుకుంటే, ఎక్కడ ఆయన కాళ్లకు దెబ్బ తగులుతుందో అని చంద్రబాబు నాయుడుగారు ఆ బ్రీఫ్‌కేసు తీసి పక్కన పెట్టారుట . దాని తరువాత రామారావుగారు నేను గొప్ప యాక్టరు అనుకున్నాను . నా అల్లుడు నాకంటే గొప్ప యాక్టరు, ఫ్లైట్‌లో కాళ్లకు దెబ్బ తగులుతుందని బ్రీఫ్‌కేసు తీసి పక్కన పెట్టారు . వచ్చిన తరువాత 24 గంటలు తిరగకుండానే నన్ను వెన్నుపోటు పొడిచారని స్వయంగా ఆయన అన్నారు . ఎవరు పెద్ద యాక్టరో, ఎవరు పెద్ద నటుడో సర్టిఫై చేయాల్సిన బాధ్యత మీది అధ్యక్షా . మీరే చెప్పాలి . ఆయనగారు జవాబు చెప్పాల్సిన వాటికి చెప్పాలా లేదా ? ఈ హౌస్‌లో మాకు కూడా అంతో ఇంతో అవకాశం ఇవ్వాలి కదా అధ్యక్షా . మా ఇద్దరిలో ఎవరు పెద్ద యాక్టరో తేల్చమని మిమ్మల్ని కోరుతున్నాను . మీరే చెప్పాలి, దయచేసి చెప్పండి అధ్యక్షా . అన్నంపెట్టిన చేతిని కరిచే వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు . తిన్న ఇంటి వాసాలు లెక్కబెట్టేవారు చాలా తక్కువమంది ఉంటారు . తల్లిరొమ్ము గుద్దేవారు కూడా చాలా తక్కువమంది ఉంటారు . అటువంటి వాళ్లు ఎవరో ఈ రాష్ట్రానికి బాగా తెలుసు . దీని గురించి ఆలోచించాల్సిన పనిలేదు . మా పార్టీ విభజించే కార్యక్రమం చేయాలని ప్రయత్నం చేస్తారు . మీరు ఎన్నయినా చేసుకోండి మాకు అభ్యంతరం లేదు . మాకున్న ప్రజాస్వామ్యం మాకుంది. మాకు ఉన్న నియంత్ర ణ మాకుంది . మాకు ఇబ్బంది లేదు . మాటి మాటికి మీరు చెబుతుంటారు . సస్పెన్షన్ తరువాత ఎంతో దౌర్జన్యంగా అక్కడకు వచ్చారు అని . అక్కడ మా ముందే గ్లాస్ అద్దాలు పగులగొట్టారు అంటారు . డోర్లు విరుగగొట్టారు అంటారు . పూలకుండీలు పగులగొట్టారు అంటారు . జరిగింది మొన్ననే కదా, ఒక్క గ్లాసన్నా పగిలిందా ? ఒక్క పూలకుండీ అయినా పగిలిందా ? ఇప్పుడే హౌస్ ఎడ్జర్న్ చేసి చూద్దాము పదండి . మీ ముందే ఇంతకుముందే చెప్పాను ఏమి జరిగిందో . కనీసం ఇప్పటికయినా మీ చీఫ్

మార్షల్ ఏమి ఉద్యోగమో నాకు తెలియదు గానీ చీఫ్ సెక్యూరిటీ గజపతి రాజు ఆయన స్వయంగా ఇద్దరు పత్రికా ప్రతినిధులను, టివి వాళ్లను లాగి లాగి కొట్టారు . ఒకరికి అయితే చెవి పగిలిపోయింది .
మ.12.50

దాని గురించి కనీసం ఒక్క మాట చెప్పి వుండవచ్చు కదా ముఖ్యమంత్రిగారూ? పత్రికా ప్రతినిధులను అంత అన్యాయంగా కొడితే, అందరి సమక్షంలో కొడితే, ఒక్క మాట దాని గురించి చెప్పారా ? ఇప్పటికీ కూడా మీరు మేము దౌర్జన్యం చేసామని చెప్పాలనే ప్రయత్నం చేస్తున్నారు. అయ్యా, దౌర్జన్యం చేయడానికి కానే కాదు మేము అక్కడకు వచ్చింది. మీరు మళ్లీ చెప్పారు కాబట్టి మేము మళ్లీ చెప్పవలసి వస్తోంది. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోడానికి చెప్పిన విషయాలు మళ్లీ మళ్లీ డైల్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, మేము కూడా చెప్పాలి కదా.

అందుకనే నేను మనవి చేస్తున్నాను, మేము అక్కడకు వచ్చింది దౌర్జన్యాలు చేయడానికి కాదు. ఇక్కడ అన్యాయంగా మమ్మల్ని సస్పెండ్ చేసారని చెప్పడానికి కేవలం నలుగురు సభ్యులు అక్కడకు వచ్చారు. ఆ వచ్చిన వారిలో రఘువీరారెడ్డి గారు, సునీతాలక్ష్మారెడ్డిగారు, మిర్యాలగూడా ఎం.ఎల్.ఎ. శ్రీనివాస్ గారు, వేణుగోపాల్ రెడ్డిగారు, శ్రీమతి రాజ్యలక్ష్మిగారూ వున్నారు. వీరంతా దౌర్జన్యం చేయడానికి పోయేవారా ?

అక్కడ జరిగింది ఏమిటి అనేది నేను ఇంతకు ముందు కూడా ఎక్స్‌ప్లెయిన్ చేసాను. వారు అక్కడకు వెళ్లేసరికి, ముందే బోల్ట్ వేసి వుంటే సమస్యే వుండేది కాదు. వీళ్లు అక్కడకు వెళ్లి సి.ఎం.గారిని కలవాలంటే బోల్ట్ తీసారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు లోపలకు వెళ్లబోయేసరికి తలుపులు వేసేసారు, అతనిని క్రష్ చేయడానికి విపరీతమైన ప్రయత్నం చేసారు. ఆ సమయంలో నేను అక్కడకు వెళ్లడం, ఏమిటి ఈ దౌర్జన్యం అంటే తప్పా ? ఇదేమిటయ్యా, ఈ దౌర్జన్యం, ముఖ్యమంత్రి గారితో మాట్లాడాలని వస్తే ఈ విధంగా అబ్‌స్ట్రక్ట్ చేయడం ఏమి పద్ధతయ్యా అంటే, సెక్యూరిటీ వారు ఒక్కరినే పంపిస్తామని నన్ను ఒక్కడినే అలా చేస్తే, నేను ఒక్కడినే వెళ్లి ముఖ్యమంత్రి గారు వున్నారా అని అడిగాను. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, కనీసం 40, 50 మంది అక్కడున్నారు. అందుకనే నేను ఎంక్వైరీ వేయమని అన్నాను.

ముఖ్యమంత్రి గారు వున్నారా అంటే, ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో వున్నారని చెబితే, హౌజ్‌కు వచ్చే దారి అదే కదా, ఆ ప్రక్క డోరే కదా అని ఆయన హౌజ్‌లో వున్నారని కన్‌ఫర్మ్ చేసుకుని, కర్టెన్ తీసి లోపలకు చూసాను. ముఖ్యమంత్రి గారు వున్నారా అని అనడమే అదేదో మహాపరాధం అన్నట్లు చెబుతున్నారు. ఏమిటండీ అది అంత మహాపరాధమా ? మీరు సస్పెండ్ చేసారు, ఆయన రూమ్‌లో లేరని అన్నారు, ఇక్కడకు వచ్చి కూర్చున్నారని అన్నారు. మీరు వచ్చేది ఇదే దారిలో కాబట్టి మీకు మా బాధలు చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతో అక్కడే కూర్చుని మా నిరసన తెలియజేయడానికి ప్రయత్నం చేసాము. ఇదేమైనా దౌర్జన్యమా ? ఎందుకు చేసాము ఇదంతా ? రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు, ఆత్మహత్యల పాలైన రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం వుంది. 1998-99 సంవత్సరంలో మీరే ఇచ్చారు. ఎన్నికల కంటే ముందు చేసిన పనినే ఇప్పుడూ చేయమని అంటున్నాము తప్ప మరొకటి కానే కాదు. మీరు ఒకసారి రూలింగ్ ఇచ్చారు కాబట్టి ఆ రూలింగ్‌కు కట్టుబడి వున్నాము. ఇప్పుడు మీరేమో సబ్జక్ట్‌లోకి పోవద్దని అంటున్నారు, సబ్జక్ట్‌లోకి వద్దే వద్దు. గవర్నమెంట్‌కు ప్రత్యేకమైన అధికారం వుంటుంది కాబట్టి, ఒక అవకాశం వుంటుంది కాబట్టి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని వారికి చెప్పండి. ఆ స్టేట్‌మెంట్‌లో కూడా వేరే ఏమీ వద్దు, ఎక్స్‌గ్రేషియా ఇస్తారా లేదా అనేది ఒక్క మాట చెప్పమని అడుగుతున్నాము. ఇస్తారా లేదా మహాప్రభో.

రైతుల తరఫున చేతులు జోడించి అడుగుతున్నాము, ముఖ్యమంత్రి గారిని చేతులు జోడించి అడుగుతున్నాము. వారి భార్యాబిడ్డలను చూడండి, ఏ విధంగా రోడ్ల మీద పడ్డారో చూడండి. ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే, తనకు తెలుసు, తను

ఆత్మహత్య చేసుకుంటే తన భార్యాబిడ్డలు పూర్తిగా వీధిన పడతారని, వారి ఆలనాపాలనా చూసే వారు వుండరని. కాని తప్పనిసరిగా, ఆత్మాభిమానంతో అప్పుల వారి బాధలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటే, వారి గురించి ఒక్క మాట చెప్పమని సవినయంగా చేతులు జోడించి మనవిచేస్తున్నాను. దయచేసి ఇస్యూను డైవర్ట్ చేయకుండా, వేరే ఇస్యూలోకి పోకుండా కేవలం ఆత్మహత్య చేసుకున్న రైతులకు కంపెన్సేషన్ ఇచ్చే కార్యక్రమాన్ని చెయ్యమని మరొక్కసారి, మరొక్కసారి, వెయ్యి దండాలు పెట్టి అడుగుతున్నాను, రైతుల కోసమని అడుగుతున్నాను.

**( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )**

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, చాలా సంతోషం, మా విప్‌లు అందరం 3, 4 గంటల నుండి మాట్లాడే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు మా విప్‌ల పేర్లను చాలాసార్లు తీయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ, విప్‌లు జీతాలు తీసుకుంటున్నారు, ఖర్చులను ప్రభుత్వం భరిస్తోందని చాలాసార్లు అన్నారు. నేను ఒకటే మాట అడుగుతున్నాను. ప్రతిపక్షనాయకులకు అయ్యే ఖర్చులు, ఇచ్చే జీతాలు ఎవరు భరిస్తున్నారో వారే చెప్పాలి. ఇంకొక విషయం, విప్ హోదాలో మేము ఎన్నడూ దౌర్జన్యం చేయలేదు. మా మీద ఏ కేసులూ లేవు. ఈనాడు చిన్న పెట్టీ కేసులు కూడా చీఫ్ విప్, విప్‌ల మీద లేవు.

ప్రతిపక్ష నాయకుని హోదాలో వున్న ఆయన మీద ఎన్నో కేసులు వున్నాయి. ఆయన ఎన్ని మర్డర్స్ చేసారు, ఎన్ని మర్డర్స్ వెనుక వారి హస్తం వుందనేది వారు చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కువ మర్డర్స్ జరిగాయంటే, పులివెందుల నియోజక వర్గంలోనే జరిగాయి.

మేడమ్ స్పీకర్ : కెన్ ఐ అలౌ ది డిస్కషన్ ?

శ్రీ ఇ.దయాకర రావు : ఆయన చెప్పినపుడు మరి మేము చెప్పవద్దా ? ఏమైనా అంటే ఆయన నా మీద ఎంక్వైరీ వేయండి, యాక్షన్ తీసుకోండని అంటారు. అది ఆయన ఊతపదం. మీకందరికీ కళ్లకు కట్టినట్లుగా, ప్రతిపక్ష నాయకుని హోదాలో, ఆయన నాయకత్వంలో ఇతర ఎం.ఎల్.ఎ.లతో కలసి సి.ఎం.ఛాంబర్ మీదకు వచ్చి ఎంత దౌర్జన్యం చేసారో అందరికీ తెలుసు.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

ఎట్లా, చెప్పనీయకుంటే, వారు మమ్మల్ని ఎన్ని అన్నా విని కూర్చున్నాము. నేను ఒక్కటే మిమ్మల్ని కోరేది. ఆయన సంస్కృతి అది, మేము కాదని అనము. ఆయనను నమ్ముకున్న మనుషులు కూడా ఇదే సంస్కృతికి చెందిన వారు. ఆయన శిష్యులు కూడా ఇదే కార్యక్రమాలలో ....

**( మైక్ కట్ చేయబడింది )**

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి : స్పీకర్ మేడమ్, నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

మేడమ్ స్పీకర్ ః సి.ఎం.గారు మాట్లాడిన తరువాత అడగండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఓన్లీ వన్ మినిట్. నన్ను మాట్లాడనివ్వనంటే ఎట్లా ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడండి.

**( అంతరాయం )**

అధ్యక్షా, ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ చాలా వరకూ కన్‌ఫర్మ్ చేసారు. మీరు రికార్డులను చూస్తే తెలుస్తుంది, నా స్పీచ్‌లో నేను చాలా క్లియర్‌గా చెప్పాను. అక్కడ మీడియాకు చెందిన ఫొటోగ్రాఫర్లమీద కొంత దౌర్జన్యం జరిగిందని వారు నా దగ్గరకు వచ్చి రిప్రజంట్ చేస్తే, నేను మీకు ఫోన్ చేసి మిమ్మల్ని రిక్వస్ట్ చేసాను. ఎందుకంటే, అసెంబ్లీ మీ ఆధీనంలో వుంటుంది కాబట్టి ఒకసారి ఆలోచించి వారికి న్యాయం చేయమని మీకు ఫోన్ చేసి చెప్పాను. ఆ విషయాన్ని ఇక్కడ కూడా చెప్పాను.

అది ఎందుకు జరిగిందని ఆలోచిస్తే, కాంగ్రెస్ సభ్యులు అక్కడకు రాకుండా వుంటే, ఆ సమస్య వచ్చి వుండేదే కాదు. వీరు అక్కడకు రావడం, అదే సమయంలో వారు కూడా అక్కడకు రావడం వల్ల ఆ విధంగా జరిగింది. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు నేరుగా లోపలకు వచ్చారని, మా పేషీ నుంచి సెక్యూరిటీ వారు ఆయనను లోపలకు పంపించిన తరువాత లోపలకు వచ్చి తలుపు తీసి చూసారని, ఆ తరువాత ఇక్కడకు కూడా వచ్చి కర్టెన్ తీసి చూసారని, అన్నీ ఆయనే ఒప్పుకుంటున్నారు. దీనిని బట్టి అర్థమవుతోంది, ఒక సస్పెండ్ అయిన మెంబర్, ముఖ్యమంత్రిని కలవాలని అనుకున్నపుడు డెఫినెట్‌గా అపాయింట్‌మెంట్ తీసుకుని వుండవచ్చు. అప్పుడు నేను కూడా కలిసే వాడిని. ఆ విధంగా కాకపోతే నేను హౌజ్‌లోపలకి వెళ్లానని చెప్పగానే గమ్మున వుండి వుండవచ్చు.

మ.1.00

లోపలకు వచ్చి కర్టన్ తెరచి చూశారంటే ఎంత కోపంతో ఉన్నారో దీనిని బట్టే అర్థమవుతుంది. ఆ కోపం, ఎమోషన్ లేకపోతే వారు లోపల వచ్చి చూసి మళ్లీ అక్కడ కుర్చుని చేయవలసిన అవసరం లేదు. ఎన్ని చెప్పినప్పటికీ వాస్తవాలు ప్రజలంతా చూస్తున్నారు. నలుగురు యం.యల్.ఏలు వచ్చారని వారు అన్నారు. ఫోటోలతోసహా అందరిపేర్లు పేపర్లో వస్తే ఈ అసత్యం ఏమిటి? పేపర్లో వచ్చింది, మీడియాలో వచ్చింది. కనీసం వచ్చినవారిని కూడా ఒప్పుకునే సభ్యత లేకపోతే ఎలా, ప్రజలు ఏమి అనుకుంటారనేది కూడా లేదు. వారు గట్టిగా సమర్థించుకోవాలని అనుకుంటున్నారు. వారు సమర్థించుకుంటారు. అందరూ అన్నీ చూస్తున్నారు. వారే నిర్ణయిస్తారు. అందుకు నేను చాలా స్పష్టంగా చెప్పాను. ప్రపంచం మొత్తం వరల్డ్ వాటర్ డేని పెద్ద ఎత్తున జరుపుకోవడం, నేను ఆ రోజు వారిని రిక్వెస్ట్ చేయడం, ఈ రోజు రైతులందరికి బాధలు వచ్చాయంటే నీటి ఎద్దడి వల్ల వేసిన పంటలు రాకుండా, తీసుకున్న అప్పులు కట్టలేక చాలా సమస్యలు వస్తున్నాయి. అటువంటి సమస్యల మీద ప్రజా చైతన్యం తేవాలనే ఉద్దేశ్యంతో వారిని అనుమతి అడిగాను. వారు ఒప్పుకున్నారు. అటువంటి మంచి సబ్జక్ట్ వచ్చినప్పుడు ఏ విధంగా డీవియేట్ చేయాలాఅని ఆ సబ్జక్ట్ జరగనివ్వకుండా చేయాలని వీరు జీరో అవర్‌లో వచ్చారు.

ఈ అసెంబ్లీలో జీరో అవర్‌లో సమస్యలు అడుగుతున్నారు. మేము నోట్ చేసుకుంటున్నాము. జీరో అవర్‌లో ఎప్పుడూ సమాధానం చెప్పలేదు. జీరో అవర్ పెట్టింది వారి సమస్యలు చెప్పడానికే. ఇంద్రసేనారెడ్డిగారు చాలా సార్లు చెప్పారు. వ్రాతపూర్వకంగా పెట్టమని అన్నారు. ఏవరు ఏమి మాట్లాడాలో వ్రాతపూర్వకంగా పెడితే ఈ కాంట్రావర్సీ పోతుందని అన్నారు.

కానీ వారు అనుమతి ఇచ్చారు. దాని ప్రకారంగా ముందుకు పోయాము. రైతుల విషయానికివస్తే, తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంది. దానిలో ఏ మాత్రమూ అనుమానం అవసరం లేదు. నిన్న, ఈ రోజు నాలుగు రోజుల నుండి వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడడానికి పూర్తిగా ముందుకు రాలేదని అంటే, వీరికి రైతులమీద ఉన్న అభిమానం అర్థం చేసుకోవచ్చు. ఈ విషయాలన్నీ కూడా ఇందులో చర్చించుకోవచ్చు . ఏమున్నాయో, ఏమిటో అన్నీ తెలుస్తాయి. పార్టీ ఫరంగా, ప్రభుత్వ ఫరంగా చెప్పాము. అవన్నీ నిన్న ఒప్పుకోకపోతే, సభను నడపకుండా చేయడం మంచిది కాదు. ఇప్పటికయినా దీనికి ఫుల్‌స్టాప్ పెట్టి డిమాండ్స్ తీసుకోమని చెబుతున్నాను. ఆ డిమాండ్స్‌లో సమాధానం చెబుతాము. ఆ విధంగా ముందుకు పోతే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్:డిమాండ్స్ ఉన్నాయి. నేను డిమాండ్ మీద మాట్లాడడానికి ఆపర్ట్యునిటి ఇస్తాను. డిమాండ్స్ మీద మాట్లాడండి. అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. Deemed to have been answered అని చెప్పడం జరిగింది. అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. మంత్రిగారు చెప్పడానికి ఉన్నారు. అందులో మాట్లాడడానికి ఉంది. మెంబర్స్ మాట్లాడండి. ఇప్పుడు I will not allow.సబ్జెక్ట్‌లోకి వెళితే నేను అలౌ చేయను. అది డిజ్ అలౌ చేసిన తరువాత ఇది ఏమిటి?

SRI NOMULA NARSIMHAIAH: I want one clarification from the Chair. అధ్యక్షా, ఎథిక్స్ కమిటీకి పంపిస్తామని అన్న తరువాత కూడా ఇలా చేయడం, ఛైర్ ఇచ్చిన రూలింగ్‌కి ఇది వ్యతిరేకమని అనుకుంటున్నాను. దీని తరువాత సబ్జెక్ట్ వద్దుఅని అన్నారు. వారు మాట్లాడారు. నేను చెప్పేది ఏమిటంటే, డిమాండ్స్ మీద మాట్లాడుతూ ఉంటే కనీసం వినడానికి సిద్ధంగా లేరు. అరుపులు, కేకలు. తేళ్లు కరిస్తే మంటలు పుట్టినట్లుగా అరుపులు, ఆటలు. మేము అనేది ఏమిటంటే, బండిలో కూర్చున్నప్పుడు ఒక మాట, బండి దిగినప్పుడు ఒక మాట ఉంటే కాదు. వీరు ఇక్కడున్నప్పుడు ఏమి చెప్పారో, అక్కడున్నప్పుడు ఏమి చెబుతున్నారో తెలుస్తుంది. వాస్తవాలు అడుగుతున్నాము. కర్ణాటకలో ఏమి జరిగిందో చెప్పాము....
జరిగిన దాడి మీద, వీటన్నింటి మీద తప్పు చేశారు. ఇలా చేశారని రామకృష్ణుడుగారు ఒక కథ చెప్పారు. అది వారికి చెప్పడానికి రాలేదు. నేను ఒక్కమాటలో చెబుతాను. రామునితోకపివరుడు ఇట్లనియెఅని వారు కలిపిచెప్పారు, కానీ రామునితో కపివరుడు ఇట్లనెఅని చెప్పాలి. జరిగిన దాడి గురించి ఒక్కసారి వేరువేరుగా చూడమనండి. వీరు తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేస్తే వారిని ఎవరూ క్షమించరు. ఎవరు తప్పు చేసినా ఎథిక్స్ కమిటి ఉంది. ఆ కమిటి ప్రకారంగా ఆస్తులు ఎంతఉన్నాయనేది స్పీకర్‌గారికి తెలియచేయాలి. ఎంతమంది చేశారో చెప్పమనండి. మాకు ఎథిక్స్ ఉంది, వారికి లేదా? అందరికి ఉండాలి. దయచేసి అలా చూడాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః విప్‌గారు మాట్లాడుతూ సబ్జెక్ట్‌ని ఏ విధంగా డైవర్ట్ చేయడానికి ప్రయత్నించారో చూడండి. పులివెందులలో నేను రాజకీయాల్లోకి ప్రవేశించిన తరువాత మర్డర్స్ పెరిగాయా, తగ్గాయా? తమ దగ్గర రిపోర్ట్స్ ఉన్నాయి, డి.జి.పి వద్ద రిపోర్ట్స్‌ఉన్నాయి ఒక్క క్షణం తెచ్చి చూడండి. గడచిన 25 సంవత్సరాలలో పులివెందులలో ఇవి తగ్గిఉంటే నాది బాధ్యత, ఎకువ ఉంటే దానికి వీరు బాధ్యత. ప్రతీ దానికి వారు చెప్పిందే వేదం అంటే, ఎంత పనికి మాలిన విధంగా మాట్లాడుతున్నారో అనేది అర్థం కావడం లేదు. నాకు ప్రభుత్వం డబ్బు ఇస్తోంది. మేము, మీరు అందరం కూడా ప్రజలకు సేవకులంఅనే బాధ్యతను మరచిపోతే ఎలా? ఇక్కడకి వచ్చి మేము రైతుల ఆత్మహత్యలకు జవాబు చెప్పమంటే...

MADAM SPEAKER: I will not allow. It will not go on record. ఎన్నిసార్లు చెప్పాలి. I will not allow. ఇదే పరిస్థితి ఉంటే ఎలా? I will not allow. మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. అప్పుడు అలౌ చేస్తాను. ఎన్ని సార్లు చెబుతూ ఉన్నా ఇదే పద్ధతి.

All Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Annual Accounts of Khadi & Village Industries Board etc.:

"A copy in each of the Annual Accounts of Khadi & Village Industries Board, Khadi-N-Crafts, Khadi Gramodyoga Mahavidyalaya for the years 1983-84; 1984-85; 1985-86; 1986-87 and 1987-88 as required under Section 22 (2) of Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958 together with reasons for delay."

2. 24th Annual Report of A.P. State Civil Supplies Corpn., Ltd., for 1998-99:

"A copy of the 24th Annual Report of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 1998-99, in compliance with Section 619-A of the Companies Act, 1956."

## ప్రకటన

MADAM SPEAKER: I am to announce to the House that Si R. Sainath Goud, MLA who was arrested at 9.00 A.M on 23.3.2003 in Cr. No.28/2003 under Section 151 Cr. P.C while he along with others stopped K.K. Express as part of rail roko programme at Guntakal Railway Station in demanding to link Bellary-Tornakal line in Guntakal Division, was released on bail on the same day."

## సభాకార్యక్రమము

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఎన్నికల కన్నా ముందు వారు ఇచ్చిన వాగ్దానాల మేరకు మాట నిలబెట్టుకోకుండా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడం జరిగింది. ప్రభుత్వ ఫరంగా ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడానికి నిరసనగా వారు చెప్పిన మాట వారు నిలబెట్టుకోకపోవడం చాలా తప్పుఅని చెబుతూ, ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రం ఇస్తున్నా, వీరు ఇవ్వకపోవడం మరింత ఘోరమైన అన్యాయం. ఇటువంటి చర్యకు నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

( కాంగ్రెస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

మ.1.10

SRI ASADUDDIN OWAISI(Charminar) : Madam Speaker, even after discussion for about four hours the Government is not coming forward with a definite reply. Unfortunately, the Government has diverted the issue by raising so many unnecessary issues. So in protest, our party is staging a walk-out.

(Members belonging to A.I.M.I.M. staged a walk-out)

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం శాసనసభ సమయాన్ని దూషణలకు ఖర్చు చేసింది. రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? లేదా? అని అడిగాము. దానికి ఇస్తే ఇస్తామనో, లేకపోతే లేదనో చెప్పాల్సింది పోయి ఎంతసేపూ, బురద చల్లే కార్యక్రమం చేశారు. ఈ పరిస్థితులు రైతులకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఎరువులు, పురుగుల మందుల్లో అనేక రకాలైన కల్తీలు

జరగడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. అదేదో వారి తప్పుకానట్లు, ఆత్మ హత్యలు వీరికి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం రైతుల విషయంలో మొండిగా వ్యవహరిస్తోంది. కర్నాటక రాష్ట్రం ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని చెప్పినా, ఇక్కడ స్పందించడం లేదు. దీని విషయంలో మాట్లాడలేదు. కర్నాటకలో ఇచ్చారు కాబట్టి ఇక్కడ కుడా ఇస్తే ఎక్కడ భారం పడుతుందోనని, ప్రతిదూషణలు చేస్తున్నారు. దీనికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(సి.పి.ఐ.ఎం. శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. )

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు):- అధ్యక్షా, ఇరు వైపుల వారు మొండిగా ప్రవర్తించడం వల్ల ప్రజాసంబంధిత అంశాలు సభలో చర్చకు రాకుండా పోయాయి. సభా సమయానికి నష్టం జరిగినట్లు అందరూ గమనించాలి. ఈ అంశమై ప్రభుత్వం వైపు నుండి కనీస స్పందన కనిపించడంలేదు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించిన తీరుకు నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(సి.పి.ఐ.ఎమ్.ఎల్. సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు.)

## ప్రభుత్వ బిల్లు

### 2003, కాంట్రాక్ట్ శ్రామికుల (క్రమబద్ధము మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

SRI P.BABU MOHAN: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amedment) Bill, 2003."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2003."

(Pause)

The motion was carried and the Bill was introduced.

## సభాకార్యక్రమము

డా. కె. హరిబాబు(విశాఖపట్నం):- అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ఖాదీ విలేజీ ఇండస్ట్రీస్ బోర్డు, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్‌కి సంబంధించిన వార్షిక నివేదికలను సభ ముందు పెట్టడం జరిగింది. ఖాదీ విలేజీ ఇండస్ట్రీస్ బోర్డు నివేదిక ఎందుకు ఆలస్యం జరిగిందో రీజన్స్ ఇచ్చారు. 1983-84 నుండి 1987-88 సంవత్సరం వరకు వార్షిక నివేదిక ప్రింటు ఆలస్యం కావడం వల్ల ఈ ఆలస్యం జరిగిందని చెప్పారు. మాకు ఇచ్చిన రిపోర్టులో ప్రిన్సిపాల్ ఏ.జి. జనవరి 18, 1991న సంతకం చేశారు.

మేడమ్ స్పీకర్ :- డిలేకి సంబంధించిన రీజన్స్ కుడా టేబుల్‌పై పెట్టడం జరిగింది.

డా. కె. హరిబాబు:- అందులోనే తప్పు ఇచ్చారు. ఆడిట్ జరగకపోవడం వల్ల ఈ నివేదిక ఆలస్యం జరిగిందని ఇచ్చారు. ప్రిన్సిపాల్ ఏ.జీ. గారు ఆడిట్ నివేదికపై 18.1.1991లో సంతకం చేశారు. 2003 మార్చి 4వ తేదీ వరకు ఖాదీ బోర్డు వారు

ఇవ్వడం అంటే పది సంవత్సరాల తరువాత ఈ నివేదిక సభ్యులకు ఇవ్వడం ఎంత వరకు సమంజసం. నేడు శాసనసభ్యులకు అందించడం వల్ల ఆశించిన ప్రయోజనం లభిస్తుందా? ఈ విషయాలపై సంబంధిత మంత్రిత్వ శాఖలు స్పందించాలి. ఈ నివేదికలను ఆయా సంవత్సరాలైన తరువాత, సకాలంలో అందేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, హరిబాబుగారు చెప్పిన అంశాలను నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్య తీసుకొంటాను. భవిష్యత్తులో డిలే లేకుండా చూస్తాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు కొంత మంది కర్నాటక రాష్ట్రం రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తోందని, మన ప్రభుత్వం దీని విషయం చెప్పడం లేదని, దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అన్నారు. గతంలో ఇదే అంశంపై సుదీర్ఘమైన చర్చ జరగడం, ఆ సందర్భంగా చాలా విషయాలు చెప్పడం జరిగింది. వాస్తవానికి భారత పీనల్ కోడ్ ప్రకారం ఆత్మహత్యలు చేసుకోవడం ఒక రకంగా నేరమే. అలా చేసుకొన్న వారికి లైఫ్ ఇన్స్యూరెన్స్ కూడా వర్తించదు. లోగడ, కర్నాటక ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ ఆత్మహత్యలు చేసుకొన్న సందర్భంలో మేము ఏమి చేయాలేమని, ఒక వేళ అలా ఏదో సహాయం చేస్తే, అటువంటి వాటిని ప్రోత్సహించినట్లే అవుతుందేమో అన్న భావాన్ని వ్యక్తం చేశారు. నిన్న వారు బడ్జెటులో కన్సిడర్ చేస్తామని అన్నారే తప్ప ఎక్కడ ఇవ్వడం లేదు. సభ్యులు ఇక్కడ వక్రీకరించి చెప్పారు. అగ్రికల్చర్ డిమాండ్‌పైన రిప్లయ్ చెప్పేప్పుడు దీంటో వివరణ చెపుతామని అన్నాము. This is for your kind consideration.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో, దేశంలో అత్యధిక జనాభా వ్యవసాయంపైనే ఆధారపడిందన్న విషయం అందరికే తెలిసిందే. దీనిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు గతంలోని బడ్జెటులతో ఈ బడ్జెటుని పోలిస్తే, ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

( కాంగ్రెస్ సభ్యులు శ్రీ జె.సి. దివాకరరెడ్డి, డా. మైసూరారెడ్డి గార్లు సభలోకి వచ్చారు.)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు, దివాకరరెడ్డి గార్ల లోపలికి వచ్చారు. వీరిని వారు వెలివేశారా? లేక వార్ని వీరు వెలివేశారా?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మేమంతా ఐకమత్యంగానే ఉన్నాము. మంచి సర్టిఫికెట్ ఇచ్చి మమ్మల్ని డివైడ్ చేయాలనుకొన్నా మేము మా పార్టీ నుండి డివైడ్ కాదలచుకోలేదు. అంతా మంచిగానే ఉన్నాము.

## 2003-2004 సంవత్సరముకు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

### డిమాండ్లపై చర్చ

**అభ్యర్థన నెం. XXX(30)** - సహకారం
**అభ్యర్థన నెం. XXVII(27)** - వ్యవసాయం
**అభ్యర్థన నెం. XXXVIII(38)** - పౌరసరఫరాల నిర్వహణ
**అభ్యర్థన నెం. XXVIII(28)** - పశుసంవర్థన, మత్స్యాగారములు

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- అధ్యక్షా, బడ్జెటులో వ్యవసాయానికి అత్యధిక కేటాయింపులు ఇవ్వడం జరిగింది. దానికి నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతాంగానికి అందించడానికి చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. సాంకేతిక పరంగా అనేక మారులు వస్తున్నాయి. రైతాంగం తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని పొందాలనే మనందరం అనేక సందర్భాల్లో చెపుతూ ఉంటాము. ఏ విధంగా రైతు, తక్కువ ఖర్చు చేసుకోవాలని ఆలోచన చేసినప్పుడు, ఈనాడు రైతులు వాడే విత్తనాలు, ఎరువులు, యాజమాన్యం, ఆచరించే సాంకేతిక పరిజ్ఞానానికి సబంధించిన విషయాలన్నిటి పైన వినియోగిస్తే, ఖచ్చితంగా అమలు చేస్తే, తప్పనిసరిగా ఖర్చు తగ్గుతుంది, అధిక దిగుబడి సాధించుకోడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఈనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసే 'రైతు క్షేత్ర పాఠశాలల' ద్వారా నిరూపించిందని చెప్పడంలో సందేహం లేదు.

మ. 1.20

ఎందుకంటే మేము కూడా కొన్ని గ్రామాలలో ఈ రైతు క్షేత్ర పాఠశాలలలో మేము కూడా పాల్గొనడం జరిగింది. ఆ గ్రామాలలో ఉన్న రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసినపుడు రైతులు వారి యొక్క అనుభవాలను తెలియజేశారు. కనీసం వారు పెట్టే పెట్టుబడులు మామూలుగా పెట్టే దానికి , ఈ రైతు క్షేత్ర పాఠశాలల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేస్తున్నారో, శాస్త్రీయ విధానాలను వారికి అందజేస్తున్నారో, దాని ద్వారా రైతులకు ఇదివరకు అయ్యే ఖర్చులో కనీసం రూ. 1000 , రూ. 1500 ల వరకు ఎకరానికి ఖర్చు తగ్గించుకున్నామని వారు చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు శాస్త్ర వేత్తలు రూపొందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం లాడ్ టు ల్యాండ్ అనే ఒక విధానంతో వివిధ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం రైతాంగానికి అందజేసే విధంగా కృషి చేస్తున్నది. దానిని మనం చూస్తున్నాము. ఈ హౌస్‌లో ఎన్నో రకాలుగా వివిధ సందర్భాలలో దానిని గురించి చర్చించడం కూడా జరిగింది.

కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఈ విషయంలో సరైన పరిజ్ఞానం అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ నాడు ప్రభుత్వ పరంగా వివిధ కార్యక్రమాలను తీసుకుని ఆ కార్యక్రమాలను ఈ నాడు టివి ఛానెల్స్ ద్వారా, లేదా ఇతర కార్యక్రమాల ద్వారా చేయడం జరుగుతోంది. గ్రామ స్థాయిలో ఈ రోజు బ్లాక్ బోర్డు ఏర్పాటు చేసి రైతులకు ఈ విషయం పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా మార్కెటు యార్డులు అంటే కేవలం సెస్సు వసూలు చేయడానికే కాకుండా రైతులకు సాంకేతిక పరంగా బదలాయింపు చేయడంలో వారికి ఉన్న బాధ్యతను ప్రభుత్వం గుర్తించింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నాడు వ్యవసాయ మార్కెటు యార్డులలో రైతు సదస్సులు జరుగుతున్నాయి. గతంలో వ్యవసాయ క్షేత్రాలలో రైతు సదస్సులు జరిగేవి. ఈ రోజు ఆ విధంగా కాకుండా గ్రామ గ్రామానికి శాస్త్ర వేత్తలను తీసుకుపోయి, వ్యవసాయ శాస్త్ర వేత్తలు గ్రామస్థాయిలో రైతు సదస్సులను నిర్వహించాలనే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. రైతాంగానికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించే విధంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రతి జిల్లాలో కూడా ఏరువాక సెంటర్స్‌ను ఏర్పాటు చేసి, రాష్ట్ర స్థాయిలో ఉన్న సాంకేతిక పరమైన సలహాలు, విజ్ఞానం అందజేయడం జరుగుతోంది. ఈ ఏరువాక సెంటర్స్ ద్వారా ప్రభుత్వ పరంగా గ్రామగ్రామంలో ఉన్న రైతాంగానికి సాంకేతిక పరమైన సలహాలు, విజ్ఞానం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాకుండా రాష్ట్రం లోని వ్యవసాయ యూనివర్శిటీలను వారికి ఉన్న అనుబంధ ప్రాంతాలలో కొన్ని గ్రామాలను ఈ రోజు వ్యవసాయ యూనివర్శిటీలు అడాప్ట్ చేసుకుంటున్నాయి. ఆ విధంగా చేయడం ద్వారా టీమ్ ఆఫ్ సైంటిస్ట్‌లు అందరూ కూడా ఆ గ్రామాలకు వెళ్లి ఆ గ్రామాలలో భూసార పరీక్షలను చేసి, రైతులు వారు చెప్పిన విధానాలను ఆచరించే విధంగా కూలంకషంగా పరిశీలనలు జరుపుతోంది. మనందరం ఒక విషయం ఆలోచించాలి. ప్రభుత్వ పరంగా ఏ విధమైన చర్యలు తీసుకుంటే రైతాంగానికి సేవ చేసేఅవకాశం ఉంటుందో , ఏ విధమైన సహాయసహకారాలను అందించాలన్న విధంగా మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఒక విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

యూనివర్శిటీలను వారికి ఉన్న అనుబంధ ప్రాంతాలలో కొన్ని గ్రామాలను ఈ రోజు వ్యవసాయ యూనివర్శిటీలు అడాప్ట్ చేసుకుంటున్నాయి. ఆ విధంగా చేయడం ద్వారా టీమ్ ఆఫ్ సైంటిస్ట్‌లు అందరూ కూడా ఆ గ్రామాలకు వెళ్లి ఆ గ్రామాలలో భూసార పరీక్షలను చేసి, రైతులు వారు చెప్పిన విధానాలను ఆచరించే విధంగా కూలంకషంగా పరిశీలనలు జరుపుతోంది. మనందరం ఒక విషయం ఆలోచించాలి. ప్రభుత్వ పరంగా ఏ విధమైన చర్యలు తీసుకుంటే రైతాంగానికి సేవ చేసేఅవకాశం ఉంటుందో , ఏ విధమైన సహాయసహకారాలను అందించాలన్న విధంగా మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఒక విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ నాడు మనకు నీటి సమస్యలు ఉంది. ఈ నాడు భూమి మీద ఉన్న నీటి లభ్యతలో 70 శాతం మనం వ్యవసాయం కోసం ఉపయోగిస్తున్నాం . అందరూ గుర్తుంచుకోవలసింది వర్షాలు లేనపుడు వ్యవసాయం ఉండదు. వ్యవసాయం లేనపుడు , వ్యవసాయ రంగం బాగాలేకపోతే సామాజికంగానూ, వివిధ ఇతర రంగాలలోనూ, ఆర్థిక రంగాలలోనూ ఏ మాత్రం ముందుకు వెళ్లలేమని మనం గుర్తించడం జరిగింది. ఈ రోజు తీవ్రమైన కరువు పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకున్నపుడు నీటిని ఏ విధంగా పొదుపు చేయాలి, నీటి లభ్యత ఏ విధంగా పెంచలాన్న విషయాలను మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఖచ్చితంగా వాటికి వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏవైతే ఉన్నాయో వాటిని మెరుగు పరచే విధంగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. రైతాంగం కూడా ఒక సారి ఆలోచించినట్లయితే రాష్ట్ర సహకార వ్యవస్థ ద్వారా వ్యవసాయ రైతులకు రుణాలు ఇస్తున్నారు. వాటి ద్వారా అందించే రుణాలు కేవలం రైతాంగానికి 25 శాతం, 30 శాతం మాత్రమే లభిస్తున్నాయి. మిగతా రైతులు వివిధ మార్గాల ద్వారా రుణాలు తెచ్చుకుని వారి యొక్క వ్యవసాయాన్ని వారు కొనసాగిస్తున్నారు. ఈ నాడు ఈ టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్నదనడంలో ఎక్కడా సందేహం లేదు. ఆ నాడు స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఉన్నపుడు రూ. 10 వేలు రైతులకు రుణాలను ఈ ప్రభుత్వం, కేంద్ర స్థాయిలో మాఫీ చేయడం జరిగింది. ఆనాడు ఎన్.టి. రామారావు గారు ఆనాడు రైతులకు వడ్డీ రాయితీలు అదే విధంగా వడ్డీ రాయితీలు ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా ఈ ప్రభుత్వ హయాములో వడ్డీ రాయితీ రైతులకు కల్పించడం జరిగింది. రైతాంగానికి సేవలు చేశారు. తక్కువ వడ్డీతో రైతులకు ప్రభుత్వ పరంగా రుణాలను అందించాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రైతులకు అత్యధిక వడ్డీ రేటును వివిధ స్థాయిలలో తగ్గించడానికి ప్రభుత్వ పరంగా చేసే కృషిని అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని తగ్గించడానికి నాబార్డు నుంచి మనం వడ్డీ తక్కువ శాతం తీసుకుంటే రైతులకు తిరిగి ఇవ్వడంలో ఒకటి, రెండు శాతం రైతులకు ఇచ్చేవాళ్లం. ఒకటి రెండు శాతం తగ్గించి, తక్కువ వడ్డీ రేటుతో రైతాంగానికి ఇవ్వడం కోసం రుణాలు వడ్డీని తగ్గించడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. మరి రైతాంగానికి రుణాలు సకాలంలో అందినట్లయితే వారు వ్యవసాయంలో దానిని పెట్టుబడిగా పెట్టి ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. ఆ విధంగా ప్రభుత్వ పరంగా ఎక్కువ మంది రైతులకు సహాయం చేయడంలో సహకార వ్యవస్థను పటిష్టం చేసే దిశలో ఈ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నది. మొట్టమొదటి సారిగా సహకార వ్యవస్థలో ఒక నూతన మార్కెటు మోడల్ యాక్టు చట్టం తెచ్చాము. దీని ద్వారా రైతులు , వ్యవసాయ సంఘాల, సభ్యులు వారి యొక్క సంఘాలను నియంత్రణ ద్వారా వారి వ్యవహారాలన్నీ వారే పరిష్కరించుకునే దిశగా, వారి నేతృత్వంలో ఈ మోడలే యాక్ట్‌ను ఈ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేసింది. ఆ విధమైన ఒక నూతన విధానంతో రైతాంగానికి మేలు కల్పించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది.

పాడి పరిశ్రమ రంగం విషయానికి వస్తే , దీనిపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలు ఎన్నో ఈ నాడు ఉన్నాయి. ఆ విధంగా రైతుకు పాడి పంటలు రెండు కళ్లు. ఈ నాడు వ్యవసాయంలో దుర్భర పరిస్థితులను మనం ఎదుర్కొంటున్నాము. వ్యవసాయంలో పంట కోల్పోయిన రైతులకు ఈ నాడు పాడి పరిశ్రమ ఆధారమయింది. ఈ నాడు ఈ పాడి పరిశ్రమ కొన్ని లక్షలాది రైతు కుటుంబాలకు ఆధారం కల్పిస్తున్నది. దానిని మనం గుర్తించాలి. గతంలో ఈ పాడి పరిశ్రమ పెద్ద రైతులకు

మాత్రమే పరిమితమై ఉండేది. ఈనాడు సమాజంలోని పేద, బలహీన వర్గాల వారు, చిన్న తరగతులు వారు, రైతులు అంతా దీని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దానిని మనం గుర్తుంచుకోవాలి. కొన్ని లక్షల కుటుంబాలు దీని మీద ఆధారపడి ఉన్నాయి. ఈ నాడు ఈ పాడి పరిశ్రమకు ఏదయితే రేటు ఇస్తున్నారో, అది వారికి గిట్టుబాటు కావడం లేదని కొంతమంది సభ్యులు సభలో ప్రస్తావించారు.

కేంద్ర స్థాయిలో ఆర్థిక సరళీ కృత విధానం పాడి పరిశ్రమ రంగం మీద ప్రభావం చూపించడం జరిగింది. దానిని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఈ రోజు పాడి పరిశ్రమ రంగంలో ఒక యూనిట్ పెట్టాలంటే రూ. 10 వేల లోపు ఉంటే లైసెన్సులు లేకుండా వారు పెట్టుకోవడానికి ఆర్థిక సరళీకృత విధానంలో అవకాశం కల్పిస్తున్నది. ఆ విధమైన సరళీకృత విధానాన్ని కల్పించింది ఎవరు? ఒకసారి దానిని మనం అందరం గుర్తుంచుకోవాలి . ఈ నాడు అన్ని నిబంధనలు తీసి వేశాము. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ గతంలో గుత్తాధిపత్యం ఉండేది. ఈ రోజు కేంద్ర సరళీకృత విధానం వల్ల , పాడి పరిశ్రమలో మార్పులు వచ్చాయి. ఈ నాడు ఈ సరళీకృత విధానం వల్ల గతంలో యూనిట్స్ లేని చోట్ల మరియు ఇప్పుడు కొత్తగా ఇతర చోట్ల యూనిట్స్‌ను ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. వాటి గణాంకాలు చూసినట్లైతే రాష్ట్రంలో పాడి పరిశ్రమలో ఉత్పత్తి ఇప్పుడు పెరుగుతున్నట్లుగా ఉంది తప్ప , తగ్గలేదని తెలుస్తున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆ రైతులకు కనీసం గిట్టుబాటు ధరలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. కొన్ని లక్షల కుటుంబాలు ఈ పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నాయి. కాబట్టి దీనిని మరింత పెంచడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అందుకోసం ప్రభుత్వ పరంగా కూడా గ్రామ స్థాయిలో ఎక్కడయితే ఈ వెటర్నరీ సైంటిస్టులు లేరో వారికి ఆర్టిఫిషియల్ ఇన్సిమినేషన్ ఇవ్వడంలో నిరుద్యోగులకు ట్రెయినింగు ఇచ్చి పంపిచడం జరిగింది.
మ.1.30

ఆ విధంగా మెరుగైన మేలు దూడలను ప్రభుత్వ పరంగా చేస్తున్నారు. ప్రాధాన్యతా రంగాలకు బడ్జెటులో ప్రభుత్వ పరంగా ఉత్పత్తి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎక్కువ మంది ఆధారపడిన ప్రజలయొక్క మౌలిక రంగాలకు, సదుపాయాల కోసం అత్యధిక ప్రాధాన్యత బడ్జెటులో కల్పించడం జరిగింది. ఈ యొక్క డిమాండ్సును పూర్తిగా సమర్థిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER : The House is now adjourned to meet again at 8-30 AM tomorrow.

**(The House then adjourned at 1-33 PM to meet again at 8-30 AM on Tuesday, the 25th of March, 2003.)**